RNI No. APTEL/2006/17880 www.bharathasakthi.com



# భారత శక్తి

తెలుగు దినపత్రిక
VOICE OF INDIAN
Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal




సంపుటి: 19 సంచిక:208 హైదరాబాద్, గురువారం, 20 ఫిబ్రవరి 2025 పేజీలు: 12 వెల: 1.00

## దిల్లీ సీఎం ఎన్నికపై కసరత్తు..

## మోదీ అధ్యక్షతన సమావేశం..

26 ఏళ్ల కలను సాకారం చేసుకుంటూ దేశ రాజధాని దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా ) ఘన విజయం సాధించింది. నూతన ప్రభుత్వ ఏర్పాటుకు ఆ పార్టీ సన్నాహాలు చేస్తుంది. ఈక్రమంలో ముఖ్యమంత్రి ఎవరనే సస్పెన్స్‌కు నేడు తెరపడనుంది. సీఎం ఎంపికపై భాజపా కేంద్ర కార్యాలయంలో జరిగే సమావేశానికి ప్రధాని మోదీ () సైతం హాజరుకానున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. నేడు సాయంత్రం 6:15 గంటలకు శాసనసభాపక్ష నేతల సమావేశం కానున్నారు. ఈ భేటీలో కొత్త సీఎంతో పాటు క్యాబినెట్ మంత్రులను ఎన్నుకోనున్నారు. ఇక, గురువారం ఉదయం 11 గంటలకు ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం చేయనున్నారు. ప్రఖ్యాత రామ్‌లీలా మైదాన్‌లో జరిగే ఈ వేడుకకు పార్టీ పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తోంది. ఈ వేడుకకు మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాతో పాటు కేంద్ర మంత్రులు పలు రాష్ట్రాల సీఎంలు సైతం హాజరుకానున్నారు. అంతకుముందు కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలు సైతం నిర్వహించనుంది. 50 మంది సినీతారలు, ప్రముఖ పారిశ్రామికవేత్తలతో పాటు ఇతర దేశాల దౌత్యవేత్తలు, భాజపా మిత్రపక్షాల నుంచి 200 మందికి పైగా ఎమ్మెల్యేలు, ఎంపీలు, పార్టీ అగ్రనేతలు రానున్నట్లు పలు మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి.ఇక, ఈనెల 8న వెలువడిన శాసనసభ ఎన్నికల ( ఫలితాల్లో భాజపా భారీ విజయం సాధించిన విషయం తెలిసిందే. అయితే, ఎన్నికల ఫలితాలు వెలువడి రోజులు గడుస్తున్నా నూతన ముఖ్యమంత్రి (ఎవరనేది ఇంకా తెలియరాలేదు. అయితే, మాజీ సీఎం సాహిబ్ సింగ్ వర్మ కుమారుడు పర్వేశ్‌వర్మ పేరు సీఎం రేసులో ప్రముఖంగా వినిపిస్తోంది. ఆయన తాజా ఎన్నికల్లో ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్‌ను ఓడించారు. ఆయనతో పాటు సతీశ్ ఉపాధ్యాయ్, విజయేందర్ గుప్తా, ఆశిష్ సూద్, పవన్‌శర్మ వంటి పలువురు నేతల పేర్లు ప్రచారంలో ఉన్నాయి. పూర్వాంచల్ నేపథ్యం కలిగిన ఎమ్మెల్యే, సిక్కు లేదా మహిళను సైతం పరిగణనలోకి తీసుకొనే అవకాశం ఉండొచ్చని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.

By Telangana News Team
Updated : 19 Feb 2025 20:22 IST



## ఎల్‌ఆర్ఎస్‌పై కీలక నిర్ణయం..

## నాలుగేళ్లుగా ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి అవకాశం

హైదరాబాద్: అనధికార లేఔట్లలోని ప్లాట్లను క్రమబద్ధీకరించేందుకు తెచ్చిన ఎల్.ఆర్.ఎస్.(లేఔట్ రెగ్యులరైజేషన్ స్కీమ్)ను మరింత పకడ్బందీగా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఎల్‌ఆర్‌ఎస్( పై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్ బాబు బుధవారం సమీక్ష నిర్వహించారు.

గత నాలుగేళ్లుగా ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి కూడా క్రమబద్ధీకరణకు అవకాశం ఇవ్వాలని సమావేశంలో నిర్ణయించారు. పది శాతం ప్లాట్లు రిజిస్టరైన లేఅవుట్లలో మిగిలిన ప్లాట్ల క్రమబద్ధీకరణకూ అవకాశం ఇవ్వనున్నారు. మార్చి 31 వరకు క్రమబద్ధీకరణ ఫీజు చెల్లిస్తే 25శాతం రాయితీ ఇవ్వాలని నిర్ణయించారు. నిషేధిత జాబితాలోని భూముల పట్ల అప్రమత్తంగా ఉండాలని మంత్రులు ఆదేశించారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల వద్దే చెల్లింపులు చేసి ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఎల్‌ఆర్‌ఎస్‌కు సంబంధించి ప్రభుత్వానికి 25.67 లక్షల దరఖాస్తులు అందాయి. ఇందులో ప్లాట్లకు సంబంధించినవి 25.53 లక్షల దరఖాస్తులు కాగా, లేఅవుట్ల దరఖాస్తులు 0.13 లక్షలు ఉన్నాయి.

## ఢిల్లీ సీఎంను ప్రకటించిన బీజేపీ..

## అందరి అంచనాలు తారుమారు..

ఢిల్లీ సీఎం ఎవరనే ఉత్కంఠకు తెరపడింది. ఫిబ్రవరి8వ తేదీన ఫలితాలు వెల్లడైనప్పటినుంచి ఢిల్లీ సీఎంగా బీజేపీ ఎవరిని ఎంపిక చేస్తుందనే ఉత్కంఠ కొనసాగుతూ వచ్చింది. కొద్దిసేపటిక్రితం సమావేశమైన బీజేపీ శాసనసభ పక్షం సీఎం అభ్యర్థిని ఎన్నుకుంది. షాలీమార్ బాగ్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన రేఖా గుప్తాను బీజేపీ ఎమ్మెల్యేలు సీఎంగా ఎన్నుకున్నారు. రేపు రామ్‌లీలా మైదానంలో జరిగే కార్యక్రమంలో ఆమె ఢిల్లీ సీఎంగా ప్రమాణస్వీకారం చేస్తారు. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో పాటు ఎన్డీయే పాలిత రాష్ట్రాల సీఎంలు హాజరవుతారు. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబునాయుడు ఢిల్లీ సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొంటారు. ఢిల్లీ సీఎం ఎంపిక కోసం కేంద్ర మాజీ మంత్రి రవిశంకర్ ప్రసాద్, బీజేపీ జాతీయ కార్యదర్శి ఓపీ దన్కర్‌ను బీజేపీ అధిష్టానం నియమించింది. ఢిల్లీ బీజేపీ ఎమ్మెల్యేలతో సమావేశమైన ఈ ఇద్దరు పరిశీలకులు శాసనసభ్యుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. అదే సమయంలో అధిష్టానం నిర్ణయాన్ని సభ్యుల ముందుంచారు. చివరిగా ఏకగ్రీవంగా రేఖా గుప్తా పేరును ఢిల్లీ సీఎంగా ఎన్నుకున్నారు.ఢిల్లీ శాసనసభ ఎన్నికల ఫలితాలు విడుదలై 12




రోజులు పూర్తైనా.. సీఎం ఎవరనేదానిపై క్లారిటీ రాలేదు. బీజేపీ శాసనసభపక్ష సమావేశం జరగడానికి ముందువరకు కూడా పది పేర్లు వినిపించాయి. ముందుగానే బీజేపీ అధిష్టానం ఢిల్లీ సీఎం ఎవరనేదానిపై ఓ నిర్ణయానికి వచ్చినప్పటికీ ఆ పేరు బయటకు రాకుండా చివరవరకు గోప్యత పాటించింది. ఢిల్లీ సీఎం ఎంపిక కోసం నియమించిన పరిశీలకులు ఎమ్మెల్యేల సమావేశంలో అధిష్టానం నిర్ణయాన్ని వెల్లడించారు. బీజేపీ హైకమాండ్ నిర్ణయానికి ఎమ్మెల్యేలంతా ఓకే చెప్పడంతో ఎలాంటి వివాదం లేకుండా ఢిల్లీ సీఎం ఎంపిక జరిగిపోయింది



## మళ్లీ మనదే అధికారం..

## కష్టపడి పనిచేయాలి

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తాజాగా జరిగిన బీఆర్ఎస్ (భారతీయ రాష్ట్ర సమితి) నేతల విస్తృతస్థాయి సమావేశంలో కమ్యూనిస్టులపై తీవ్ర విమర్శలు చేశారు. ఈ క్రమంలో కమ్యూనిస్టులు అధికార పార్టీతో అనుసంధానమై, ప్రజల పక్షాన పోరాడాల్సిన బాధ్యతను విస్మరించి కాంగ్రెస్‌కు తొత్తులుగా మారిపోయారని ఆరోపించారు. అంతేకాదు ఈ సమావేశంలో కేసీఆర్, తెలుగుదేశం పార్టీ ప్రాస్థానం గురించి కూడా మాట్లాడారు. ఎన్టీఆర్ (నందమూరి తారక రామారావు) పడిన కష్టనష్టాలను వివరించారు. టీడీపీ ఎన్టీఆర్ కాలంలో ఉన్న పరిస్థితులను గుర్తుచేశారు.

ఈ క్రమంలోనే ప్రస్తుతం తెలంగాణ ముఖ్యమంత్రి పాలనపై ప్రజలలో వ్యతిరేకత పెరుగుతున్న విధానంపై ఆశ్చర్యం వ్యక్తం చేశారు. సీఎంపై ఇంత తొందరగా ప్రజల్లో వ్యతిరేకత వస్తుందనుకోలేదని ఆయన అన్నారు. తమ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ఆదాయం ప్రతి సంవత్సరం పెరుగుతుందని చెప్పారు. కానీ ప్రస్తుతం మాత్రం ప్రభుత్వంలో రాష్ట్ర ఆదాయం పడిపోతుందని ఆరోపించారు. అదే అధికారులు ఉన్నారు. కానీ ఈ ప్రభుత్వానికి చేయించుకోవడం రావడం లేదని ఎద్దేవా చేశారు. ఈ క్రమంలో ఆయన యువ నేతలకు కష్టపడి పనిచేయాలని సూచించారు.




### ఉపఎన్నికలపై సూచనలు

ఈ క్రమంలో రాష్ట్రంలో త్వరలో ఉపఎన్నికలు వస్తాయని, అందుకు సంబంధించి పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని సూచించారు. మళ్లీ మనదే అధికారమని, మీరే ఎమ్మెల్యేలు అవుతారని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కేసీఆర్, టీడీపీ పార్టీ ప్రాస్థానం, కష్టనష్టాలు, ఎన్టీఆర్ కాలం గురించి వివరిస్తూ, ప్రజల మద్దతు పొందేందుకు పార్టీ కార్యకర్తలను ప్రోత్సహించారు. ఆయన వ్యాఖ్యలు ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో ఉత్కంఠను పెంచాయని చెప్పవచ్చు. ముఖ్యంగా కమ్యూనిస్టులపై చేసిన విమర్శలు, టీడీపీ ప్రస్తావనతోపాటు సీఎంపై వ్యతిరేకత అంశం వ్యాఖ్యలు ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారాయి.

## భారాస రజతోత్సవం..

## ప్రజా ఉత్సవంగా నిర్వహిస్తాం: కేటీఆర్

హైదరాబాద్: భారాస రజతోత్సవం.. ప్రజా ఉత్సవంగా జరపాలని నిర్ణయించినట్టు ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. తెలంగాణ భవన్‌లో అధినేత కేసీఆర్ అధ్యక్షతన పార్టీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం జరిగింది. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. సమావేశం వివరాలు వెల్లడించారు.

“ప్రజా ఉద్యమాలు, విప్లవ పోరాటాలకు పురిటిగడ్డ తెలంగాణ. తెలంగాణ పోరాటంలో ప్రాణత్యాగాల గురించి సమావేశంలో గుర్తు చేసుకున్నాం. రాబోయే కాలంలో పార్టీ కార్యక్రమాలపై కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. అధికారమే పరమావధిగా పనిచేసే ఆలోచన లేదు. తెలంగాణ అస్తిత్వం, ప్రజల ప్రయోజనాలే ముఖ్యం. భారాస రజతోత్సవాలు ఏడాది పాటు నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించాం. ఉత్సవాల నిర్వహణకు సీనియర్ నేతల ఆధ్వర్యంలో త్వరలో కమిటీలను ఏర్పాటు చేయబోతున్నాం” అని కేటీఆర్ తెలిపారు.



## వనపర్తి జిల్లాలో బర్డ్ ఫ్లూ కలకలం.. 4 వేల కోళ్లు మృతి

వనపర్తి జిల్లా , ఫిబ్రవరి 19: జిల్లాలోని బర్డ్ ఫ్లూ కలకలం రేపుతోంది. మదనపురం మండలం కొన్నూరు గ్రామంలో శివకేశవరెడ్డి అనే రైతుకు చెందిన కోళ్ల ఫామ్‌లో 4000 కోళ్లు మృత్యువాతపడ్డాయి. బర్డ్ ఫ్లూ వ్యాధితో ఇంత పెద్ద సంఖ్యలో కోళ్లులో మృతి చెందినట్లు తెలుస్తోంది. ఎప్పటి లాగే ఈరోజు ఉదయం రైతు శివకేశవరెడ్డి కోళ్లఫామ్‌కు వచ్చి చూడగా వేల సంఖ్యలో కోళ్లు చనిపోయి కనిపించాయి. దీంతో వాటిని గుంతలో పోడ్చేశారు. అయితే నాలుగువేళ్ల కోళ్ల మృతిపై వెటర్నరీ అధికారులకు రైతు సమాచారం ఇచ్చాడు. అయితే అధికారులు పట్టించుకోకపోవడంతో రైతు ఆగ్రహం వ్యక్తం చేశాడు.

కోళ్లు చనిపోవడంపై రైతు మాట్లాడుతూ.. ఇన్ని కోళ్లు చనిపోవడానికి కారణం ఏంటో చెప్పాలని.. తనకు న్యాయం చేయాలని కోరారు. బర్డ్ ఫ్లూ వల్లే కోళ్లు చనిపోయాయని అనుకుంటున్నానని.. దానిపై అధికారులు నిర్ధారణ చేయాలన్నారు. ప్రతీసారి తనకు కోళ్లపై లాభం వచ్చేదని.. కానీ ఈసారి మాత్రం పూర్తి నష్టపోయాయనని న్యాయం చేయాలని రైతు కోరుతున్నారు.

కాగా.. 5500 కోళ్ల కెపాసిటీతో నిర్మించిన శివకేశవరెడ్డికి చెందిన కోళ్లఫామ్‌లో నాలుగువేల కోళ్లు మృత్యువాతపడ్డాయి. ఈ కోళ్లను ప్రీమియర్ కంపెనీ నుంచి సాకుతున్నాడు రైతు. అయితే నిన్నటి నుంచి కోళ్లు చనిపోవడాన్ని గుర్తించిన శివకేశవ రెడ్డి కంపెనీ యాజమాన్యానికి ఫోన్‌లో సమాచారం అందించారు.

భారత శక్తి
VOICE OF INDIAN

# నివేదికలే కానీ.. అమలు ఎక్కడ

విద్యా సంవత్సరంలో విద్యార్థులకు పరీక్షల కాలం వచ్చేసింది. ఒకవైపు పిల్లలకు పరీక్షల టెన్షన్ పెరుగుతుం టే, మరోవైపు వారి తల్లిదండ్రులలో మాత్రం టెన్షన్ రెండింతలవుతుంది. పిల్లల పరీక్షలతో పాటు, రాబోయే విద్యా సంవత్సరంలో ప్రత్యేకించి ప్రయివేట్ పాఠశాలల్లో చెల్లించాల్సిన ఫీజులపై ఆందోళనతో పేరెంట్స్ ఇప్పటి నుండే సతమతమవుతున్నారు. ఈ టెన్షన్లు ఏటా షరామామూలే అయినా ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం ప్రయివేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ కోసం ముందడుగు వేస్తుండడంతో పేరెంట్స్ కొంత ఆశాదృక్పథంతో ఉన్నారు. ప్రయివేట్ పాఠశాలల్లో అడ్డూ అదుపు లేని ఫీజుల కట్టడి కోసం విద్యా కమిషన్ చేసిన సిఫార్సులను చట్టం రూపంలో తీసుకురావాలని ప్రభుత్వం యోచిస్తుందనే వార్తలు కాస్త ఊరట కలిగిస్తున్నాయి. విజ్ఞానం, విలువల కంటే మార్కులకే ప్రాధాన్యితిస్తున్న ప్రస్తుత కాలమాన పరిస్థితుల్లో ప్రయివేట్ స్కూళ్లకు ఆదరణ పెరి గింది. తమ కంటే తమ పిల్లల భవిష్యత్ మరింత మెరుగ్గా ఉండాలని కోరుకునే తల్లిదండ్రులు, వారికి తామిచ్చే ప్రధానమైన ఆస్తి మంచిగా చదివించడమే అనే భావనతో ఎంత ఖర్చుకైనా వెనుకాడడం లేదు. ఈ బలహీనతను ఆసరాగా చేసుకొ ని కొన్ని ప్రయివేట్ పాఠశాలలు ముక్కుపిండి అధిక ఫీజులు వసూలు చేస్తున్న ఘటనలు నిత్యం వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఉన్న సుమారు 11,500 ప్రయివేట్ స్కూళ్లల్లో ఫీజుల నియంత్రణ కోసం మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి నేతృత్వంలోని విద్యా కమిషన్ 'తెలంగాణ ప్రయివేట్ అన్‌ఎయిడెడ్ స్కూల్ రెగ్యులేటరీ అండ్ మానిటరింగ్ కమిషన్ ముసాయిదా బిల్లు–2025' పేరిట జనవరి 24న పలు సిఫా ర్సులతో ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. ఈ బిల్లును చట్టం చేయాలని ప్ర భుత్వ వర్గాలు యోచిస్తున్నట్టు వార్తలు రావడం స్వాగతించాల్సిన పరిణామం. మౌలిక వసతులు లేమితో ఇరుకైన భ వనాల్లో, క్రీడా ప్రాంగణాలు లేకుండా తరగతి గదుల్లో పరిమితికి మించి విద్యార్థుల తో బోధన సాగిస్తున్న ప్రయివేట్ పాఠశాలల్లో విద్యావ్యవస వ్యాపార వస్తువుగా మారిన నేపథ్యంలో ఈ కమిషన్ అనేక సూచనలు చేసింది. పే స్కూల్స్, టెక్నో స్కూల్స్, ఇంటర్నేషనల్, ఈ–టెక్నో, ఒలంపియాడ్ వంటి ఆకర్షణీయమైన పేర్లతో భారీగా ఫీజులు వసూలు చేస్తున్న విద్యా సంస్థలను కట్టడి చేయడానికి విద్యా కమిషన్ క్షేత్రస్థాయిలో పలు విద్యా సంస్థల యాజమాన్యాలతో, పేరెంట్స్ కమిటీలతో, విద్యావేత్తలతో, నిపుణులతో చర్చించడమే కాక, ఇతర రాష్ట్రాల్లోని విధి విధానాలను కూడా పరిశీలించి ప్రభుత్వానికి విలువైన సూచనలను అందించింది. రాష్ట్రంలోని ప్ర యివేట్ విద్యాసంస్థలు వాటి స్థాయిని బట్టి ఏడాదికి రూ.10 వేల నుండి రూ.20 లక్షల వరకు ఫీజులు వసూలు చేస్తున్నట్టు ఈ కమిటీ దృష్టికి వచ్చింది. గతంలో ఫీజుల ని యంత్రణ కోసం ప్రభుత్వం జీవో జారీ చేసి నా న్యాయపరమైన సమస్యలతో ప్రక్రియ ఆగిపోవడంతో ప్రయివేట్ పాఠశాలల ఆగడాలకు అంతే లేకుండా పోయిందని, గతం లో తిరుపతిరావు కమిటీ సిఫార్సులను ప్ర యివేట్ పాఠశాలలు తుంగలో తొక్కుతు న్నా పర్యవేక్షణ కరువైందని, విద్యా కమిటీని బంధనలను విద్యా సంస్థలు అటకెక్కించినా అడిగే నాథుడే లేరని గుర్తించిన కమిషన్ ప్రభుత్వానికి సలహాలు, సూచనలు చేసింది. తెలంగాణలో ప్రయివేట్ పాఠశాలలు అధికంగా వసూలు చేస్తున్న ఫీజుల ని యంత్రణకు ప్రభుత్వం రాష్ట్ర స్థాయిలో ఒక రెగ్యులేటరీ కమిషన్, జిల్లా స్థాయిల్లో ప్రత్యేక రెగ్యులేటరీ కమిషన్లు ఏర్పాటు చేసి వాటికి చట్టబద్ధత కల్పించాలనే ప్రధానమై న సిఫార్సు చేసింది. రాష్ట్ర స్థాయి కమిషన్ చైర్మన్‌గా సుప్రీం కోర్టు/హై కోర్టు రిటైర్డ్ జడ్జి లేదా రిటైర్డ్ ఐఏఎస్ అధికారిని నియమించాలని చెప్పింది. పాఠశాల యాజమా న్యాల ప్రతినిధులను, రిటైర్డ్ ప్రొఫెసర్లను, విద్యావేత్తలను, విద్యా శాఖలో పనిచేసి రిటైర్డ్ అయిన ఉన్నతాధికారిని, ఒక చార్టెర్డ్ అకౌంటెంట్‌ను సభ్యులుగా నియమించా లి. గ్రేటర్ పరిధిలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, మల్కాజిగిరి జిల్లాల్లోని పాఠ శాలల ఫీజులను స్టేట్ ఫీజు రెగ్యులేటరీ కమిషన్, మిగత జిల్లాల్లో ఫీజుల ఖరారు కోసం కలెక్టర్ ఆధ్వర్యంలో డీఎఫ్ఆర్‌సీ ఏర్పాటు చేసి బాధ్యతలు అప్పగించాలని కమిషన్ చెప్పింది. ప్రయివేట్ పాఠశాలలను 5 కేటగిరీలుగా విభజించి, వాటికి వేర్వేరు ఫీజులు ఖ రారు చేయాలని కమిషన్ సూచించింది. ఆయా పాఠశాలలకు ఉన్న స్థలం, ప్రయోగశాలలు, కంప్యూటర్ ల్యాబ్, డైనింగ్ హా ళ్లు, క్రీడా స్థలం, ఇతర సౌకర్యాల ఆధారం గా కేటగిరీలు, ఫీజులు నిర్ధారించాలని కమిషన్ పేర్కొంది. ఖరారు చేసిన ఫీజుల వివ రాలను పాఠశాల వెబ్‌సైట్లలో పెట్టి అంతే తీసుకోవాలి. మేనేజ్‌మెంట్లు అడ్మిషన్ ఫీజులు వసూలు చేయకుండా, ట్యూషన్ ఫీజును మాత్రమే తీసుకోవాలని కీలకమై న సిఫార్సు చేసింది. ఎప్పటికప్పుడు ఫీజులకు సంబంధించిన ఆడిట్ నివేదికలను కూడా బహిర్గతం చేయాలని కమిషన్ కీలక సూచన చేసింది. నిర్దేశించిన ఫీజు కంటే అధికంగా వసూ లు చేసే విద్యా సంస్థలపై వెంటనే విచారణ జరిపి మొదటిసారి రూ.లక్ష జరిమానా వి ధించాలి. రెండోసారి ఆ సంస్థ నుండి అదే తప్పిదం పునరావృతమైతే రూ.2 లక్షలు, మూడోసారి రూ.5 లక్షల జరిమానా వే యాలి. అయినా మార్పు రాకపోతే ఆ పాఠశాల అనుమతులను రద్దు చేయాలనే క ఠినమైన సిఫార్సులను కమిషన్ ప్రభుత్వానికి సూచించింది. పాఠశాలలో ఉండే గ్రం థాలయం, ల్యాబ్స్, కంప్యూటర్ ల్యాబ్ సౌ కర్యాలతో పాటు టీచర్ల విద్యార్హతలు, పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుల సంఖ్య, పాఠశాల నిర్వహణకు అయ్యే ఖర్చుల ఆ ధారంగా ఫీజులు ఉండాలని కమిషన్ స్ప ష్టం చేసింది. అధికంగా ఫీజులు వసూలు చేసే అంశమే కాకుండా విద్యా ప్రమాణాలను పరిరక్షించడం, ఉపాధ్యాయుల సా మర్థ్యం పెంపు, పాఠశాలలపై పర్యవేక్షణ, తనిఖీలు చేపట్టడం, విద్యా హక్కు చట్టం అమలు వంటి అధికారాలను కూడా కమిటీలకు ఇవ్వాలని కమిషన్ సూచించింది. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలుగు రాష్ట్రా ల్లో ప్రధానంగా గ్రేటర్ హైదరాబాద్‌లో ప్రయివేట్ పాఠశాలలపై సరైన నిఘా లేకపోవడంతో ఫీజులపై కట్టడి లేకుండా పో యింది. ఉదాహరణకు దేశంలోని ఒక ప్ర ముఖ విద్యా సంస్థ ఉత్తరాది రాష్ట్రాల్లో వ సూలు చేసే ఫీజుల కంటే, హైదరాబాద్‌లోని తమ ఫ్రాంచైజీలలో అధిక ఫీజులు వసూలు చేస్తోంది. పిల్లల అడ్మిషన్ల కోసం ప్రయివేట్ స్కూళ్లకు వెళ్తే తల్లిదండ్రులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తూ ఇబ్బందులు పె ట్టే పద్ధతికి స్వస్తి పలకాలి. ఇప్పటికే అధిక ఫీజుల నియంత్రణతో పాటు విద్యాసంస్థ ల్లో సంస్కరణల కోసం మధ్యప్రదేశ్, గుజ రాత్ ప్రభుత్వాలు చేసిన చట్టాలు సత్ఫలితాలిస్తుండడంతో వాటిని కూడా పరిగణ లోకి తీసుకోవాలి. తెలంగాణ ప్రభుత్వం విద్యారంగంలో సమస్యల పరిష్కారానికి, సంస్కరణల కోసం 2024 జులైలో మం త్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, సీ తక్క ఆధ్వర్యంలో మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేసి పలు చర్యలు చేపట్టింది. అందరికీ అందుబాటులో ఉండాల్సిన విద్య కార్పొరేటర్ల చేతిలో ఒక వ్యాపార వస్తువుగా మారిపోవడం దురదృష్టకరం. ప్ర స్తుత పరిస్థితుల్లో చదువును కొనలేక, చదువుకోలేక ఇబ్బందులు పడుతున్న పేద, మ ధ్య తరగతి వర్గాలకు ఉపశమనం కలిగించేలా ప్రయివేట్ పాఠశాలల్లో ఫీజుల ని యంత్రణకు, విద్యా వ్యవస్థలో సంస్కరణల కోసం రాష్ట్రంలో ప్రత్యేక చట్టం చేయా ల్సిన ఆవశ్యకత ఉంది.

# సిక్కోలు వైసీపీలో తలోదారి

శ్రీకాకుళం, ఫిబ్రవరి 19, ( ఆమదాలవలస నియోజకవర్గంలో నాటి కాంగ్రెస్ నుండి మొన్నటి వైసీపీ వరకు.. నాకు టిక్కెట్ కావాలే! నాకు టికెట్ కావాలే గోల అనాదిగా వస్తున్నదే! అప్పట్లో ప్రతిఘటన సినిమాలో కోట ఒక డైలాగ్ అన్నారు... హైదరాబాద్ టికెట్ కొనలేనోళ్ళందరు నాకు టికెట్ కావాలి. అన్నోళ్ళే. రేపు ఎన్నికలొస్తే డబ్బులు ఖర్చు పెట్టగలమా! లేదా! అనే ఆలోచన పక్కన పెట్టి వైఎస్ జగన్ బొమ్మెట్టి గెలిచేస్తాం. గెలిస్తే. వాడి మీద, ఈడి మీద గెలిచాం. మినిస్ట్రీ ఇస్తారా అడుగుతారు. ఇప్పుడు అధికారం పోయింది కార్యకర్తలను ఆదుకోవాలి, పార్టీ గడ్డు పరిస్థితిలో ఉంది. రాబోయే ఎన్నికలలో ఎలా గెలుస్తాం అనే సమన్వయ ఆలోచనైతే ఈ ఆమదాలవలస నేతలకు లేదు. తాజాగా కుమారుడికి ఎలాగైనా రాబోయే ఎన్నికలులో టికెట్ ఇప్పించి తన వారసత్వ రాజకీయానికి పునాది వేయాలనే ఆలోచన మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాంది. తనయుడు చిరంజీవి నాగ్ కోసం విశ్వ ప్రయత్నం చేశారు. ఐతే గతంలో అసమ్మతి నేతగా ఉన్న చింతాడ రవి కుమార్ అనే టెక్కలి ఐతం కాలేజ్ ప్రొఫెసర్ని మాజీ సిఎం జగన్ ఇంఛార్జ్ చేశారు. ఇక సీతారాంని పార్లమెంటుకు పంపే ఉద్దేశంతో శ్రీకాకుళం ఇంఛార్జ్‌ను చేశారు. ఇక్కడ ఆట మొదలు పెట్టారు సీతారాం. రాష్ట్ర కార్యదర్శి పదవితో సరుబుజ్జిలి ఎంపీపీ కిల్లి గోపాల వెంకటసత్యనారాయణను ఆమదాలవలసలో పార్టీ ఆఫీస్ తెరిపించి, అసమ్మతికి బీజం వేశారు.

కలివరం పంచాయతీ సర్పంచ్ గా కొర్లకోట ననవల లక్షన్నాయుడు.. టీడీపీ లీడర్ అల్లుడు తమ్మయ్యపేట గ్రామం కోట గోవింద రావు కూడా మెయిన్ రోడ్డులో వైసిపి ఆఫీసు జిల్లా వైసిపి అధికారప్రతినిధి హోదాలో ఏర్పాటు చేసి కుమారుడుతో సజ్జల, విజయసాయి. జగన్ ని అడపా దడపా కలుస్తూ నేను రెడీ అంటున్నారు. మాజీ ఎమ్మెల్యే బొడ్డేపల్లి సత్యవతి మాదిరిగా కాంగ్రెస్ ను వీడి ఆ కుటుంబంతో విభేదించి ఆగర్భ రాజకీయ శత్రువైన తమ్మినేనికి మున్సిపల్లో వెన్ను దన్నుగా నిలిచిన బొడ్డేపల్లి రమేష్ కుమార్ కూడా ఇంచార్జ్ పదవి ఆశించి తాను కూడా ఎన్నికలకు సై అంటున్నారు. గత ఎన్నికలలో పార్టీని వీడి స్వతంత్ర అభ్యర్థిగా 10 వేల ఓట్లు పొందిన సువ్వారి గాంధీ మళ్లీ వైసీపీలోకి కిల్లి జోక్యంతో ఎంట్రీ ఇస్తారని ప్రచారం జరుగుతోంది. కిల్లి ఒక్క సరుబుజ్జిలికి ఆమదాలవలస మునిసిపల్లో మాత్రమే ప్రభావం చూపిస్తారు. చింతాడ మునిసిపల్ బూర్జ సరుబుజ్జిలిలో ప్రభావం చూపిస్తారు. ఇక తమ్మినేని సీతారాం ఆమదాలవలసలో తనకంటూ ఒక వర్గం అభిమానులు ఐతే ఉన్నారు. కుమారుడు చిరంజీవి అందరితో తండ్రి మార్క్ తో వెళుతున్నా.. ఈయనపై కూడా ఆ ప్రచారం ఉంది. అధిష్టానం మాత్రం ఎట్టి పరిస్థితిల్లోనూ పార్లమెంట్ స్థానంలో తమ్మినేని ద్వారా కింజరాపు కోట గోడలు బద్దలు కొట్టించాలని భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. కులం కార్డుతో దువ్వాడ, పేరాడలతో భంగ పడ్డా ఎలాగైనా సీతారాంతో ఆ కోరిక నెరవేర్చు కోవాలనే సంకల్పంతో వైసీపీ ఉంది. అసెంబ్లీ సీటుపై ఉన్న ఇష్టం పార్లమెంట్ స్థానంపై లేదు. అధిష్టానం కాదు అంటే కొడుకుకి అసెంబ్లీ సీటు, తాను ఎంపీగా పోటీ చేసే ప్రతి పాదన సిద్ధం చేస్తున్నారు. అధిష్టానం కాదు అంటే కిల్లి పేరు అసెంబ్లీకి సిఫార్సు చేసేలా పావులు కదుపుతున్నారు. టీడీపీ ఇక్కడ బలంగా వున్న జెన్కో పవర్ ప్లాంట్ నెత్తిన పెట్టుకుని వివాదాలను కొని తెచ్చుకోవటం వైసిపికి లాభం చేకూర్చింది టీడీపీ అధిష్టానం. ఇప్పటికే ఒంటరిగా పోరాటం చేస్తూ ముందుకు పోయే కూన వైసిపికి పని కల్పించారు. ఇటీవల వైసిపి సానుభూతి పరులు జొన్నవలస, నెల్లిపర్తి గ్రామస్తుల ఇళ్ల కూల్చివేతను వైసీపీ తమ ఖాతాలో వేసుకుంది. ఈ అసమ్మతితో పంచ పాండవు లోయుద్ధం మొదలయ్యింది అనే పరిస్థితి కనిపిస్తోంది. 33వేల భారీ మెజారిటీతో ఓడిపోయినా ఈ అసమ్మతి కుంపటి ఏంటో అర్థం కావటం లేదు అని వైసీపీ కార్యకర్తలు అంటున్నారు

# వైసీపీలో సంతోషమేనా...

విజయవాడ, ఫిబ్రవరి 19, మొన్నటి ఎన్నికలలో గెలిచి చంద్రబాబు ఇబ్బంది పడుతున్నారనిపిస్తుంది. ఓడి జగన్ ఆనందంగా ఉన్నారనిపిస్తోంది. ఎందుకంటే రాజకీయాలు తెలిసిన వారు ఎవరైనా ఏపీలో ప్రస్తుత పరిస్థితులు ఖజానాలో ఉన్న సొమ్ములు చూస్తే ఓడిపోయి జగన్ ఖుషీగా ఉన్నారని చెప్పకతప్పదు. అదే గెలిచి చంద్రబాబు ఆనందంగా ఎంత మాత్రం లేరని కూడా అంతే రీతిలో చెప్పవచ్చు. కేంద్ర ప్రభుత్వాన్ని శాసించే పరిస్థితి ఉన్నా ఆ పరిస్థితి ఏపీలో ఏ పార్టీ నేతలకు లేదు. ఎవరి ఇబ్బందులు వారివి. పార్టీకి రాజకీయంగా ప్రయోజనం దక్కాలంటే బీజేపీతో కలసి నడవక తప్పని పరిస్థితి చంద్రబాబుది. అలాగే వైసీపీ అధినేత జగన్ పరిస్థితి కూడా దాదాపు అంతే. బీజేపీని వ్యతిరేకించే పరిస్థితి జగన్ కు లేదు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను నెరవేర్చాలంటే కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులు కూడా సరిపోవు. సూపర్ సిక్స్ హామీలు అమలు చేయాలంటే వేల కోట్ల రూపాయల నిధుల అవసరమవుతుంది. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఎలాగోలా అమలు చేయాలని చంద్రబాబు భావిస్తున్నా ఇది ప్రభుత్వానికి ఏడాదికి ఏడాది భారం పెరుగుతూనే ఉంటుంది. అన్నదాత సుఖీభవ కింద ఏడాదికి ఇరవై వేలు, తల్లికి వందనం కింద ఒక్కొక్కరికి పదిహేను వేలు ప్రతి ఏటా ఇవ్వాల్సి ఉంటుంది. ఇది వేల కోట్ల రూపాయల్లోనే ఉంటుంది. ఇక మహిళల ఉచిత బస్సు ప్రయాణం కూడా నెలకు వందల కోట్ల మోపు కానుందిఅందుకే అర్హుల జాబితాల్లో కోతలు విధించే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. వీలయినంత ఆర్థిక భారం తగ్గించుకుంటే గాని సర్కార్ బండి ముందుకు నడవదు. మరోవైపు గుదిబండలా అమరావతి, పోలవరం నిర్మాణ పనులు ఉన్నాయి. ఈరెండు పనులు పూర్తి కావాలంటే వేల కోట్ల రూపాయల నిధులు అవసరమవుతాయి. ప్రపంచబ్యాంకు నుంచో కేంద్ర ప్రభుత్వం హామీతో కొంత నిధులు వచ్చినప్పటికీ పై మూడు పథకాల్లో అర్హుల జాబితా పెరిగిందంటే మాత్రం మరింత ఎక్కువగా భారం పడుతుంది. అందుకే ఈ మూడు పథకాలకు సంబంధించి లబ్దిదారుల ఎంపికలో భారీగా స్క్రూటినీ ఉంటుందంటున్నారు. ఇప్పటికే అనర్హులకు పింఛన్లు అందుతున్నాయని ఏరివేత ప్రతి నెల జరుగుతుంది.. పర్ సపోజ్ ఈ మూడు ఎలాగోలా అమలు చేశారనుకున్నా ఇక మిగిలిన హామీలు అమలు చేయడం ఇపట్లో సాధ్యమయ్యే పనికాదు. బీసీలకు యాభై ఏళ్లకే పింఛను, మహిళలకు నెలకు 2,500 రూపాయలు, నిరుద్యోగులకు నెలకు మూడు వేల రూపాయల భృతి వంటివి అమలు చేయాలంటే సాధ్యమయ్యే పనికాదన్నది ఆర్థిక విశ్లేషకుల అంచనాగా వినిపిస్తుంది. ఎన్నికలకు ముందు ఒకవేళ ఏదో ఒక రీతిలో ఇచ్చే ప్రయత్నం చేసినా అది వికటిస్తుందే కానీ ఫలించదన్నది రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. ఇలా మొత్తం మీద చంద్రబాబు గెలిచి ఆనందంగా లేకపోగా, జగన్ ఓడి పోయి సంతోషంగా ఉన్నారన్న ఒక పొలిటికల్ అనలిస్ట్ కామెంట్ కరెక్టేనని అనుకోవాల్సి ఉంటుంది

# మళ్లీ ఉగాదికి మారిందా...

గుంటూరు, ఫిబ్రవరి 19, ( వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఇంకా జనంలోకి వెళ్లేందుకు సిద్ధమవ్వడం లేదు. తొలుత సంక్రాంతి తర్వాత జిల్లా పర్యటనలు చేస్తానన్న జగన్ తర్వాత దానిని వాయిదా వేశారు. ఇప్పుడు ఉగాది తర్వాత నుంచి జగన్ పర్యటన ఉంటుందని పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఉగాది తర్వాత జగన్ పర్యటనలు ఉంటాయన్న గ్యారంటీ అయితే లేదు. ఎందుకంటే దీనిపై అధికారిక పర్యటన ఇంత వరకూ వెలువడలేదు. అంటే కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన ఏడాది తర్వాతనే ఆయన జనంలోకి వెళ్లాలని భావిస్తున్నారా? లేక మరికొంత కాలం వెయిట్ చేస్తారా? అన్న క్లారిటీ పార్టీ నేతలకే లేదు. ఎందుకంటే పదిహేను రోజులకొకసారి తాడేపల్లికి వస్తున్న జగన్ జిల్లా నేతలతో పార్టీ కార్యాలయంలోనే సమావేశాలవుతున్నారు. సమావేశాల్లో మాత్రం ఈసారి మనదే అధికారమంటూ గట్టిగానే భరోసా ఇస్తున్నారు. హామీలు అమలు చేయడం లేదని కూటమి ప్రభుత్వం ఉన్న కొద్దో గొప్పో ప్రజల్లో ఉన్న అసంతృప్తిని క్యాష్ చేసుకునే ప్రయత్నం మాత్రం జగన్ చేయడం లేదు. మీడియా సమావేశాలతో కాలక్షేపం చేస్తున్నారు. మరొకవైపు పార్టీ నేతలు వరస బెట్టి వెళ్లిపోతున్నారు. కూటమి పార్టీల మధ్య కూడా సయోధ్య లేదు. అనేక నియోజకవర్గాల్లో ప్రధాన పార్టీల కార్యకర్తలు, నేతల మధ్య విభేదాలు బహిర్గతమవుతున్నాయి. ఈ నేపథ్యంలో జగన్ పర్యటన ఎంత త్వరగా ఉంటే అంత మేలు జరుగుతుందని పార్టీ నేతలు భావిస్తున్నారు. జగన్ సభలకు, రోడ్ షోలకు భారీగా జనం వస్తారని తెలుసు. దానిని చూసైనా నేతలు పార్టీని విడిచి వెళ్లకుండా ఆగే అవకాశముందని సీనియర్ నేతలు చెబుతున్నారు. నిదానమే ప్రధానం అనే సామెత రహదారిపై వాహనాలకు సరిపోతుంది తప్పించి రాజకీయాల్లో అది వర్తించదు. ఎందుకంటే ఎప్పటికప్పుడు అధికార పార్టీని ఇరుకున పెడుతూ ప్రజలకు తాము అండగా ఉన్నామన్న సంకేతాలను బలంగా పంపించిన నాడే జనం నమ్ముతారు. పార్టీ వైపు నిలబడతారు. హామీలు అమలయిన తర్వాత జగన్ జిల్లాల పర్యటనలు చేసినా పెద్దగా ఫలితం ఉండదు. ముందుగానే పర్యటనలు చేసి హామీలుఅమలు చేయాలని డిమాండ్ చేస్తే ప్రభుత్వం జగన్ దెబ్బకు దిగి వచ్చిందనైనా కొంత మంది ప్రజలు నమ్మే అవకాశముంది. గత ఎన్నికల్లో పూర్తిగా బలహీనపడి తక్కువ స్థానాలు వచ్చినజిల్లాలకు వెళ్లి అక్కడి నుంచి యాత్రలను ప్రారంభిస్తేనే పార్టీ నిలబడుతుంది. కానీ జగన్ కు మాత్రం ఆ ఆలోచన లేనట్లుంది. లండన్ పర్యటనతో సంక్రాంతి తర్వాత చేస్తానని చెప్పిన పర్యటనను వాయిదా వేసుకున్నారు. ఇప్పుడు ఉగాది అని అంటున్నారు. అప్పటికీ ఏ అవాంతరాలు వస్తాయో ఎవరికీ తెలియదు. అందుకే జనంలో ఉండటమే మేలన్నది నేతల అభిప్రాయం అయినప్పటికీ జగన్ మాత్రం ఇంకా తన జిల్లాల పర్యటనకు రోడ్ మ్యాప్ ను తయారు చేసుకోలేదు. జిల్లాల్లో పార్టీ నాయకత్వం బలపడాలన్నా, క్షేత్రస్థాయిలో క్యాడర్ లో ధైర్యం పెరగాలన్నా జగన్ పర్యటనలు అనివార్యమంటున్నారు. కానీ జగన్ కు ఈ విషయాలు చెప్పేవారు లేక... ఆయన వినడం అనేది తెలియక ఉన్న ఛాన్స్ ను మిస్ చేసుకుంటున్నారన్న కామెంట్స్ వినపడుతున్నాయి.

# 39గంజాయి అక్రమ రవాణా గంజాయి కేసులలో నిందుతులుగా ఉన్న వారిపై పటిష్ట నిఘా: ఎస్పీ అఖిల్ మహాజాన్

రాజన్న సిరిసిల్ల ఫిబ్రవరి 19

జిల్లాలో విస్తృతా గంజాయి కిట్ల సహాయంతో యూరిన్ టెస్ట్ లుజిల్లాలో 22 కేసులలో 48 మందిని అరెస్ట్ చేసి 2.200 గ్రాముల గంజాయి,12 గంజాయి మొక్కలు స్వాధీనం. జిల్లాలో గంజాయి అక్రమ రవాణా, గతంలో గంజాయి కేసులలో నిందుతులుగా ఉన్నవారిపై నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, గంజాయి కిట్ల సహాయంతో, నార్కోటిక్ జాగిలాలతో స్పెషల్ డ్రైవ్ లు ఏర్పాటు చేసి ఈ సంవత్సరం 22 కేసులలో 48 మందిని అరెస్ట్ చేసి 2.200 గ్రాముల గంజాయి,12 గంజాయి మొక్కలు స్వాధీనం చేసుకోవడం జరిగిందని,జిల్లాలో గంజాయి విక్రయించిన,సాగు చేసిన, రవాణా చేసిన, సేవించిన వారి సమాచారం ఆర్ ఎస్- ఎన్ ఏ బి, 8712656392 నంబర్ కి అందించలని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. గంజాయి రహిత జిల్లాగా మార్చుదాని జిల్లా పోలీస్ విస్తృత కార్యక్రమలు చేపడుతూ ప్రజల్లో అవగాహన కల్పింస్తుదని, జిల్లాలో గంజాయి అక్రమ రవాణా పై స్పెషల్ డ్రైవ్ లు,నార్కోటిక్ జగిలాలతో తనిఖీలు చేపడుతూ గంజాయి రవాణాపై ఉక్కుపాదం మోపడం జరుగుతుదన్నారు.

గంజాయి అక్రమ రవాణాపై గతంలో గంజాయి కేసులలో నిందుతులుగా ఉన్న వారిపై నిఘా ఉంచి గంజాయి కిట్ల సహాయంతో యూరిన్ టెస్ట్ లు నిర్వహించి గంజాయి సేవించే వారిని వారికి గంజాయి అందించే వారిని గుర్తించి కేసులు నమోదు చేస్తున్నామన్నారు.

జిల్లాలో గంజాయి విక్రయించిన,సాగు చేసిన, రవాణా చేసిన సేవించిన వారి సమాచారం ఆర్ఎస్–ఎన్ఏ బి 8712656392 నంబర్ కి అందించలని,సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుదని, గంజాయి కి అలవాటు పడిన వారిని పోలీస్ డి ఆడిక్షన్ సెంటర్ లో కౌన్సెలింగ్ కోసం పై నంబర్ ని సంప్రదించవచ్చని జిల్లా ఎస్పీ తెలిపారు.

## ప్రహసంగా మారిని వ్యవసార రంగం

గుంటూరు

వైసీపీ హయాంలో వ్యవసాయం పండగలా ఉండేదని.. టీడీపీ పాలనలో మాత్రం ప్రహసనంలా మారిందని వైసీపీ అధినేత జగన్ వ్యాఖ్యానించారు. బుధవారం నాడు గుంటూరు మిర్చి యార్డు వద్ద మీడియాతో ఆయన మాట్లాడారు. "రాష్ట్రంలో ఏ పంటకు గిట్టుబాటు ధర రావడం లేదు. రైతులను దళారులకు అమ్మేశారు. ఏ ఒక్క రైతూ సంతోషంగా లేదు. రైతుల దీనస్థితికి చంద్రబాబు కారణం కాదా?" అని ప్రశ్నించారు. తాము తీసుకొచ్చిన ఆర్బీకే వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేశారని జగన్ మండిపడ్డారు. ఇప్పటికైనా రైతులకు గిట్టుబాటు ధర వచ్చేలా చంద్రబాబు చర్యలు చేపట్టకపోతే తీవ్ర పరిణామాలుంటాయని జగన్ హెచ్చరించారు.

## కుటుంబ సమేతంగా కుంభమేళా లో పుణ్య స్నానమాచరించిన కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి

న్యూఢిల్లీ,

కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి ప్రయాగరాజ్ కుంభ మేళా సందర్భంగా.. కుటుంబ సమేతంగా త్రివేణి సంగమంలో పుణ్య స్నానమాచరించారు. కిషన్ మాట్లాడుతూ పరమ పవిత్రమైన కుంభమేళా లో స్నానం సరికొత్త ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించింది. ప్రయాగరాజ్ లో కోట్లాది మంది భక్తుల పుణ్యస్నానాలు. సనాతన ధర్మం , మన సంస్కృతి, సంప్రదాయాలపై రోజురోజుకూ పెరుగుతున్న ఆదరణకు ఒక సజీవమైన ఉదాహరణ. ఈ సందర్భంగా.. దేశ ప్రజలందరికీ సుఖశాంతులు ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించానని అన్నారు.

## శివాజీ మహారాజ్ కు సీఎం రేవంత్ నివాళులు

హైదరాబాద్

ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. శివాజీ మహారాజ్ చిత్రపటానికి న మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు వాకాటి శ్రీహరి, బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, తదితరులు నివాళులర్పించారు..

## సీతారామ ఆంజనేయ స్వామి దేవస్థానం వార్షికోత్సవంలో బద్వేల్ ఎమ్మెల్యే ఎమ్మెల్సీ గోవింద్ రెడ్డి

బద్వేలు

బద్వేలు పట్టణంలోని రాజు గారి వీధిలో శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానం 12వ వార్షికోత్సవ వేడుకలకు ఎమ్మెల్సీ డీసీ గోవింద రెడ్డి గారు, ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ ముఖ్య అతిథిగా హాజరయ్యి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితుల అక్షింతలు చల్లి ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి, మాజీ కూడా చైర్మన్ సింగసాని గురు మోహన్, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షులు సుందరం రెడ్డి, 34 వ వార్డు కౌన్సిలర్ ఉమా, అనిల్, చెన్న కృష్ణారెడ్డి, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## గుడి గోపురం ముందు గలీజ్ మాటలు తిరుమల శ్రీవారి సన్నిధిలో

తిరుపతి,పవిత్రమైన పదవిలో ఉండి ఇలాంటి మాటలు థర్డ్ క్లాస్ నా కొడుకువి అంటూ తిరుమలలో బూతు పురాణం. శ్రీవారి సన్నిదిలో టీటీడీ ఉద్యోగిపై బూతులతో రెచ్చిపోయిన టీటీడీ బోర్డు సభ్యుడు నరేష్ కుమార్. వీఐపీ బ్రేక్ దర్శనంలో శ్రీవారిని దర్శించుకున్న టీటీడీ బోర్డు సభ్యుడు నరేష్ కుమార్, అనంతరం తమవారితో కలిసి మహాద్వారం వద్దకు చేరుకున్నారు. అక్కడే ఉన్న టీటీడీ ఉద్యోగి బాలాజీ మహాద్వారం గేటు ద్వారా ఎవరినీ పంపడం లేదని, అభ్యంతరం ఉంటే ఉన్నతాధికారులను సంప్రదించాలని సమాధానమిచ్చాడు

భారత శక్తి

గురువారం, 20 ఫిబ్రవరి 2025

# జిల్లాలో వైద్య సేవలు అంకిత భావంతో అందించాలి.

జయశంకర్ భూపాలపల్లి, ఫిబ్రవరి 19,

వెనుకబడిన అటవీ జిల్లాలోని దళిత గిరిజనులు పేద ప్రజలకు అంకితభావంతో వైద్య సేవలు అందించాలని, మహాశివరాత్రి, సరస్వతి నది పుష్కరాల సందర్భంగా కాళేశ్వరం వచ్చే భక్తులకు విస్తృతంగా అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మధుసూదన్ అదేశించారు. బుధవారం ఏర్పాటు చేసిన వైద్య ఆరోగ్య శాఖ సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఉద్యోగులందరూ సమయపాలన పాటించాలని, గూగుల్ టైం పాండ్ ఫోటోలను అందరూ గ్రూపులోపెట్టాలని సూచించారు, ప్రతిరోజు వాటిని పరిశీలించడం జరుగుతుందని తెలియజేశారు ఆసుపత్రులకు వచ్చి రోగులకు సరియైన చికిత్స అందించి నమ్మకాన్ని పెంపొందించాలని తెలియజేశారు. గర్భిణీ స్త్రీలను ఫస్ట్ టైమ్ మినిస్టర్ లో నమోదు చేసుకోవాలని వారికి అన్ని విధములైనటువంటి సేవలను అందించి ప్రభుత్వ ఆసుపత్రికి డెలివరీ కి వచ్చినట్లు చూడాలని తెలియజేశారు, వారికి సాధారణ కానుపు జరుగునట్లు చూడాలన్నారు ఐఎమ్ఆర్,ఎంఎంఆర్ రేటును తగ్గించాలన్నారు చిన్నపిల్లలకు ఇచ్చినటువంటి వ్యాధి నిరోధక టీకాలు 100% ఉండాలని తెలియజేశారు క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి చికిత్స అందించాలని క్షయ వ్యాధిని నమోదు చేయడంలో వెనకబడి ఉన్నామన్నారు, ఇది పునరావృతం కాకుండా చూసుకోవాలని ఆదేశించినారుఎన్ సి డి,డయాబెటిక్ హైపర్టెన్షన్ కేసులను గుర్తించి వారికి క్రమం తప్పకుండా మందులు అందించాలని తెలియజేసినారు పాలిటివ్ కేర్ పేషెంట్ వద్దకు వెళ్లి ఏ విధముగా సర్వీస్ ఇస్తున్నారు అడిగి తెలుసుకున్నారు 104,108, సేవలు ప్రజలకు అందుబాటులో తెలియజేశారు త్వరలో రాబోతున్నటువంటి మహాశివరాత్రి జాతర మరియు మే లో12 రోజులపాటు జరగనున్న సరస్వతి పుష్కరాలు విజయవంతగా మెడికల్ క్యాంపులుప్లాన్ చేయాలని ఆదేశించారు. కావలసిన యాక్షన్ ప్లాన్ ప్రిపేర్ చేయాలని ఆదేశించారు, టీబి , ఎన్ సి డి, డయాబెటిక్ హైపర్ టెన్షన్, తక్కువగా ఉన్నటువంటి పీహెచ్సీల వారీగా ఎంఓ లను రివ్యూ చేసి పర్ఫామెన్స్ఇంప్రూవ్ చేయాలని ఆదేశించినారు, ప్రతి పీహెచ్సీలలో సబ్ సెంటర్లలో అంగన్వాడి సెంటర్లలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండాలని తెలియజేశారు పీహెచ్సీ ల్యాండ్స్, సబ్ సెంటర్ లాండ్స్ రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలని సూచించినారు. ప్రతి పి హెచ్ సి బయో మెడికల్ వేస్ట్ కు అనుసంధానమై ఉండాలని తెలియజేశారు ఎప్పటికప్పుడు డేటు అయిపోయినటువంటి మందులను డిస్పోజ్ చేయాలని ఆదేశించినారు ఆశాల యొక్క జాబ్ చార్ట్ ను ఆశలకు తెలియచేయాలిఅని సూచించినారు. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ క్రింద ప్రతి యొక్క పి హెచ్ సి, సి హెచ్ సిలు నమోదు చేసుకోవాలని తెలియజేసినారు 24 × 7 ఆస్పత్రులలో ఇద్దరూ డాక్టర్లు ఉండాలనిఅందుకు కావలసిన ఏర్పాట్లను చూడాలని ఆదేశించినారు, కన్స్ట్రక్షన్స్ ఇష్యూస్ జాస్ మీటింగ్లో రేస్ చేయాలి అన్నారు, ప్రతి పిహెచ్సిలో సబ్ సెంటర్లలో జాయింట్ అకౌంట్ మెయింటెన్ చేయాలి అన్నారు, ప్రతి పీహెచ్సీల ఉన్నటువంటి ఆర్ ఎం పి లు ప్రథమ చికిత్స కేంద్రము అని బోర్డు పెట్టాలని తెలిపారు, ఆర్ ఎం పి ల యొక్క వివరాలు నిర్దేశించిన నటువంటి ఫార్మేట్లో ఆఫీసుకు అందించాలని ఆదేశించినారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ రవి రాథోడ్, పి ఓ లు డాక్టర్ శ్రీదేవి, ఉమాదేవి, ప్రమోద్ కుమార్ , ఎం ఓ లు,డెమో శ్రీదేవి, డి పి హెచ్ ఎన్ ఓ శౌరిల్లమ్మ, సపోర్టింగ్ స్టాఫ్ మొదలగు వారు పాల్గొన్నారు.జిల్లా వైద్య ఆరోగ్యం శాఖ అధికారుల రివ్యూ మీటింగ్ 17-.02- 25 డిఎం అండ్ హెచ్ ఓ ఆఫీస్ నందు నిర్వహించిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ ఉద్యోగులందరూ సమయపాలన పాటించాలని, గూగుల్ టైం పాండ్ ఫోటోలను అందరూ గ్రూపులోపెట్టాలని సూచించారు, ప్రతిరోజు వాటిని పరిశీలించడం జరుగుతుందని తెలియజేశారు ఆసుపత్రులకు వచ్చి రోగులకు సరియైన చికిత్స అందించి నమ్మకాన్ని పెంపొందించాలని తెలియజేశారు. గర్భిణీ స్త్రీలను ఫస్ట్ టైమ్ మినిస్టర్ లో నమోదు చేసుకోవాలని వారికి అన్ని విధములైనటువంటి సేవలను అందించి ప్రభుత్వ ఆసుపత్రికి డెలివరీ కి వచ్చినట్లు చూడాలని తెలియజేశారు, వారికి సాధారణ కానుపు జరుగునట్లు చూడాలన్నారు ఐఎమ్ఆర్,ఎంఎంఆర్ రేటును తగ్గించాలన్నారు

చిన్నపిల్లలకు ఇచ్చినటువంటి వ్యాధి నిరోధక టీకాలు 100% ఉండాలని తెలియజేశారు

క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి చికిత్స అందించాలని క్షయ వ్యాధిని నమోదు చేయడంలో వెనకబడి ఉన్నామన్నారు, ఇది పునరావృతం కాకుండా చూసుకోవాలని ఆదేశించినారు

ఎన్ సి డి,డయాబెటిక్ హైపర్టెన్షన్ కేసులను గుర్తించి వారికి క్రమం తప్పకుండా మందులు అందించాలని తెలియజేసినారు

పాలిటివ్ కేర్ పేషెంట్ వద్దకు వెళ్లి ఏ విధముగా సర్వీస్ ఇస్తున్నారు అడిగి తెలుసుకున్నారు

104,108, సేవలు ప్రజలకు అందుబాటులో తెలియజేశారు

త్వరలో రాబోతున్నటువంటి మహాశివరాత్రి జాతర మరియు మే లో12 రోజులపాటు జరగనున్న సరస్వతి పుష్కరాలు విజయవంతగా మెడికల్ క్యాంపులుప్లాన్ చేయాలని ఆదేశించారు

కావలసిన యాక్షన్ ప్లాన్ ప్రిపేర్ చేయాలని ఆదేశించారు, టీబి , ఎన్ సి డి, డయాబెటిక్ హైపర్ టెన్షన్, తక్కువగా ఉన్నటువంటి పీహెచ్సీల వారీగా ఎంఓ లను రివ్యూ చేసి పర్ఫామెన్స్ఇంప్రూవ్ చేయాలని ఆదేశించినారు, ప్రతి పీహెచ్సీలలో సబ్ సెంటర్లలో అంగన్వాడి సెంటర్లలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండాలని తెలియజేశారు

పీహెచ్సీ ల్యాండ్స్, సబ్ సెంటర్ లాండ్స్ రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలని సూచించినారు. ప్రతి పి హెచ్ సి బయో మెడికల్ వేస్ట్ కు అనుసంధానమై ఉండాలని తెలియజేశారు ఎప్పటికప్పుడు డేటు అయిపోయినటువంటి మందులను డిస్పోజ్ చేయాలని ఆదేశించినారు ఆశాల యొక్క జాబ్ చార్ట్ ను ఆశలకు తెలియచేయాలిఅని సూచించినారు. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ క్రింద ప్రతి యొక్క పి హెచ్ సి, సి హెచ్ సిలు నమోదు చేసుకోవాలని తెలియజేసినారు

# మలుపులు తిరుగుతున్న వంశీ కేసు

# బ్లాస్టింగ్ ఇస్తామన్న వైసీపీ

## వంశీ ఇంటికి వెళ్లిన సీసీటీవీ ఫుటేజ్ రిలీజ్

విజయవాడ, ఫిబ్రవరి 19,

మంగళవారం సాయత్రం ఏడు గంటలకు బ్లాస్టింగ్ విషయాన్ని వెల్లడిస్తామని ప్రకటించింది. ఆ ప్రకారం ఏడుగంటలకు ఓ పోస్టు పెట్టింది. వంశీ అరెస్టు లక్ష్యంగా చంద్రబాబు సర్కార్ కుట్రలు చేసిందని సత్యవర్ధన్ కోర్టులో ఇచ్చిన స్టేట్మెంట్ ను బయట పెట్టారు. గన్నవరం కేసులో కట్టుకథలు, కల్పితాలు, తప్పుడు సాక్ష్యాలు, అక్రమ అరెస్టులు అని మండిపడింది. దానికి కోర్టు ముందు సత్యవర్ధన్ స్టేట్మెంటే అందుకు నిదర్శనమని తెలిపింది. చంద్రబాబు సర్కార్ కుట్రను సత్యవర్ధన్ ఫిబ్రవరి 10, 2025 నాటు సత్యవర్ధన్ ఇచ్చిన స్టేట్మెంటే సాక్ష్యమని తెలిపింది. ఘటన జరిగిన సమయంలో తాను అక్కడలేనన్న సత్యవర్ధన్ స్టేట్ మెంట్లో చెప్పారు. టీడీపీ నాయకుడు బచ్చుల సుబ్రహ్మణ్యం ఈ కేసులో సాక్షిగా తన వద్ద సంతకం తీసుకున్నాడని సత్యవర్ధన్ తెలిపారు. ఇలా తాను కోర్టు ముందుకు వచ్చి స్టేట్ మెంట్ ఇవ్వడానికి తనను ఎవరూ బలవంతం పెట్టలేదని కూడా కోర్టులో సత్యవర్ధన్ వెల్లడించారని వైసీపీ తెలిపింది. తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై జరిగిన దాడి కేసులో వల్లభనేని వంశీ మోహన్ ను అరెస్టు చేయలేదు. ఆయన ఫిర్యాదుదారు అయిన సత్యవర్ధన్ ను కిడ్నాప్ చేసి బెదిరించి ..కేసును వెనక్కి తీసుకునేలా చేశారన్న కారణంతో అరెస్టు చేశారు. అయితే హాఠాత్తుగా ఆయన పేరును గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో చేర్చి అరెస్టు చేశారని వైసీపీ అంటోంది. ఫిర్యాదుదారు సత్యవర్ధన్ తో బెదిరించి ఆ స్టేట్ మెంట్ ఇప్పించారని టీడీపీ ఆరోపిస్తోంది. ఇప్పటికే సత్యవర్ధన్ ను వంశీ తీసుకెళ్తున్న దృశ్యాలను ఆ పార్టీ విడుదల చేసింది. సత్యవర్ధన్ కోర్టులో అలాంటి స్టేట్ మెంట్ ఇచ్చారని తెలిసిన తర్వాతనే ఈ వివాదం అంతా జరుగుతోంది.కొత్తగా ఇలా స్టేట్ మెంట్ ఇచ్చారని వైసీపీ బ్లాస్టింగ్ అని ప్రకటించడం ఆసక్తికరంగా మారింది.

కిడ్నాప్ సీసీటీవీ రిలీజ్

గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని అక్రమంగా అరెస్టు చేశారని వైసీపీ నేతలతో పాటు జగన్ చేస్తున్న ఆరోపణల్ని టీడీపీ నేతుల ఖండించారు. ఫిర్యాదు దారు అయిన సత్యవర్ధన్ తో కేసును వెనక్కి తీసుకునేందుకు వంశీ కుట్రకు పాల్పడ్డారన్నారు. సత్యవర్ధన్ ను కిడ్నాప్ చేసి..డబ్బులు ఆశ చూపి కేసును విత్ డ్రా చేసుకునేలా చేశారన్నారు. దానికి సంబంధించి వంశీ అనుచరులు .. సత్యవర్ధన్ ను.. వంశీ ఇంటికి తీసుకెళ్తున్న సీసీ టీవీ దృశ్యాలను విడుదల చేశారు. విజయవాడ కోర్టులో సత్యవర్ధన్ కేసును ఉపసంహరించుకునేలా చేసేందుకు సత్యవర్ధన్ ను ముందుగా ఆయన అనుచరులు పట్టుకున్నారు. ఆ తర్వాత ఆయనను తీసుకుని హైదరాబాద్ లోని మైహోమ్ భూజాలోని ఇంట్లోకి వెళ్లారు. అక్కడ సీసీ కెమెరాల్లో నమోదైన దృశ్యాలను టీడీపీ నేతలు ప్రదర్శించారు. లిఫ్టులో సత్యవర్ధన్ ను వంశీ అనుచరులు తీసుకెళ్తున్న దృశ్యాలు ఉన్నాయి. కిడ్నాప్ చేసి తీసుకెళ్లి బెదిరిచి.. డబ్బులు ఆశ చూపి.. ఫిర్యాదును వెనక్కి తీసుకునేలా చేశారని టీడీపీ స్పష్టం చేశారు. పూర్తి ఆధారాలతోనే కేసులు నమోదు చేశారన్నారు. ఓ ఫిర్యాదుదారును .. ఓ కేసులో నిందితుడిగా ఉన్న వ్యక్తిని ప్రభావితం చేయడం తీవ్ర నేరం అవుతుంది. ఇటీవల మోహన్ బాబు తన ఇంట్లోకి దూసుకు వచ్చిన జర్నలిస్టుపై దాడి చేశారు. ఆ తర్వాత ఆయనను పరామర్శించేందుకు ఆస్పత్రికి వెళ్లారు. అది పెద్ద వివాదం అయింది. ఆయన ఫిర్యాదు దారుడును బెదిరించడానికో..త ప్రలోభ పెట్టడానికో వెళ్లారన్న విమర్శలు వచ్చాయి. పోలీసులు కూడా ఈ అంసాన్ని సీరియస్ గా తీసుకున్నారు. అయితే తాను కేవలం క్షమాపణ చెప్పడానికి వెళ్లానని మోహన్ బాబు కోర్టులో వాదించారు ఇక్కడ ఫిర్యాదుదారుడ్ని వంశీ అనుచరులు నేరుగా ఆయన ఇంటికి బలవంతంగా తీసుకెళ్లడం.. తర్వాత అజ్ఞాతంలో ఉంచడం వంటివి చూస్తే వల్లభనేని వంశీ విషయంలో పక్కా ఆధారాలతో పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లుగా తెలుస్తోంది. ఈ కేసు దర్యాప్తులో వల్లభనేని వంశీకి చెందిన ఆర్థిక పరమైన వ్యవహారాలను కూడా పోలీసులు వెలికి తీస్తున్నట్లుగా తెలుస్తోంది. పోలీసులపై నిందలు వేయడంతో పోలీసులు మరింత సీరియస్ గా ఈ కేసును విచారణ జరుపుతున్నట్లుగా చెబుతున్నారు.

# యనమలకు ఆల్ హ్యాపీస్ కు అడ్డంకులు

కాకినాడ, ఫిబ్రవరి 19, (న్యూస్ పల్స్)

మాజీ మంత్రి యనమల రామకృష్ణుడికి తుని నియోజకవర్గంలో పట్టు చిక్కడం లేదు. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ వైస్ ఛైర్మన్ల ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించింది. తిరుపతి కార్పొరేషన్ లో డిప్యూటీ మేయర్, పిడుగురాళ్ల వైస్ ఛైర్మన్ పదవిని కూడా టీడీపీ కైవసం చేసుకుంది. కానీ తుని విషయానికి వచ్చేసరికి రామకృష్ణుడు ఎత్తులు పారడం లేదు. సుదీర్ఘకాలం తునిని టీడీపీ గెలుచుకుందనుకున్నా ఆనందం, తన కుమార్తె తుని ఎమ్మెల్యే అయిందన్న సంతోషం కన్నా ఈ వైస్ ఛైర్మన్ పదవిని సొంతం చేసుకోలేకపోతున్నాననే బాధ యనమలలో ఎక్కువగా కనిపిస్తుంది. తాజాగా ఈరోజు కూడా తుని మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఎన్నిక మరోసారి వాయిదా పడింది. కోరం లేకపోవడంతో వాయిదా వేసినట్లు ఎన్నికల అధికారి వెల్లడించారు. సమయం మించిపోవడంతో నాలుగోసారి కూడా తుని మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఎన్నిక వాయిదా పడింది. ఉదయం నుంచి తునిలో హైడ్రామా నడిచింది. టీడీపీకి చెందిన కౌన్సిలర్లు అందరూ కౌన్సిల్ హాలుకు చేరుకున్నా వైసీపీ కౌన్సిలర్లు మాత్రం హాజరు కాలేదు. వైసీపీ కౌన్సిలర్లందరూ... మాజీ మంత్రి దాడి శెట్టి రాజా తన పార్టీకి చెందిన కౌన్సిలర్లతో ఉన్నారు. ఆయన నుంచి బయటకు రప్పించేందుకు అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలించలేదు. ఇప్పటి వరకూ మూడుసార్లు వాయిదా పడటంతో నాలుగో సారి అయినా వైస్ ఛైర్మన్ ఎన్నిక జరుగుతుందని భావించారు. కానీ నేడు కూడా వాయిదా పడటంతో తిరిగి ఈ ఎన్నిక ఎప్పుడు నిర్వహిస్తారన్నది తెలియాల్సి ఉంది. తునిలో పట్టు పెంచుకుని పార్టీలో తన సత్తా చాటుదామనుకుంటున్న యనమల రామకృష్ణుడికి మాజీ మంత్రి దాడిశెట్టి రాజా చుక్కలు చూపిస్తున్నారు. తన వర్గంలో ఉన్న కౌన్సిలర్లు ఎటూ వెళ్లకుండా పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నారు. కోడిపిల్లలకు తల్లి కాపలా కాచుకుంటున్నట్లు కాపాడుకుంటున్నారు. దీంతో యనమలకు తుని మున్సిపాలిటీలో ఊపిరి సలపడం లేదు. అప్పటికీ పది మంది కౌన్సిలర్లు వైసీపీ నుంచి వెళ్లిపోయారు. అయితే మిగిలిన వారు వెళ్లకుండా తన పట్టును కాపాడుకుంటున్నారు. దీంతో అధికారాన్ని ఉపయోగించుకుని ఎన్నో ప్రయోగాలు చేస్తున్నా ఫలవంతం కావడం లేదు. తుని మున్సిపల్ ఛైర్మన్ పదవిని చేజిక్కించుకున్న తర్వాత పార్టీ హైకమాండ్ తన వైపు చూస్తుందని యనమల రామకృష్ణుడు భావించారు. ఇప్పటికే యనమల రామకృష్ణుడుకు పార్టీ అధినాయకత్వానికి మధ్య గ్యాప్ బాగా పెరిగింది. యనమల కుటుంబంలో అనేక మందికి టిక్కెట్లు ఇచ్చినప్పటికీ తనకు ఇంకా మంత్రి పదవి కావాలని పట్టుబట్టడం ఏంటన్నది పార్టీ అధినాయతక్వం ప్రశ్నిస్తున్నది. అదే సమయంలో తాను సీనియర్ గా పార్టీకి ఎంతో సేవలు చేశానని, కష్ట సమయంలో వెన్నుదన్నుగా ఉన్నానని, అలాంటి తనకు మంత్రి పదవి ఇవ్వకపోవడమేంటన్నది యనమల రామకృష్ణుడి సూటి ప్రశ్న గా ఉంది. యనమల బీసీలకు అనుకూలంగా, కాకినాడ పోర్టుపై చేసిన కామెంట్స్ కూడా అధినాయకత్వానికి ఇబ్బందికరంగా మారాయి. దీంతో ఆయనను దూరం పెట్టినట్లే కనిపిస్తుంది. ని పట్టణంలో గతంలో టీడీపీ మున్సిపల్ ఛైర్మన్ పీఠాన్ని మూడుసార్లు సొంతం చేసుకుంది. వైసీపీ, కాంగ్రెస్ ఒక్కోసారి తుని మున్సిపాలిటీ సొంతం చేసుకున్నాయి. అయితే ఈసారి వైస్ ఛైర్మన్ ఎన్నిక ద్వారా తన బలాన్ని చూపించుకునేందుకు ఇటు యనమల, అటు దాడిశెట్టి రాజా ఎవరి ఎత్తుల్లో వారున్నారు. వైస్ ఛైర్మన్ గెలిస్తే..మార్చిలో ఛైర్మన్పై అవిశ్వాసం పెట్టి ఆ సీటును కూడా తమ ఖాతాలో వేసుకోవాలని పార్టీలు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నాయి. ఈ క్రమంలోనే ఎవరికి వారు తగ్గకపోవడంతో వైస్ ఛైర్మన్ ఎన్నిక వాయిదా పడుతూ వస్తోంది.వైస్ ఛైర్మన్ ఎన్నిక రోజు టీడీపీలో చేరిన కౌన్సిలర్లు వస్తున్నారు కానీ..వైసీపీ కౌన్సిలర్లు రావడం లేదు. పైగా ఛలో తుని అని పిలుపునిచ్చి వైసీపీ పొలిటికల్ హీట్ క్రియేట్ చేస్తోంది. అయితే అధికారంలో ఉండి కూడా వైసీపీపై అప్పర్ హ్యాండ్ సాధించడంలో యనమల వెనుకబడిపోతున్నారట. దాడిశెట్టి రాజా వ్యూహానికి తగ్గట్లుగా టీడీపీ నేతల కౌంటర్ యాక్షన్ ప్లాన్ ఉండటం లేదన్న మాట సైకిల్ పార్టీ కార్యకర్తల నుంచి వినిపిస్తోంది.నాలుగోసారి కూడా తుని మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఎన్నిక వాయిదా పడటం చర్చనీయాంశం అవుతోంది. హైడ్రామా మధ్య పెండింగ్లో పడుతూ వస్తోంది. మాజీ మంత్రి దాడిశెట్టి రాజా తన కౌన్సిలర్లు చేజారిపోకుండా కాపాడుకోవడంలో సక్సెస్ అవుతున్నారు. ఆయన క్యాంప్ నుంచి కౌన్సిలర్లను బయటకు రప్పించేందుకు యనమల చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదట.ఇప్పటివరకు మూడుసార్లు వాయిదా పడటంతో నాలుగోసారైనా వైస్ ఛైర్మన్ ఎన్నిక జరుగుతుందని భావించారు. కానీ నాలుగోసారి కూడా వాయిదా పడింది. మరి ఐదోసారి అయినా వైస్ ఛైర్మన్ పీఠంపై ఏదో ఒకటి తేలుతుందా..లేక వాయిదాల ఎపిసోడ్ కంటిన్యూ అవుతుందా అనేది వేచి చూడాలి.పొలిట్ బ్యూరో లో కూడా కొత్త వారికి అవకాశం అంటే యువతరానికి అవకాశం కల్పించాలన్న ఉద్దేశ్యంతో హైకమాండ్ ఉంది. ఈ నేపథ్యంలోనే యనమల రామకృష్ణుడు తుని మున్సిపాలిటీపై జెండా ఎగురేసి కాలరు పైకెగరేద్దామనుకున్నారు. కానీ అది వీలు కావడం లేదు.

# పాత పంపకాలే కొనసాగుతాయ్....!!

### కృష్ణా జలాల్లో ఏపీకి 66% తెలంగాణకు 34%

### కేటాయింపులో మార్పు ఉండదు

### గత నెలలో తీసుకున్న నిర్ణయానికి ఉభయ రాష్ట్రాల అంగీకారం

### తాజాగా సమావేశం మినిట్స్ పంపిన కృష్ణా బోర్డు

ఉభయ రాష్ట్రాల్లో అను మతులున్న ప్రాజెక్టుల అవసరాలను పరిగ ణనలోకి తీసుకుని 2015లో ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య 66:34 నిష్ప త్తిలో జరిపిన కృష్ణా జలాల తాత్కాలిక పంపకాలు కొన సాగుతాయని కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) స్పష్టం చేసింది. ఆ తర్వాత కొత్త ప్రాజెక్టులకు కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) లేదా అపెక్స్ కౌన్సిల్ ఎలాంటి అనుమతులివ్వనందున ఈ తాత్కాలిక సర్దుబాటులో ఎలాంటి మార్పు ఉండదని పేర్కొంది. ఈ నేపథ్యంలో ఇరు రాష్ట్రాలు గతంలో అంగీకరించిన 66:34 నిష్పత్తిలోనే ప్రస్తుత సంవత్సరంలో సైతం కృష్ణా జలాల కేటాయింపులు జరపాలని నిర్ణయం తీసుకుంది. అయితే 66:34 నిష్ప త్తికి విరుద్ధంగా రాష్ట్రాలకు ఏమైనా అవసరా లు ఏర్పడి నిర్దిష్ట కేటాయింపులు కోరితే ఆ మేరకు నీటి విడుదలకు ఉత్తర్వులు జారీ చేయాలని త్రిసభ్య కమిటీకి సూచించింది. గత నెల 21న జరిగిన కృష్ణా బోర్డు సమా వేశంలో తీసుకున్న ఈ నిర్ణయానికి రెండు రాష్ట్రాలు సమ్మతి తెలిపాయి. తాజాగా రెండు రాష్ట్రాలకు పంపిన సమావేశం మిని ట్స్లో వీటిని బోర్డు పొందుపరిచింది.

# మూడో దశ టెలిమెట్రీల ఏర్పాటుకు ఏపీ నో

ఏపీ, తెలంగాణ రాష్ట్రాల నీటి వినియోగాన్ని కచ్చితంగా లెక్కించేందుకు మొత్తం 27 టెలిమెట్రీ స్టేషన్ల ఏర్పాటుకు నిర్ణయం తీసుకోగా, తొలి విడత కింద 18 స్టేషన్లను ఏర్పాటు చేశారు. రెండో దశ కింద 9 కేంద్రాలను ఏర్పాటు చేయాల్సి ఉంది. మూడో దశ కింద మరో 11 టెలిమెట్రీ కేంద్రాలను తెలంగాణ ప్రతిపాదించింది. తెలు గుగంగ, గాలేరీ?నగరి, బనకచర్ల హెడ్రెగ్యు లేటరీ, క్రాస్ డిస్ట్రిబ్యూటరీ, పోతిరెడ్డిపాడు, ముచ్చుమర్రి నుంచి నీళ్లను తరలించుకుంటున్నందున అక్కడ ఏర్పాటు చేయాలని కోరగా ఏపీ అంగీకరించలేదు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు వద్ద సీఆర్పీఎఫ్ బలగాల మోహరింపును ఉపసంహరించాలని రెండు రాష్ట్రాలు కోరగా, శాంతియుత పరిస్థితులు నెలకొనే వరకు కొనసాగించాలని బోర్డు నిర్ణయించింది.

# మిర్చి యార్డులో రైతులకు చెందిన 14 మిర్చి టిక్కీలు మాయం

గుంటూరు

గుంటూరు మిర్చి యార్డులో బుధవారం 14 మిర్చి టిక్కీలు మాయం అయ్యాయి. మాజీ ముఖ్యమంత్రి జగన్ వచ్చిన సమయంలో మిర్చి బస్తాలు మెట్టు కట్టిన చోట తోపులాట జరిగింది. అక్కడున్న రైతులు భయంతో దూరంగా వెళ్లిపోయారు. తరువాత తమ బస్తాల వద్దకు వచ్చి చూసుకుంటే 14 టిక్కీలు మాయమయ్యాయని రైతులు ఆందోళన వ్యక్తం చేసారు. బాధితులు రెండు రోజుల క్రితం అమ్ముకోవడానికి యార్డుకు వచ్చిన పల్నాడు జిల్లా, వెల్దుర్తికి చెందిన నారాయణ, వెంకట సుబ్బయ్య అనే రైతులు. లేళ్ల అప్పిరెడ్డి అనుచరుడు సానుగంటి చైతన్య తీసుకొచ్చిన ఇసుజు ట్రక్కులో మిర్చి టిక్కీలు తీసుకెళ్తున్నట్లు యార్డు అధికారులు గుర్తించారు.

# హెల్మెట్.... మోత

విజయవాడ, ఫిబ్రవరి 19, (న్యూస్ పల్స్)

విజయవాడ వాసులకు ముఖ్య గమనిక. మార్చి ఒకటి నుంచి రూల్స్ మారనున్నాయి. నిబంధనలు పాటించకపోతే మీ జేబుకు చిల్లు పడే అవకాశం ఉంది. మార్చి ఒకటి నుంచి హెల్మెట్ ధరించడం తప్పనిసరి చేయాలని విజయవాడ పోలీసులు నిర్ణయించారు. హెల్మెట్ ధరించకపోతే వేయి రూపాయలు జరిమానా విధించాలని నిర్ణయించారు. హెల్మెట్ వాడకంపై ఏపీ హైకోర్టు జారీ చేసిన ఆదేశాలను పటిష్టంగా అమలు చేయాలని విజయవాడ పోలీసులు నిర్ణయించారు. ప్రస్తుతం విజయవాడలో



అధికారిక లెక్కల ప్రకారం వందకు 75 మంది ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరిస్తున్నారు. అయితే ఈ శాతాన్ని 75 నుంచి 95 శాతానికి పెంచాలని విజయవాడ పోలీసులు లక్ష్యంగా పెట్టుకున్నారు. 2025 మే ఆఖరి నాటికి ఈ లక్ష్యాన్ని చేరుకోవాలని పట్టుదలగా ఉన్నారు. ఈ నేపథ్యంలో హెల్మెట్ ధరించకపోతే భారీ జరిమానాలు విదించాలని నిర్ణయించారు.ప్రస్తుతం హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడిపేవారికి రూ.135 జరిమానా విధిస్తున్నారు ట్రాఫిక్ పోలీసులు. అయితే మార్చి ఒకటి నుంచి ఈ మొత్తాన్ని రూ.1000లకు పెంచారు. రాష్ట్రంలో జరుగుతున్న ద్విచక్రవాహనాల రోడ్డు ప్రమాదాలపై ఏపీ హైకోర్టు ఇటీవల విచారణ జరిపింది. ఇలాంటి ప్రమాదాల్లో ఎక్కువ మంది చనిపోతూ ఉండటంపై ఆందోళన వ్యక్తం చేసింది. అయితే హెల్మెట్ ధరించి ఉంటే ఎక్కువ శాతం మంది బతికి ఉండేవారని కోర్టు అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో హెల్మెట్ వాడకం తప్పనిసరి చేయాలని పోలీసులను ఏపీ హైకోర్టు ఆదేశించింది.ఈ నేపథ్యంలో విజయవాడ పోలీసులు కూడా హెల్మె?ట్ ధారణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. నో హెల్మెట్, నో ఎంట్రీ విధానం కూడా తీసుకువచ్చారు. విజయవాడలోకి ప్రవేశించే మార్గాలైన ప్రకాశం బ్యారేజీ, కనకదుర్గ వంతెన, అజిత్ సింగ్ నగర్ ప్రాంతాల్లో ఎంట్రీ పాయింట్ల వద్ద నిత్యం తనిఖీలు, ప్రత్యేక డ్రైవ్లు నిర్వహిస్తున్నారు. హెల్మె?ట్ లేకుండా బండి నడిపేవారిని హెచ్చరిస్తూ హెల్మెట్ వాడకంపై అవగాహన కల్పిస్తున్నారు. ఇదే సమయంలో ఈ ప్రచారంలోనూ విజయవాడ పోలీసులు కొత్త పద్ధతులు పాటిస్తున్నారు. హెల్మెట్ లేకుండా బండి నడుపుతున్న వారి కుటుంబసభ్యులను, భార్యా పిల్లలను రప్పించి.. వారి ద్వారా చెప్పిస్తున్నారు. అలాగే నగరవ్యాప్తంగా పెద్దఎత్తున బ్యానర్లు కూడా ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారికి భారీగా జరిమానాలు విధిస్తూ హెల్మెట్ వాడకాన్ని కఠినతరం చేస్తున్నారు

# అయోధ్యలో కుట్ర భగ్నం

లక్నో, ఫిబ్రవరి 19

అయోధ్యలోని రామమందిర పరిసరాల్లో అనుమానాస్పద డ్రోన్ ఎగురుతూ కనిపించడం కలకలం రేపింది. వెంటనే అప్రమత్తమైన భద్రతా అధికారులు డ్రోన్‌ను నేలకూల్చారు. ఆలయానికి సమీపంలో ఇలాంటి ఘటనలు జరగడం భద్రతాపరమైన ఆందోళనలను రేకెత్తించింది.. వాస్తవానికి రామమందిర ప్రాంతంలో, ఆలయానికి దగ్గరగా డ్రోన్ల ఉపయోగించడాన్ని ప్రభుత్వం నిషేధం విధించింది.. అయితే, యాంటీ డ్రోన్ వ్యవస్థను పరీక్షిస్తున్న సమయంలో ఈ అనుమానాస్పద డ్రోన్ గుర్తించినట్లు అధికారులు తెలిపారు. భద్రతా అధికారులు వెంటనే అప్రమత్తమై, డ్రోన్‌ను నేలకూల్చినట్లు ప్రకటించారు.రామాలయం ప్రాంతంలో గందరగోళం సృష్టించేందుకు, పెద్ద సంఖ్యలో భక్తులను చంపేందుకు ఇది ఒక లోతైన కుట్ర అంటూ పేర్కొంటూ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ కేసులో దర్యాప్తు జరుగుతోందన్న పోలీసులు మరిన్ని వివరాలు ఇవ్వడానికి నిరాకరించారు.ముందుగా, బాంబు నిర్వీర్య దళం డ్రోన్ కెమెరాను క్షుణ్ణంగా పరిశీలించి, ఎటువంటి భద్రతా ముప్పు లేదని నిర్ధారించిందని అధికారులు తెలిపారు. దీనికి సంబంధించి రామ జన్మభూమి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.డ్రోన్ ను నేలకూల్చిన తర్వాత.. వెంటనే రంగంలోకి అధికారులు అనుమానిత వ్యక్తిని గుర్తించి, అతన్ని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.. ప్రాథమిక విచారణలో, నిందితుడు హర్యానాలోని గురుగ్రామ్‌కు చెందిన వ్యక్తిగా గుర్తించినట్లు తెలిసింది. ఆలయ భద్రతను మరింత మెరుగుపరిచేందుకు నూతన భద్రతా చర్యలు తీసుకోవాలని సంబంధిత విభాగాలు నిర్ణయించాయి.రామమందిర పరిసరాల్లో డ్రోన్ల నిషేధాన్ని మరింత కఠినతరం చేస్తున్నట్లు భద్రతా అధికారులు ప్రకటించారు. ఆలయానికి రెండున్నర కిలోమీటర్ల దూరంలో ఎక్కడైనా డ్రోన్ ఎగురుతున్నా, యాంటీ డ్రోన్ వ్యవస్థ వెంటనే గుర్తించి చర్యలు తీసుకుంటుందని అధికారులు తెలిపారు. రామమందిరం వద్ద భక్తుల రద్దీ అధికంగా ఉండే కారణంగా, భద్రతా చర్యల్లో ఎటువంటి లోపం ఉండకూడదని.. ఈ ఘటన నేపథ్యంలో భద్రతను మరింత కట్టుదిట్టం చేయాలని అధికారులు నిర్ణయించారు.

# రేవంత్ రెడ్డి సోదరుడికి ప్రభుత్వ మర్యాదలా ?

హైదరాబాద్ ఫిబ్రవరి 19

వార్డు మెంబర్ కూడా కాని రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డి కి కలెక్టర్ సలాం కొట్టొచ్చు. పోలీసులు ఎస్కార్ట్ ఇవ్వొచ్చు. ఆయన కళ్యాణలక్ష్మి చెక్కులు పంచొచ్చు అని బీఆర్ఎస్ నేత కేటీఆర్ వ్యాఖ్యానించారు.

బుధవారం నాడు అయన ఎక్స్ లో ప్రకటన చేసారు. తిరుపతి రెడ్డి అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు చేయొచ్చు . ఆయనకు పాఠశాల విద్యార్థులను నడి ఎండలో నిలబెట్టి పూలుచల్లి స్వాగతం పలకొచ్చు. వారితో ఆయనకు అధికార యంత్రాంగం దగ్గరుండి సెల్యూట్ కొట్టించవచ్చు. ఏ అర్హత లేకున్నా అధికారిక వేదికపై కలెక్టర్ ను వెనక్కు నెట్టి వేదికను పంచుకోవచ్చు, పొంగులేటి పుట్టిన రోజున విద్యార్థులను ఎండలో నిలబెట్టి శుభాకాంక్షలు తెలియజేయవచ్చని అన్నారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క సతీమణి కి ఎస్కార్ట్ సదుపాయం కల్పించవచ్చు. కానీ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, 14 ఏండ్లు అహింసాయుత పోరాటంతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, తెలంగాణ ఆత్మగౌరవాన్ని నిలబెట్టి, అస్థిత్వాన్ని చాటిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజున విద్యార్థులకు మిఠాయిలు పంచితే తప్పా అని ప్రశ్నించారు.

కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలు చేస్తే సరూర్ నగర్ పాఠశాల హెడ్ మాస్టర్ ను సస్పెండ్ చేస్తారా? కెసిఆర్ పుట్టిన రోజున హైదరాబాద్ ఫ్లెక్సీలు కడితే చించేస్తారా? ఐఏఎస్, ఐపీఎస్ లంటే గౌరవం లేదు. సహచర మంత్రుల మీద నమ్మకం లేదు. అత్యున్నత పదవిలో ఉండి ఇంత అభద్రతా భావమా సిగ్గు సిగ్గు అని వ్యాఖ్యానించారు

# రాత్రికి రాత్రే సీఈసీ ఎంపిక చేయడం సరికాదంటున్న రాహుల్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19

భారత ప్రధాన ఎన్నికల కమిషన్‌గా జ్ఞానేశ్ కుమార్ ఎంపికైన కొద్ది గంటలకే ఎంపిక కమిటీలో సభ్యుడైన విపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. సీఈసీ ఎంపికపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్‌పై విచారణ జరుగుతుండగానే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్‌షా అర్ధరాత్రి వేళ నిర్ణయం తీసుకోవడం అగౌరవ ప్రదమైన చర్య అవుతుందన్నారు. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా రాహుల్ తన అసంతృప్తిని వ్యక్తం చేశారు.సీఈసీ ఎంపిక కమిటీ సమావేశంలో మోదీ, అమిత్‌షాకు అభ్యంతరాల నివేదకను అందజేశాను. కార్యనిర్వాహక వర్గం జోక్యం లేని స్వతంత్ర ఎలక్షన్ కమిషన్‌లో ఎన్నికల సంఘం కమిషనర్, ప్రధాన ఎన్నికల కమిషన్‌ను ఎంపిక చేసే ప్రక్రియ కీలకం. ఎంపిక కమిటీ నుంచి సీజేఐను తొలగించడం ద్వారా మోదీ ప్రభుత్వం సుప్రీంకోర్టు ఆదేశాలను ఉల్లంఘించింది. ఇది ఎన్నికల ప్రక్రియ సమగ్రతపై లక్షలాది మంది ఓటర్ల ఆందోళనకు కారణమవుతోంది అని రాహుల్ అన్నారు.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, జాతి నిర్మాతల సిద్ధాంతాలకు కట్టుబడటం, ప్రభుత్వాన్ని జవాబు దారీని చేయాల్సిన బాధ్యత ఒక ప్రతిపక్ష నేతగా తనకు ఉందని రాహుల్ చెప్పారు. కమిటీ కూర్పు, ప్రక్రియను సుప్రీంకోర్టులో సవాలు చేస్తూ వేసిన పిటిషన్‌పై మరో 48 గంటల్లోనే విచారణ జరగాల్సి ఉండగా రాత్రికి రాత్రి ప్రధాని హోం మంత్రి నిర్ణయం తీసుకోవడం సరికాదని అన్నారు.

# వాయిస్ రైజ్ చేస్తే... సెంటిమెంట్ ఇదే వైసీపీ అయింట్ మెంట్

విజయవాడ, ఫిబ్రవరి 19, ( వల్లభనేని వంశీ అరెస్ట్ సెంట్రిక్‌గా పొలిటికల్ హీట్ పెంచుతున్నారు. సరిగ్గా ఇదే టైమ్‌లో వైసీపీ అధినేత జగన్ విజయవాడ సబ్ జైలులో వంశీని ములాఖత్ అయి పరామర్శించారు. ఇదంతా ఒక ఎపిసోడ్ అయితే..మీడియా అడ్రస్ చేస్తున్న క్రమంలో జగన్ మాట్లాడిన మాటలు చర్చనీయాంశం అవుతున్నాయి.ఇప్పుడు వంశీని అరెస్ట్ చేశారు..రేపోమాపో దేవినేని అవినాశ్, కొడాలి నానిని కూడా ఇబ్బందిపెట్టొచ్చన్న ఆయన..దేనికీ భయపడేది లేదన్నట్లుగా చెప్పుకొచ్చారు. జగన్ మీడియాతో మాట్లాడుతున్నప్పుడు వెనకాల కొడాలి నాని, పక్కన పేర్నినాని..ఆ పక్కన దేవినేని అవినాశ్ ఆయన వెంటే ఉన్నారు. వంశీని పరామర్శించి..ఆయనపై నమోదైన కేసులు అక్రమమని చెప్పే క్రమంలో జగన్ ఎందుకు వీళ్లందరి పేర్లు తీసినట్లు అన్నదే హాట్ టాపిక్ అవుతోంది.వంశీ అరెస్ట్ తర్వాత ఏపీ పాలిటిక్స్‌లో మరోసారి పీక్‌లెవల్ హీట్ క్రియేట్ అయింది. ఇక నెక్స్ట్ కొడాలి నేని, రోజా, అంబటి రాంబాబు, పేర్నినాని, దేవినేని అవినాశ్ లాంటి వాళ్లను అరెస్ట్ చేస్తారంటూ ప్రచారం జరిగింది. కొందరు టీడీపీ నేతలు అయితే ప్రెస్‌మీట్ పెట్టి మరీ ఓపెన్‌గానే స్టేట్‌మెంట్లు ఇచ్చారు. అయితే ఇప్పుడు ప్రతిపక్ష వైసీపీ కూడా ఇదే మాట అంటోందితమ సొంత పార్టీ నేతలు మరికొందరు అరెస్ట్ కావొచ్చన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు నేతలు. వైసీపీ అధినేత జగన్ కూడా మీడియాకు ఇదే విషయాన్ని చెప్పారు. ఇప్పుడు వంశీ అరెస్ట్ కావొచ్చు..రేపోమాపో కొడాలి నాని, దేవినేని అవినాశ్‌ను కూడా ఇబ్బంది పెట్టొచ్చని..అన్నింటినీ చట్టబద్ధంగా ఎదుర్కొంటామని చెప్పుకొచ్చారు జగన్.అయితే నెక్స్ట్ అరెస్ట్ వాళ్లదే అని ప్రచారం జరుగుతున్న వేళ..ఆ ఇద్దరు, ముగ్గురు నేతలు జగన్ వెంట..వంశీ ములాఖత్ సందర్భంగా కనిపించడం మాత్రం హాట్ టాపిక్‌గా మారింది. అంటే కొడాలి నాని, దేవినేని అవినాశ్, పేర్నినాని కూడా త్వరలో అరెస్ట్ అవుతారని వైసీపీ అధినేత కూడా ఫిక్స్ అయిపోయారా అన్న చర్చ జరుగుతోంది. తమ పార్టీ నేతలు తప్పుచేయలేదని కవర్ డ్రైవర్ చేసుకుంటున్నప్పటికీ..అసలు మ్యాటరేంటో తెలిసే జగన్ అలా మాట్లాడి ఉంటారన్న టాక్ కూడా వినిపిస్తోంది.ఆ ముగ్గురు నేతలు కూడా వంశీ తర్వాత తమ వంతేనని మెంటల్‌గా ఫిక్స్ అయిపోయినట్లుగానే కనిపిస్తోంది. ఇన్నాళ్లు సైలెంట్‌గా ఉన్న నేతలు..ఇప్పుడు మీడియా ముందుకు వచ్చి..అరెస్ట్ చేస్తే చేసుకోమనండి అంటూ స్టేట్‌మెంట్లు ఇవ్వడం చూస్తుంటే..అరెస్టులకు, కేసులకు ప్రిపేర్ అయ్యే మాట్లాడుతున్నారన్న చర్చ కూడా సాగుతోంది.ఎలాగూ అరెస్ట్ చేస్తారని అలాంటప్పుడు భయపడి దాక్కున్నట్లు కాకుండా జనంలో ఉంటేనే ఎక్కువ మైలేజ్ వస్తుందని భావిస్తున్నారట. అంతేకాదు తమ జోలికి రాకముందే వాయిస్ రేజ్ చేస్తే ప్రభుత్వం కాస్త బ్యాక్ స్టెప్ వేయొచ్చన్న స్కెచ్ కూడా వస్తున్నారట. అందుకే నెక్స్ట్ అరెస్ట్ అయ్యేది వాళ్లే అంటూ ప్రచారం జరుగుతున్న నేతలంతా ఆల్ ఆఫ్ సడెన్‌గా యాక్టీవ్ అయినట్లు కనిపిస్తున్నారు. వంశీ ములాఖత్ కోసం వెళ్లిన పార్టీ అధినేత జగన్ వెంట కనిపించి..తామెక్కడికీ పారిపోలేదని చెప్పే ప్రయత్నం చేశారట.అయితే జగన్ మీడియాను అడ్రస్ చేస్తూ కొడాలి నాని, దేవినేని అవినాశ్ పేర్లను స్పష్టంగా ప్రస్తావించారు. ఆ ఇద్దరిని కూడా ఇబ్బందిపెట్టొచ్చని జగన్ స్టేట్‌మెంట్ ఇవ్వడం చూస్తుంటే..వైసీపీ అరెస్టలకు ప్రిపేర్ అయినట్లే కనిపిస్తోంది. పార్టీ తరఫున లీడర్లకు లీగల్ సపోర్ట్ కూడా ఇస్తున్నారు. అవసరమైతే సుప్రీంకోర్టు వరకు వెళ్లైనా అరెస్టయ్యే నేతలకు అండగా నిలవాలని భావిస్తోందట వైసీపీ. అయితే జగన్ కామెంట్స్‌పై టీడీపీ మాత్రం తీవ్రస్థాయిలో మండిపడుతోంది.ఫాల్స్ కేసులు, ప్రజాస్వామ్యం అని మాట్లాడే అర్హత జగన్‌కు, వైసీపీ నేతలకు లేదంటున్నారు టీడీపీ నేతలు. చంద్రబాబు, లోకేశ్ కుటుంబాన్ని నోటికొచ్చినట్లు మాట్లాడిన వంశీని జగన్ వెనకేసుకురావడం..పోలీస్ అధికారులకు వార్నింగ్ ఇవ్వడం జగన్‌కే చెల్లిందంటున్నారు టీడీపీ నేతలు. వైసీపీ హయాంలో లాగా తాము అక్రమంగా నిర్బంధించి..టార్చర్ పెట్టడం లేదని..చట్టప్రకారమే అరెస్టులు, మిగతా ప్రాసెస్ అంతా జరిగిందని అంటున్నారుకూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వంశీ, కొడాలి నానిని అరెస్ట్ చేయాలంటూ..టీడీపీ అధిష్ఠానం మీద క్యాడర్ ప్రెజర్ ఉంది. ఈ క్రమంలోనే వల్లభనేని వంశీ అరెస్ట్ జరిగిపోయింది. ఇక నెక్స్ట్ కొడాలి నానినే అంటున్నారు. బయట జరుగుతున్న ప్రచారానికి, టీడీపీ నేతలు చెప్తున్న దానికి బలం చేకూర్చేలా జగన్ కూడా కామెంట్స్ చేశారు. చంద్రబాబు, లోకేశ్ కుటుంబాన్ని కొడాలి నాని నోటికొచ్చినట్లు తిట్టారని..వైజాగ్ లాంటి ప్లేస్‌లలో ఇప్పటికే ఆయనపై కేసులు నమోదయ్యాయిఇక టీడీపీ ఆఫీస్ మీద దాడి కేసులో దేవినేని అవినాశ్ కూడా అరెస్ట్ అవుతారన్న ప్రచారం జరుగుతోంది. ఇక పేర్నినాని బియ్యం స్కామ్ విషయంలో ఇప్పటికే అలిగేషన్స్ ఫేస్ చేస్తున్నారు. ఈ క్రమంలో ఎప్పుడు ఎవరి అరెస్ట్ చేస్తారోనన్న ఆందోళన అయితే వైసీపీలో కనిపిస్తోంది. పైకి మాత్రం నేతలంతా గంభీరంగా స్టేట్‌మెంట్లు ఇస్తున్నారు.వంశీని అరెస్ట్ చేస్తే ఏమైంది..తమను అరెస్ట్ చేస్తే ఏమవుతుందని..భయపడేదేలే అన్నట్లుగా చెప్పుకొస్తున్నారు. ఈ నేపథ్యంలో అరెస్టులపై ప్రభుత్వ పెద్దల అడుగులు ఎలా ఉండబోతున్నాయన్నదే చర్చనీయాంశంగా మారింది. ఇదే ఊపులో ఇంకా అరెస్టులు ఉంటాయా లేక..మూమెంట్ చూసి వంశీని అరెస్ట్ చేసినట్లు ఏ హడావుడి లేని టైమ్‌లో మిగతా వారిని కూడా లోపల ఏస్తారా అనేది ఉత్కంఠ రేపుతోంది. రాబోయే రోజుల్లో ఏం జరగబోతుందో చూడాలి మరి.

# పులివెందులలో కిక్కే వేరప్పా..

కడప, ఫిబ్రవరి 19

వైసీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి సీఎం జగన్ పై ధికారస్వరం వినిపించిన త్రిబుల్ ఆర్, రోజూ రచ్చబండ పేరిట జగన్ పై విమర్శలు గుప్పించేవారు. వైసీపీ పాలనలో నరసాపురం ఎంపీగా స్వంత జిల్లాలోకి అడుగుపెట్టలేని పరిస్థితి ఈయనది. కూటమి ప్రభుత్వం అధికారం చేజిక్కించుకోవడంలో త్రిబుల్ ఆర్ పాత్ర కూడా ఉందని చెప్పవచ్చు. ప్రతిరోజూ గంటపాటు జగన్ గురించి ఏదొక అంశం మీద మాట్లాడడం, సోషల్ మీడియాలో వైరల్ చేయడం.. ఇదే తంతుగా సాగించారు. ఆ తర్వాత ఎన్నికల సమయం వచ్చింది.. టీడీపీలో చేరారు త్రిబుల్ ఆర్. ఉండి ఎమ్మెల్యేగా పోటీ చేసి విజయాన్ని అందుకున్నారు. ఆ తర్వాత ఏకంగా డిప్యూటీ స్పీకర్ పదవిని దక్కించుకున్నారు.వైసీపీ అధికారాన్ని కోల్పోయినా త్రిబుల్ ఆర్ మాత్రం ఇంకా ఆ పార్టీని, జగన్ ను వెంటాడుతున్నారని చెప్పవచ్చు. త్రిబుల్ ఆర్ ను వైసీపీ ప్రభుత్వ హాయాంలో అరెస్ట్ చేసి, కస్టోడియల్ టార్చర్ చేశారన్న ఆరోపణల నేపథ్యంలో ప్రస్తుతం విచారణ సాగుతోంది. వదల బొమ్మాళీ.. వదల అనే రేంజ్ లో ఆ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న త్రిబుల్ ఆర్.. ఇప్పటికే పలువురిని జైలు దారి పట్టించారు. ఇలాంటి సమయంలో కుంభమేళాకు త్రిబుల్ ఆర్ వెళ్లారు. అక్కడికి పులివెందుల టీడీపీ ఇంచార్జ బీటెక్ రవితో కలిసి వెళ్ళిన త్రిబుల్ ఆర్ పూజలు నిర్వహించారు. ఆ తర్వాత త్రివేణి సంగమంలో పుణ్యస్నానం ఆచరించారు.కుంభమేళాకు వెళ్లిన త్రిబుల్ ఆర్.. అక్కడ కూడా జగన్ పేరును ఉచ్చరించారు. త్రివేణి సంగమంలో పుణ్యస్నానం ఆచరిస్తున్న సమయంలో బీటెక్ రవి దీపాలను నదిలోకి వదిలారు. అప్పుడే త్రిబుల్ ఆర్ గట్టిగా.. పులివెందులకు ఉప ఎన్నికలు రావాలి అంటూ అరిచారు. ఈ కామెంట్స్ పై స్పందించిన బీటెక్ రవి.. పులివెందులకు ఉప ఎన్నికలు వస్తే మీరే, ఇంచార్జ్ గా రావాలని కోరారు. అప్పుడు ఔను నేనే వస్తాను. పులివెందులకు ఉపఎన్నికలు వస్తాయి అంటూ జోస్యం చెప్పారు. ఇటీవల త్రిబుల్ ఆర్ పలుమార్లు.. జగన్ అసెంబ్లీకి రాకుంటే పులివెందులకు బై ఎలక్షన్స్ ఖాయం అంటూ ప్రకటించారు. ఆ కామెంట్స్ వైరల్ గా మారిన విషయం తెలిసిందే. తాజాగా కుంభమేళాకు వెళ్లిన త్రిబుల్ ఆర్.. త్రివేణి సంగమంలో నిలబడి పులివెందులకు ఉపఎన్నికలు రావాలంటూ చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాను ఊపేస్తోంది.కుంభమేళాకు వెళ్లినా జగన్ ను వీడని నీడను నేనే అనే రేంజ్ లో త్రిబుల్ ఆర్ మాత్రం ఒక పట్టాన వదిలేలా లేరని నెటిజన్స్ ఆ వీడియోకు కామెంట్స్ చేస్తున్నారు. మొత్తం మీద పులివెందుల ఇంచార్జ్ గా త్రిబుల్ ఆర్ వెళ్లారంటే, ఆ కిక్కే వేరప్పా అంటూ, మరికొందరు నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. జగన్ అసెంబ్లీకి రాకుంటే అదే ఖాయమని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

# మన్యం జిల్లాలో పాలకొండకు రానున్న మాజీ సీఎం జగన్

పాలకొండ : ఫిబ్రవరి 19

ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా పర్యటనకు వైసీపీ అధినేత జగన్ రానున్నారు. ఇటీవల శ్రీకాకుళం జడ్పీ మాజీ ఛైర్మన్

పాలవలస రాజశేఖరం చనిపోయారు. ఆయన కుటుంబాన్ని పరామర్శించడానికి జగన్ పాలకొండకు గురువారం రానున్నారు. ఈ మేరకు పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా జగన్ పర్యటన విజయవంతం చేయాలని వైసీపీ కార్యకర్తలను, అభిమానులకు ఆమె కోరారు.

# జీజీహెచ్ లో మంత్రి సత్యకుమార్ తనిఖీలు

విజయవాడ ఫిబ్రవరి 19

విజయవాడ జిజిహెచ్ లో ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అకస్మిక తనిఖీ లు చేసారు. ఎమెర్జెన్సీ విభాగం తో పాటు ఆర్థో , ఇఎన్ టి విభాగాల్ని సందర్శించారు. రోగులతో నేరుగా మాట్లాడి, డాక్టర్లు సరిగా ట్రీట్మెంట్ చేస్తున్నారా అని ఆరా తీసారు. డాక్టర్లు చూడడానికి ఎంత సమయం తీసుకున్నారని రోగుల్ని అడిగి తెలుసుకున్నారు. ఫార్మసీ కౌంటర్ లో క్యూలు ఎందుకు ఎక్కువగా ఉన్నాయని ఆరా తీసారు. గ్యాస్ కు సంబంధించిన పేంటాప్ మాత్రలు లేవని రోగులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. రోగులకిస్తున్న భోజనాల్ని రుచి చూసి నాణ్యతను తెలుసుకున్నారు మంత్రి. అనాథరైజ్డ్ గా హాజరుకాని డాక్టర్లకు నోటీసులు జారీ చేయాలని సూపరింటెండెంట్ ను ఆదేశించారు.

# బద్వేల్ లో చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

బద్వేలు

మరాఠా యోధుడు చత్రపతి శివాజీ 395 జయంతి వేడుకలు బద్వేల్ పట్టణంలోని ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి సంఘ అసోసియేట్ అధ్యక్షులు గంజిగుంట పుల్లయ్య ప్రధాన కార్యదర్శి కత్తి బ్రహ్మయ్య ఆర్గనైజింగ్ కార్యదర్శి ముండ్లపాటి పిచ్చయ్య మాట్లాడుతూ చత్రపతి శివాజీ భవానీ దేవి భక్తుడని శివాజీ తన సామ్రాజ్యంలో అన్ని మతాలను సమానంగా చూసేవాడని కేవలం గుళ్ళు మాత్రమే కాకుండా ఎన్నో మసీదులు కట్టించాడని శివాజీ సైన్యములో 300 ముస్లింలు ఉన్నారని ఇందులో ముస్లింలకు ఉన్నత పదవులు నిర్వహించారని హైదరా ఆయుధాలను ఇవ్వగానికి ఇబ్రహీంఖాన్ నావికాతలానికి ముందు గుండు విభాగానికి అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహించారని మొగల్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన చత్రపతి శివాజీ అని అన్నారు 1630 సంవత్సరం ఫిబ్రవరి 19 తేదీన జన్మించాడని ఆయన సేవలో దేశానికి ఎంతో ఉపయోగపడ్డాయి అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సి వి ప్రసాద్ కార్యవర్గ సభ్యులు సుబ్బరాయుడు శ్రీరాములు నారాయణరెడ్డి శ్రీనివాసులు రెడ్డి వెంకటేశ్వర్లు ఇస్మాయిల్ ఒక రామయ్య తదితరులు పాల్గొన్నారు

# రాజన్న సిరిసిల్ల జిల్లాలో కేటీఆర్ టీ స్టాల్ గొడవ..

సిరిసిల్లా సిరిసిల్లలో కేటీఆర్ టీ స్టాల్ వివాదాస్పదంగా మారింది. అధికారులకు టిఆర్ఎస్ శ్రేణుల మధ్య ఆందోళనకు దారి తీసింది. సిరిసిల్ల బతుకమ్మ ఘాట్ వద్ద కేటిఆర్ ఫోటో మరియు పేరుతో ఏర్పాటు చేసిన కేటిఆర్ టీ స్టాల్ కు ట్రేడ్ లైసెన్స్ లేదని గుర్తించిన అధికారులు బంద్ చేయించారు. బతుకమ్మ ఘాటును సందర్శించిన కలెక్టర్ కేటీఆర్ టీ స్టాల్ కు ట్రేడ్ లైసెన్స్ ఉందా అని ఆరా తీశారు. ట్రేడ్ లైసెన్స్ లేకుంటే మూసివేయాలని మునిసిపల్ అధికారులను ఆదేశించారు. వెంటనే మున్సిపల్ అధికారులు టీ స్టాల్ ను బంద్ చేయించారు. దీంతో చిరు వ్యాపారి అయిన టీ స్టాల్ నిర్వాహకుడు శ్రీనివాస్ కేటీఆర్ ఆవేదనతో ఆందోళన వ్యక్తం చేశారు.

# మమతా వర్సెస్ పవన్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19 (న్యూస్ పల్స్)



మహా కుంభమేళాను మృత్యు కుంభమేళాగా యూపీ ప్రభుత్వం మార్చిందని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ,యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ పై ఫైర్ అయ్యారు. అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడిన మమత యూపీ ప్రభుత్వం కుంభమేళా నిర్వహించడంలో విఫలమైందని విమర్శించారు. జనవరి 29వ తేదీన ప్రయోగరాజ్‌లో జరిగిన తొక్కిసలాటలో 30 మంది భక్తులు మృతి చెందారు. 60 మంది గాయపడ్డారు. గత శనివారం న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో కుంభమేళాకు వెళ్లే రైలు ఎక్కే క్రమంలో జరిగిన తొక్కిసలాటలో మరో 18 మంది మృత్యువాత పడ్డారు.కుంభమేళా అసెంబ్లీ వేదికగా పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ స్పందించారు. మహా కుంభమేళాను, యోగీ ఆధిత్యనాథ్ ప్రభుత్వం మృత్యుకుంభంగా మార్చి వేసిందని ఆరోపించారు. మృతుల సంఖ్యను తక్కువగా చూపించే ప్రయత్నం యూపీప్రభుత్వం చేస్తోందని విమర్శించారు. ప్రజలు, మీడియా చేసే విమర్శలు నుంచి తప్పించుకునేందుకు వందల మృత దేహాలను దాచి పెట్టారని ఆరోపించారు. మహా కుంభమేళాను తాను కూడా గౌరవిస్తానని, గంగా మాత అంటే ఎంతో గౌరవమని చెప్పుకొచ్చారు మమతా బెనర్జీ. అయితే యూపీ ప్రభుత్వం చేసిన ఏర్పాట్లను తీవ్రంగా తప్పుబట్టారు. యోగి సర్కార్ సరైన ఏర్పాట్లు చేయలేదని, చేసి ఉంటే ఈ పరిస్థితి ఏర్పడేది కాదని మమత అభిప్రాయపడ్డారు. మహా కుంభమేళాలో వీఐపీ సంస్కృతి నడిచిందని, ధనికుల కోసం లక్ష డేరాలు, చక్కటి ఏర్పాట్లు చేశారన్నారు. అదే రీతిలో పేదలకు ఎందుకు ఏర్పాట్లు చేయలేదని యోగీ సర్కార్‌ను నిలదీశారు. పేద ప్రజలకు అవరమైన కనీస ఏర్పాట్లను యూపీ ప్రభుత్వం చేయలేదని, ఈ మహా కుంభమేళాను నిర్వహించడంలో ఎలాంటి ప్రణాళిక లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.మమత బెనర్జీ చేసిన కామెంట్స్‌పై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ స్పందించారు. సనాతన ధర్మంపై కామెంట్స్ చేయడం నాయకులకు చాలా ఈజీ అయిపోయిందని మండిపడ్డారు. కోట్ల మంది విశ్వాసాలను దెబ్బతిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కోట్ల మంది ఒక చోటకు చేరినప్పుడు చాలా సవాళు ఎదుర్కోవాల్సి ఉంటుందని అన్నారు. జరిగిన దుర్ఘటనలకు విచారం వ్యక్తం చేయాల్సిందే కానీ విమర్శలు సరికాదని సూచించారు.రికార్డు స్థాయిలో కుంభమేళాకు భక్తులు - యూపీ ప్రభుత్వం37 రోజుల్లో 55 కోట్ల మంది మహా కుంభమేళాకు వచ్చారని యూపీ ప్రభుత్వం ప్రకటించింది. ఇది రికార్డుగా యోగీ సర్కార్ పేర్కొంది. గంగ, యుమున, సరస్వతి నదుల సంగం ప్రయాగ్ రాజ్‌లో ఫిబ్రవరి 14 నాటికి 50 కోట్ల మంది పవిత్ర స్నానాలు ఆచరించారని వెల్లడించింది. ఈ నాలుగు రోజుల్లోనే మరో 5 కోట్ల మంది మహా కుంభమేళాకు వచ్చినట్లు ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం తెలిపింది.

# భయమా - వ్యూహమా.. కారణాలేంటి.

హైదరాబాద్, ఫిబ్రవరి 19,

రెండు దశాబ్ధాలుగా తెలంగాణలో రాజకీయాలను శాసించిన పార్టీ బీఆర్ఎస్. ఆ పార్టీ అధినేత కేసీఆర్. గత ఎన్నికల ఫలితాల నుంచి మౌన వ్రతంలో ఉన్నారు కేసీఆర్. ఫిబ్రవరి, మార్చి నెలలో పెద్ద ఎత్తన కార్యక్రమాలు, బహిరంగ సభలతో కేసీఆర్ తన పాత రాజకీయాలను గుర్తు చేస్తారని గులాబీ నేతలు చెబుతున్నారు. అయితే సాధారణ ఎన్నికల తర్వాత తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గం, వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గాలకు ఎన్నికైన ఎమ్మెల్సీల పదవీ కాలం ఈ ఏడాది మార్చి 29తో ముగియనుంది. ఈ మూడు స్థానాలకు ఎమ్మెల్సీ ఎన్నికలు ఈ నెల 27వ తేదీన జరగనున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు ప్రచారంలో దూసుకువెళ్తున్నారు. నల్గొండ- ఖమ్మం- వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి నరోత్తం రెడ్డి, కరీంనగర్ - మెదక్ - నిజామాబాద్- ఆదిలాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి మల్కా కొమరయ్య, పట్టభద్రుల నియోజకవర్గానికి సి. అంజిరెడ్డిని బీజేపీ నిలబెట్టింది. కాంగ్రెస్ నుంచి కరీంనగర్- మెదక్- నిజామాబాద్-ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా వి. నరేందర్ రెడ్డిని నిలబెట్టింది. వరంగల్-ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి ఎవర్నీ కాంగ్రెస్ బలపరచలేదు. బీఆర్ఎస్ మాత్రం మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించలేదు. దీంతో రెండు జాతీయ పార్టీల నాయకులు- కార్యకర్తలు కోలహాలంగా ప్రచారం చేస్తుంటే బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు నిరుత్సాహంలో ఉన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటిస్తే ఓడిపోతామన్న భయంతో ప్రకటించ లేదా లేక ఇప్పుడు ఓడిపోతే ఆ ఓటమి ప్రభావం వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలపై పడుతుందన్న అనే ఆలోచన అనే చర్చ జరుగుతోంది. అయితే రెండు జాతీయ పార్టీలు కాంగ్రెస్, బీజేపీ మాత్రం పోటీ చేయకపోవడం పట్ల గులాబీ పార్టీని ఎద్దేవా చేస్తున్నాయి. దీంతో గులాబీ కార్యకర్తలు డీలా పడుతున్నారు.

మొదటి కారణం - ఓటర్లైన నిరుద్యోగులు - పట్టభద్రుల నియోజకవర్గంలో కీలమైన ఓటర్లు నిరుద్యోగులు. చదువుకుని నిరుద్యోగంతో ఉన్న వారు ఇంకా తమపై కోపంతో ఉన్నారా అన్న ఆలోచనలో బీఆర్ఎస్ అధినేత ఉన్నట్లు తెలుస్తోంది. గత ప్రభుత్వంలో తాము నిరుద్యోగుల విషయంలో ఏం చేయలేదన్న ఆలోచనతో తమకు వారు ఓటు వేయలేదన్న విశ్లేషణలో కారు పార్టీ ఉంది. ఇప్పటికిప్పుడే వారికి తమపై కోపం పోయే అవకాశం లేదని ఆ పార్టీ అధినాయకత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఒక వేళ అభ్యర్థిని ప్రకటించి ఓడిపోతే ఆ ప్రభావం పార్టీపై మరోసారి పడే అవకాశం ఉంటుంది. దీన్ని కాంగ్రెస్, బీజేపీ ఉపయోగించుకొని బీఆర్ఎస్‌ను ప్రజలు తిరస్కరించారన్న ప్రచారం చేసే అవకాశం ఉంది. అలాంటి ఛాన్స్ రెండు పార్టీలకు ఇచ్చినట్లు అవుతుందన్న భావన ఆ పార్టీలో వ్యక్తం అవుతుంది. ఇది క్యాడర్‌ను నిరుత్సాహానికి గురి చేయడమే కాకుండా, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలపైన ప్రభావం చూపెడుతుందేమో అన్న ఆలోచనతోనే కేసీఆర్ ఈ ఎన్నికలకు దూరంగా ఉన్నట్లు తెలుస్తోంది.

రెండో కారణం. ఉపాధ్యాయులు - తమ హయాంలో ప్రమోషన్లు, బదిలీలు, ఇంక్రిమెంట్ల విషయంలో ఉపాధ్యాయులు కొంత ఆగ్రహంతో ఉన్నట్లు బీఆర్ఎస్ నేతలు చెబుతున్నారు. ఉపాధ్యాయ ఎన్నికలు పార్టీ జెండా, ఎజెండా మీద జరగేవి కావు కాబట్టి ఈ ఎన్నికల్లో పాల్గొనకపోవడం, ఏ ఉపాధ్యాయ అభ్యర్థికి మద్ధతు ప్రకటించకపోవడం మేలన్న ఆలోచనలో బీఆర్ఎస్ అధినాయకుడు కేసీఆర్ ఉన్నట్లు పార్టీ ముఖ్య నేతలు చెబుతున్నారు. మూడో కారణం - ఈ ఎన్నికల్లో పాల్గొనే ఓటర్ల సంఖ్య- ఈ ఎన్నికల్లో కేవలం పట్టభద్రులు, ఉపాధ్యాయులు మాత్రమే పాల్గొంటారు. వీరి ఎన్నిక ప్రభావం పరిమితం. గెలిచినా, ఓడినా అది ప్రజాభిప్రాయంగా స్వీకరించలేని పరిస్థితి రాజకీయ పార్టీలది. సాధారణ ఎన్నికల్లోను, స్థానిక ఎన్నికల్లో పెద్ద ఎత్తున ఓటర్లు పాల్గొంటారు. ఆ అభిప్రాయమే ప్రజాభిప్రాయంగా కేసీఆర్ భావిస్తున్నారని, గ్రౌండ్ లెవల్‌లో ప్రభుత్వంపై ప్రజలు ఏ ఆలోచనతో ఉన్నారో స్పష్టంగా తెలిసేది స్థానిక సంస్థల ఎన్నికల్లోనే. ఆ దిశగా క్యాడర్ ముందుకు సాగాలని అంతర్గతంగా సూచించినట్లు గులాబీ నేతలు చెబుతున్నారు. మూడు కారణాల వల్లే ఈ ఎన్నికలకు బీఆర్ఎస్ ప్రాధాన్యం ఇవ్వడం లేదని తెలుస్తోంది. అయితే పార్టీలో ఆశావాహుల్లోను, క్యాడర్‌లోను కొంత నిస్తేజం అలుముకుంది. పార్టీలో రాజకీయంగా ఎదిగే అవకాశం కోల్పోతున్నామని ఎన్నికల్లో నిలబడాలన్న కోరికతో ఉన్న నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. 25 ఏళ్ల పాటు పలు ఎన్నికల్లో పాల్గొని, పదేళ్లు అధికారంలో ఉండి ఇప్పుడుఈ ఎన్నికల్లో ఓటమి భయంతో ఉండటం ఏంటని నేతలు ప్రశ్నిస్తున్నారు. ఇక ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ క్యాడర్ జోష్‌తో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుంటే, తాము రోడ్లపైకి వచ్చి ఓ గులాబీ జెండా పట్టుకోలేని పరిస్థితి ఏర్పడిందని క్యాడర్ నిరాశ వ్యక్తం చేస్తోంది. కారణాలు ఏవైనా, వ్యూహం ఏదైనా రాజకీయ పార్టీ పరీక్ష ఎదుర్కోనేది ఎన్నికల్లోనే. అలాంటి ఎన్నికలకు దూరంగా ఉండటం మాత్రం ఆసక్తికరం.

# టెన్త్ విద్యార్థిని ఆత్మహత్య

విశాఖపట్నం:అక్కయ్యపాలెం ఎన్జీజీఓఎస్ కాలనీలో విష్ణు విల్లా అపార్ట్‌మెంట్‌లో నివసిస్తున్న టెన్త్ క్లాస్ విద్యార్థిని కే. సాస అనుమానాస్పద పరిస్థితుల్లో ఆత్మహత్యకు పాల్పడింది. సీతమ్మధారలోని ప్రెసిడెన్షియల్ స్కూల్‌లో చదువుతున్న ఈ బాలిక ఏమి జరిగిందనేది స్పష్టంగా తెలియరాలేదు. కుటుంబ సభ్యులు గమనించి హాస్పిటల్‌కు తరలించేందుకు ప్రయత్నించినా, మార్గమధ్యంలోనే మృతి చెందింది.సమాచారం అందుకున్న నాలుగో పట్టణ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. బాలిక ఆత్మహత్యకు గల కారణాలపై అధికారులు విచారణ కొనసాగిస్తున్నారు.

# సైబర్ మోసాలకు చెక్...

ముంబై, ఫిబ్రవరి 19, (న్యూస్ పల్స్)

సైబర్ నేరాల కట్టడి ఇప్పుడో సవాల్‌గా మారింది. అమాయకులను మోసం చేసేందుకు.. ప్రతీ సందర్భాన్ని అనుకూలంగా మార్చుకుంటున్నారు సైబర్ నేరగాళ్లు. నేడు సామాన్యులకు అతిపెద్ద సమస్య ఆన్‌లైన్ స్కామ్, సైబర్ మోసం. తమ సౌలభ్యం కోసం ప్రతి చెల్లింపు, ప్రయాణ టికెట్ బుకింగ్ నుంచి ప్రతిదీ ఆన్‌లైన్‌లోకి వచ్చింది. క్రమంగా మోసాలకు కొత్త డిజిటల్ పద్ధతులు కనిపెడుతూనే ఉన్నారు. టెలిమార్కెటర్ల ముసుగులో అనేక మోసాలు జరిగాయి. నేటికీ స్కామర్లు ఈ పద్ధతిని ఎక్కువగా అమలు చేస్తూ మోసాలకు పాల్పడుతున్నారు. కానీ ఇప్పుడు స్కామర్లకు చెక్ పెట్టేందుకు ట్రాయ్ సిద్ధమవుతోంది. సామాన్యులను కాపాడటానికి, స్పామ్ కాల్స్, మెసేజ్‌లను నియంత్రించడానికి ట్రాయ్ కొత్త ప్రణాళికను సిద్ధం చేసింది.టెలికాం రంగాన్ని నియంత్రించే ట్రాయ్, ఇప్పుడు స్కామ్ సంఘటనలను ఆపడానికి స్పామ్ కాల్స్, సందేశాలను అరికట్టడానికి సిద్ధమైంది. టెలి మార్కెటింగ్ కంపెనీలు కూడా దీని పరిధిలోకి తీసుకువచ్చేందుకుంది ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా త్వరలో ఒక సంప్రదింపు పత్రాన్ని తీసుకురానుంది. ఇది టెలి మార్కెటర్లను నియంత్రించడానికి ఒక చట్రం కావచ్చు. స్కామర్లు స్కామ్ చేయడానికి సాధారణంగా అత్యంత ప్రజాదరణ పొందిన పద్ధతి అయిన టెలిమార్కెటింగ్ కాల్స్, ాటూ లను పర్యవేక్షించడానికి నిబంధనలు ఉండవచ్చు. స్పామ్ కాల్స్, సందేశాలను నియంత్రించడానికి ఇప్పటికే ఉన్న నియమాలు ఇంకా వాటి ప్రభావాన్ని చూపించడం లేదు. ఈ నేపథ్యంలో కొత్త రూల్స్ తీసుకువచ్చేందుకు సిద్ధమవుతోంది.మరోవైపు, ట్రాయ్ ప్రణాళికను టెలికాం కంపెనీలు చాలా విమర్శిస్తున్నాయి. స్పామ్‌ను నియంత్రించడానికి ప్రస్తుతం రూపొందించిన నియమాలు ప్లేయర్‌లు, టెలి మార్కెటర్‌ల వంటి ప్రధాన వాటాదారులను మినహాయించాయని రిలయన్స్ జియో,



భారతీ ఎయిర్‌టెల్ మరియు వొడాఫోన్ ఐడియా వంటి కంపెనీలు చెబుతున్నాయి. అదే సమయంలో, దీనిపై కొత్త నిబంధనలు ఎప్పుడు తీసుకువస్తావో, అప్పుడు అన్ని పార్టీల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటామని ట్రాయ్ తెలిపింది. వారి ఆందోళనలను తొలగించడానికి కృషి చేస్తామని ట్రాయ్ చెబుతోంది.టెలికాం కంపెనీల అతిపెద్ద ఆందోళన ఏమిటంటే వారు టెలి మార్కెటింగ్, ాు ప్లాట్‌ఫామ్‌లకు మౌలిక సదుపాయాల ప్రదాత మాత్రమే. కానీ స్పామ్‌ను ఆపడానికి, అదనపు నియమాలు, నిబంధనలు, నిర్వహణ ఖర్చులను వాటిపై విధించడం జరుగుతుంది. ఇదిలావుంటే, భారతదేశంలో ప్రతిరోజూ 1.5 నుండి 1.7 బిలియన్ల వాణిజ్య సందేశాలు పంపడం జరుగుతుంది. ఈ విధంగా, ప్రతి నెలా దేశంలోని అన్ని టెలికాం వినియోగదారులకు మొత్తం 55 బిలియన్ వాణిజ్య సందేశాలు పంపడం జరుగుతుంది. అటువంటి పరిస్థితిలో, వీటిలో స్పామ్‌ను గుర్తించడం సంక్లిష్టమైన, ఖరీదైన పని. ఈ నేపథ్యంలో ఆందోళన వ్యక్తమవుతోంది. చూడాలి మరీ ట్రాయ్ తీసుకువచ్చే కొత్త నిబంధనలు ఏమేరకు సామాన్యులకు సైబర్ క్రైమ్ నుంచి రక్షణగా ఉంటాయో..!

# రీ సర్వే రాజకీయం...

హైదరాబాద్, ఫిబ్రవరి 19, (తెలంగాణలో కులగణన తప్పుల తడక అంటూ విపక్షాలు, బీసీ , ఎస్సీ ఎస్టీ సంఘాల నుంచి విమర్శలు రావడంతో కాంగ్రెస్ ప్రభుత్వం రీ సర్వే చేపట్టింది. తొలిరోజు రీసర్వేకు మంచి స్పందన వచ్చిందన్నారు అధికారులు. ఈనెల 28వరకు రీసర్వే కొనసాగుతుందని.. కులగణనలో వివరాలు నమోదు చేసుకోనివారంతా ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. రెండోసారి సర్వేకోసం మూడంచెల విధానాన్ని అమలు చేస్తున్నారు అధికారులు. ఆన్ లైన్ తో పాటు ఆఫ్ లైన్ లోనూ వివరాలు సేకరిస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేశారు. ఈ టోల్ ఫ్రీ నెంబర్ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పని చేస్తుంది తెలిపారు. ఫోన్ చేసిన వారి ఇళ్లకి వెళ్లి ఎన్యుమరేటర్లు వివరాలు నమోదు చేసుకుంటున్నారు. తొలి దశ కులగణనలో పాల్గొననివారు తమ ఆధార్, మొబైల్ నంబర్, అడ్రస్, పోస్టల్ పిన్‌కోడ్ లాంటి వివరాలను కాల్ సెంటర్‌కు అందజేస్తున్నారు. మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సెంటర్స్‌లో వివరాలు నమోదు చేసుకుంటున్నారు. ఆ డీటెయిల్స్ ఆధారంగా సర్వే అధికారులే వారి ఇళ్లకు వెళ్లి వివరాలను సేకరిస్తున్నారు.కులగణనపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఏకంగా బీసీ కమిషన్ రంగంలోకి దిగింది. ఛైర్మన్ నిరంజన్ సహా బీసీ కమిషన్ సభ్యులు.. రాపోలు జయప్రకాశ్, సురేందర్ కూడా హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. బీసీ కమిషన్ ఛైర్మన్ చాంద్రాయణగుట్ట కుమ్మరివాడి బస్తీలో తిరిగారు. గతంలో సర్వేలో పాల్గొనని వారి ఇంటికెళ్లి.. కులగణనలో తమ పేర్లు నమోదు చేయించుకోవాలని అవగాహన కల్పించారు.గతంలో నిర్వహించిన సర్వేలో మొత్తం కోటి 15లక్షల కుటుంబాలకు గాను కోటి 12 లక్షల కుటుంబాలు సర్వేలో పాల్గొన్నాయి కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్ఈలో వెల్లడించింది. కులగణనలో పాల్గనని 3లక్షల 56వేల మంది కోసం రెండోసారి సర్వేకు అవకాశం కల్పించింది.

కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు..

రేవంత్ రెడ్డి ప్రధాని మోదీ కులంపై చేసిన వ్యాఖ్యలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన కామెంట్స్ చేశారు. రాహుల్ గాంధీ కులము, మతము జాతి లేనివారంటూ



వ్యాఖ్యానించారు. రాహుల్ తల్లి సోనియాగాంధీ క్రిస్టియన్ అని, రాహుల్ గాంధీ తాత ఫిరోజ్‌ఖాన్ గాంధీ.. రాజీవ్ గాంధీ తండ్రి ముస్లిం అయితే రాహుల్ గాంధీ కూడా ముస్లిం అవుతారన్నారు. కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి కామెంట్లకు సంజయ్ కౌంటర్ ఇస్తూ.. తెలంగాణ రాష్ట్రంలో కులం, మతం మీద చర్చ జరుగుతుండటం దురదృష్టకరమన్నారు. 1994లో మోదీ కులాన్ని బీసీగా మార్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. తండ్రి కులమే కొడుకుకు వస్తుందంటున్న కాంగ్రెస్ వాళ్లు సమాధానం చెప్పాలని.. నరేంద్ర మోదీ పక్కా ఇండియన్ అంటూ పేర్కొన్నారు. 10 శాతం ముస్లింలను బీసీలుగా మార్చారు. బీసీలకు ఇచ్చేది 32 శాతమే. 42 శాతం ఎలా అవుతుందన్నారు. లవ్ జిహాదీ, మత మార్పిడిలకు వ్యతిరేకంగా మహారాష్ట్ర తరహాలో తెలంగాణలోనూ చట్టం రావాలన్నారు. హిందూ బీసీలకు 42శాతం ఇస్తే కేంద్రం సహకరిస్తుందంటూ బండి సంజయ్ పేర్కొన్నారు.బీసీలకు రిజర్వేషన్ కల్పించాలన్న చిత్తశుద్ధి కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదన్నారు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి. కాంగ్రెస్ చేసిన కులగణనను ఒక్క కులసంఘం కూడా ఆమోదించలేదని విమర్శించారు..కాంగ్రెస్ ప్రభుత్వం రెండోసారి కులగణన కూడా చిత్తశుద్ధితో చేయడం లేదంటున్నారు బీఆర్ఎస్ నేతలు. బీసీలకు న్యాయం చేయాలన్న ఉద్దేశం ప్రభుత్వానికి కనిపించడం లేదని ఆరోపించారు..ఇక ఈ రీ సర్వేతోనైనా కులాల లెక్క తేలుతుందా? స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పిస్తారా అని కులసంఘాలు ప్రశ్నిస్తున్నాయి.

# తండేల్ లో కలెక్షన్ల జాతర

హైదరాబాద్, ఫిబ్రవరి 19, (న్యూస్ పల్స్)

రియల్ స్టోరీ ఆధారంగా తెరకెక్కిన 'తండేల్ ' మూవీకి ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ దేవిశ్రీ ప్రసాద్ మ్యూజిక్ అందించాడు. ప్రేమ కోసం బ్రతికే జంట లవ్ స్టోరీతో పాటుగా దేశభక్తి ని కూడా యాడ్ చేశారు. మ్యూజిక్ డైరెక్టర్ దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్, ప్రొడక్షన్ వ్యాల్యూస్ సినిమాకు హైలెట్ అయ్యాయి.. సినిమా బ్లాక్ బాస్టర్ హిట్ అయ్యింది. ఇక కలెక్షన్స్ కు భారీగా వసూల్ చేసింది. ఈ మూవీ తొలి రోజు నుంచి 11 రోజుల వరకు బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామీ సృష్టిస్తుంది.. థియేటర్లలోకి వచ్చిన 5 రోజులకే 100 కోట్ల క్లబ్ లోకి చేరడం మామూలు విషయం కాదు.. ఇక ఆరు రోజులకు ఎన్ని కోట్ల గ్రాస్ ను వసూల్ చేసిందో ఒకసారి చూద్దాం..శ్రీకాకుళం జిల్లా సముద్ర తీర ప్రాంతాల్లో నివసించే జాలర్ల పరిస్థితి ఎలా ఉంటుంది అనేది ఈ స్టోరీగా తీసుకున్నారు. ముఖ్యంగా శ్రీకాకుళం జిల్లాలో జరుగుతున్న కొన్ని పరిణామాలతో కూడిన స్టోరీ లైన్‌ఆధారంగా తెరకెక్కిన తండేల్ సినిమాను దాదాపు రూ. 75 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కించారు. చందూ మొండేటి, నాగ చైతన్య కాంబో రావడంతో మూవీపై భారీ అంచనాలు నెలకున్నాయి.. ఈ మూవీ ప్రీరిలీజ్ బిజినెస్ కూడా ఎక్కువగానే జరిగింది. తండేల్ సినిమా వరల్డ్ వైడ్ రూ.52 కోట్ల ప్రీ రిలీజ్ బిజినెస్ చేసిందని సమాచారం. ఈ మూవీ బ్రేక్ ఈవెన్ టార్గెట్‌ను 105 కోట్ల గ్రాస్ కలెక్షన్లు, 54 కోట్ల షేర్ వసూలు చేయాల్సి ఉంటుంది అని ట్రేడ్ వర్గాలు పేర్కొన్నాయి.. షో పడినప్పటి నుంచి ఐదు రోజుల వరకు 70 కోట్లకు పైగానే వసూల్ చేసింది. ఇక పదకొండు రోజులకు గాను 125 కోట్లకు పైగా వసూల్ చేసిందని మేకర్స్ పోస్టర్ ద్వారా అనౌన్స్ చేశారు. మరి ఈ మూవీ ఆరు రోజులకు గాను ఎన్ని కోట్ల కలెక్షన్లను అందుకుందో ఒకసారి చూద్దాం..తండేల్ మూవీ 11 రోజుల కలెక్షన్ల వివరాల్లోకెళ్తే.. ఈ సినిమా ఫస్ట్ డే పాజిటివ్ టాక్ సొంతం చేసుకోవడంతో కాసుల వర్షం కురుస్తుంది. బాక్సాఫీస్ దగ్గర సాలిడ్ వసూళ్లు రాబట్టింది. ఇలా తండేల్ తొలి రోజు ప్రపంచ వ్యాప్తంగా రూ.21.27 కోట్ల గ్రాస్ చేసి, హీరో నాగ చైతన్య కెరీర్‌లో తొలి రోజు అత్యధిక వసూలు రాబట్టిన మూవీగా నిలించింది.. అదే జోరు రెండో రోజు కూడా కొనసాగింది. రూ.20 కోట్ల గ్రాస్ వసూలు చేసింది. ఇక మూడో రోజు రూ. 22 కోట్లు. ఇక నాలుగవ రోజు రూ. 10 కోట్లకు పైగా వసూల్ చేసింది. ఐదో రోజు కలెక్షన్స్ చూస్తే తెలుగు రాష్ట్రాలు, కన్నడలో కలిపి రూ. 5 కోట్లు, ఓవర్సీస్‌తో కలిపి తండేల్ మూవీ 5 డే రూ. 6.5 కోట్ల గ్రాస్ వసూళ్లను నమోదు చేసే అవకాశముందని ట్రేడ్ వర్గాలు వెల్లడించాయి. అంటే 80 కోట్లకు పైగా వసూల్ చేసిందనేకొనసాగజులకు 100 కోట్ల కు పైగా వసూల్ చేసిందని వార్తలు ఇండస్ట్రీలో వినిపిస్తున్నాయి. కేవలం ఐదు రోజుల్లో బాక్సాఫీస్ రికార్డులు బ్రేక్ చేసేలా కలెక్షన్స్ రావడంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుషి అవుతున్నారు.. 10 రోజులకు వందకోట్లను క్రాస్ చేసింది. అలాగే 11 రోజులకు 125 కోట్లు వసూల్ చేసిందని తెలుస్తుంది. ప్రస్తుతం థియేటర్లలో పెద్దగా చెప్పుకొదగ్గ సినిమాలు లేవు. కలెక్షన్స్ పెరిగే అవకాశాలు ఉన్నాయని ఇండస్ట్రీలో టాక్.

======================చీచీ

# విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి

మేడ్చల్

మేడ్చల్ జిల్లా బోడుప్పల్ కేశవనగర్ కాలనీలో శ్రీ అన్నపూర్ణ దేవి సహిత విశ్వనాథస్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వజ్రష్ యాదవ్, బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ కాశీ విశ్వనాథ ఆలయాలు తక్కువ సంఖ్యలో ఉంటాయి, బొడుప్పల్ లో ఈ ఆలయ నిర్మాణానికి ముందుకు వచ్చిన దాతలందరికి స్వామి వారి ఆశీస్సులు ఉండాలి. ఎన్నో ఏండ్లుగా పూర్తి కానీ ఘట్కేసార్ ఫ్లై ఓవర్ పనులు ప్రారంభం అయ్యాయి. పదేండ్లుగా పూర్తికాని సొంత ఇల్లు కలను మా హయంలో పూర్తి చేస్తున్నాము. కాశీ విశ్వనాథుని ఆశీస్సులు ప్రజలపై,రాష్ట్ర ముఖ్యమంత్రి,మంత్రి వర్గం పై ఉండాలని ప్రార్థిస్తున్నానని అన్నారు.

# మంత్రి లోకేష్ కు ఘన స్వాగతం

రేణిగుంట ఫిబ్రవరి 19,

విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ బుధవారం ఉదయం రేణిగుంట ఎయిర్ పోర్టుకు చేరుకున్నారు. అయనకు టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. తిరుపతి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో క్లస్టర్, యూనిట్, బూత్ ఇంఛార్జ్ లతో అయన భేటీ అయ్యారు. తరువాత అనంతరం బాబు ష్యూరిటీ-భవిష్యత్ కు గ్యారెంటీ, మన టీడీపీ యాప్, సభ్యత్వ నమోదులో ఉత్తమ పనితీరు కనబరిచిన కార్యకర్తలతో సమావేశం అయ్యారు.

# నగదు వసూళ్లపై విచారణ చేసిన ఫారెస్ట్ అధికారులు

ఉంగుటూరు ఫిబ్రవరి 19

కొల్లేరు అభయారణ్యం పరిధిలోని జిరాయితీ భూములను ఆక్వా సాగు చేసుకునేందుకు రైతుల నుంచి స్పెషల్ ఎఫ్ఎస్ వో ఎన్. శ్రీనివాస్ బాబు నగదు వసూలు చేసినట్లు వచ్చిన ఆరోపణలపై విచారణ అధికారిణి మోహిని విజయలక్ష్మి నిడమర్రు పంచాయతీ కార్యాలయంలో మంగళవారం విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ అధికారులు. బాధిత రైతు పోలయ్య నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తన వద్ద శ్రీనివాస్ బాబు రూ.40 వేలు లంచం తీసుకున్నారని, అందుకు ఆధారాలు కూడా ఉన్నాయని పోలయ్య తెలిపారు. దీనిపై విచారణ అధికారిణి స్పందిస్తూ.. లంచంగా తీసుకోలేదని అప్పుగా నగదు తీసుకున్నట్లు శ్రీనివాస్ బాబు ఉన్నతాధికారులకు లిఖితపూర్వకంగా వివరణ ఇచ్చారని తెలిపారు. దీంతో పోలయ్య అవినీతి అధికారికి మద్దతు ఇస్తున్నారంటూ ఆరోపణలు చేశారు. ఎంక్వయిరీ జరిగే సమయంలో కొంతసేపు వాగ్వాదం చోటు చేసుకుంది. అనంతరం పోలయ్య నుంచి ఫిర్యాదు తీసుకుని ఫారెస్ట్ అధికారులు ఎంక్వయిరీ ముగించారు. అసలు రైతు దగ్గర ప్రభుత్వ ఉద్యోగి అప్పు తీసుకోవడం ఏమిటి అనేది ప్రశ్నార్ధకం..!! ఫోన్ పే , వీడియోలు ఆధారాలు ఉన్నాయి అంటూ రైతు పోలయ్య ఆవేదన వ్యక్తం చేసాడు. న్యాయం జరిగేలా, పక్షపాతం లేకుండా విచారణ చేయాలని రైతు పోలయ్య డిమాండ్ చేసాడు.

# గుంటూరు మిర్చి యార్డ్ వద్ద జగన్ పర్యటన ఉద్రిక్తత

గుంటూరు గుంటూరు మిర్చి యార్డ్ వద్ద బుధవారం ఉదయం ఉద్రిక్తత చోటు చేసుకుంది. మిర్చి రైతులను పరామర్శించేందుకు తాడేపల్లిలోని తన నివాసం నుంచి రోడ్డు మార్గంలో వైసీపీ అధినేత జగన్ యార్డ్ కు చేరుకున్నారు. జగన్ వస్తున్నారని తెలిసి భారీ సంఖ్యలో అభిమానులు, కార్యకర్తలు వచ్చారు. మిర్చి యార్డ్ మొత్తం ప్రజలతో కిక్కిరిసిపోయింది. అయితే జగన్ పర్యటన నేపథ్యంలో భద్రత ఏర్పాట్లు చేయలేదని వైసీపీ నేతలు మండిపడుతున్నారు. మరోవైపు జగన్ పర్యటనకు అనుమతి లేదని పోలీసులు అంటున్నారు.

# నేషనల్ హైవే రోడ్డు వెడల్పు నిర్మాణంలో తీవ్ర నాణ్యత లోపం

బొంబే నేషనల్ హైవే రోడ్డు వెడల్పు నిర్మాణంలో నాణ్యత పై విజిలెన్స్ అధికారులు విచారణ జరపాలి

సంబంధిత కాంట్రాక్టర్ ఇంజనీర్ల పై చర్యలు తీసుకోవాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్

సంగారెడ్డి

బాంబే నేషనల్ హైవే రోడ్డు వెడల్పు నిర్మాణం పనుల్లో తీవ్ర నాణ్యత లోపం జరుగుతుందని విజిలెన్స్ అధికారులతో సమగ్ర విచారణ జరపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్ డిమాండ్ చేశారు.. కంది కింగ్స్ దాబా వద్ద అప్పుడే కల్వర్టు కూలిపోయి పెద్ద రంధ్రం పడిందని అన్నారు ఇదే పరిస్థితి చాలా చోట్ల ఉన్నదని అన్నారు.

బాంబే హైవే రోడ్డు వెడల్పు పనులు లింగంపల్లి నుండి సంగారెడ్డి వరకు ఆరు లైన్లో రోడ్డు వెడల్పు జరుగుతున్న వాటిలో నాణ్యత లేకుండా పనులు జరుగుతున్నాయని అతిమేల మాణిక్ అన్నారు అనేక చోట్ల రోడ్డు పనులలో నాణ్యత పాటించకపోవడంతో అప్పుడే కలవట్లు కూలిపోతున్నాయని అన్నారు నేషనల్ హైవే లోనే పనుల్లో ఇంత నిర్లక్ష్యం ఉంటే ఎట్లా అని ప్రశ్నించారు.. విజిలెన్స్ అధికారులతో సమగ్ర విచారణ జరపాలని నాణ్యత పాటించని కాంట్రాక్టర్ల పై నేషనల్ హైవే ఇంజనీర్లపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు...

# ఢిల్లీని దాటేసిన భాగ్యనగరం

హైదరాబాద్, ఫిబ్రవరి 19,

హైదరాబాద్ నగరం విశ్వనగరంగా అభివృద్ధి చెందుతోంది. అనేక జాతీయ, అంతర్జాతీయ సంస్థలు నగరంలో పెట్టుబడులు పెడుతున్నాయి. దీంతో వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు హైదరాబాద్‌లో సెటిల్ అవుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు కూడా నగరబాట పడుతున్నారు. నగరంలో మెరుగైన ఉపాధి అవకాశాలు ఉండంటతో సిటీలో సెటిల్ అయ్యేవారి సంఖ్య నానాటికీ పెరుగుతోంది. దీంతో హైదరాబాద్ నగర జన సాంద్రత పెరిగుతోంది. జన సాంద్రత విషయంలో తాజాగా దేశ రాజధాని ఢిల్లీని హైదరాబాద్ వెనక్కి నెట్టింది.తెలంగాణ స్టాటిస్టికల్ అబ్‌స్ట్రాక్ట్ –2024 నివేదిక గణంకాలు వెల్లడించింది. నగరంలో చదరపు కిలోమీటరుకు 18,161 మంది జనాభా సాంద్రత ఉన్నట్లు వెల్లడించింది. ఈ సంఖ్య రాజధాని ఢిల్లీలో చదరపు కిలోమీటరుకు 11,313 మాత్రమే ఉన్నట్లు పేర్కొంది. జన సాంద్రత విషయంలో ఇండియాలో ముంబై తొలి స్థానంలో ఉంది. అక్కడ చదరపు కిలోమీటరుకు 28,508 ఉన్నట్లు గణాంకాల ద్వారా వెల్లడైంది. ప్రపంచంలో అత్యంత జనసాంద్రత కలిగిన నగరంగా ఫిలిప్పీన్స్‌లోని మనీలా నిలిచింది. అక్కడ ఒక చదరపు కిలోమీటరులో 43,079 మంది నివసిస్తున్నారు.అయితే వేగవంతమైన పట్టణీకరణ ఓ సవాల్ లాంటిదేనని నిపుణులు అంటున్నారు. అది రెండు వైపులా పదును ఉన్న కత్తి లాంటిందని చెబుతున్నారు. జనాభా పెరుగుదలతో ఓ వైపు హైదరాబాద్ నగరం వృద్ధి పథంలోకి వెళ్తున్నా.. అదే సమయంలో అందుకు అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించటం ప్రభుత్వానికి శక్తికి మించిన పని అంటున్నారు. పెరగుతున్న జనాభా మౌలిక సదుపాయాలు, ప్రజా సేవలు, ఇండ్ల నిర్మాణంపై ఒత్తిడిని పెంచుతాయని చెబుతున్నారు. ఇదిలా ఉండగా.. ఓ వైపు హైదరాబాద్ నగరంలో జన సాంద్రత పెరుగుతుండగా.. తెలంగాణలో మాత్రం పరిస్థితి వేరుగా ఉంది.2011 జనాభా లెక్కల డేటా ప్రకారం.. రాష్ట్ర జనాభా 3.5 కోట్లుగా ఉంది. తెలంగాణ మె?త్తం 1,12,077 చదరపు కిలోమీటర్ల భౌగోళిక విస్తీర్ణాన్ని కలిగి ఉంది. చదరపు కిలోమీటరుకు 312 మంది జనాభా సాంద్రతను కలిగి ఉంది. 2031 నాటికి ఇది మరింత తగ్గే ఛాన్స్ ఉందని నిపుణులు చెబుతున్నారు. రాష్ట్రంలో యువ జనాభా కూడా తగ్గుతున్నట్లు అంచనా వేస్తున్నారు. 2031 నాటికి 39 ఏళ్ల వయస్సు లోపు ఉన్నవారి జనాభా 0.23 శాతం తగ్గే ఛాన్స్ ఉందని అంటున్నారు. అదే సమయంలో 40 ఏళ్లు పైబడిన వారి సంఖ్య పెరుగుతుందని.. దీని కారణంగా రాష్ట్రంలో వృద్ధ జనాభా పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఈ అంశం ఇప్పుడు ఆందోళన కలిగిస్తోంది.

# మొదటి ప్రాధాన్యత గెలుపు సాధ్యమా

కరీంనగర్, ఫిబ్రవరి 19,

పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గం పరిధిలోని కరీంనగర్, మెదక్, నిజామాబా ద్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలు ఉన్నాయి. వీటి పరిధిలో 3,41,313 మంది ఓటర్లు ఉన్నారు. ఉపాధ్యాయ నియోజకవర్గం పరి ధిలో 25,921 మంది ఓటర్లు ఉన్నారు. పట్ట భద్రుల నుంచి మొదటి ప్రాధాన్యతతో అభ్యర్థి గెలవాలంటే ఒక లక్షా 71 వేల ఓట్లు అభ్యర్థికి రావాల్సి ఉంటుంది. పట్టభద్రుల బరిలో 56 మంది అభ్యర్థులు పోటీలో ఉ న్నారు. జాతీయ, రాష్ట్ర పార్టీల నుంచి 10 మంది బరిలో ఉన్నారు. ప్రతి అభ్యర్థి తమకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఓట ర్లను అభ్యర్థిస్తున్నారు. గతంలో కంటే ఈసా రి ఓట్ల సంఖ్య పెరగడంతో మొదటి ప్రాధాన్యతపై గెలవడం కత్తిమీద సామే.ఎందు కంటే కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ పార్టీ అభ్య ర్థులతోపాటు పలువురు స్వతంత్ర అభ్యర్థు లు ఈ ఎన్నికలను సవాల్ గా తీసుకుని ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితు లను చూస్తే అభ్యర్థుల విజయావకాశాలు రెండవ ప్రాధాన్యత ఓట్ల మీదే ఆధారపడ నుంది. మొదటి ప్రాధాన్యతలో 51 శాతం ఓట్లు రాకుంటే రెండవ ప్రాధాన్యత ఓట్లు, కింది అభ్యర్థి నుంచి లెక్కిస్తూ ఎలిమినేట్ చేస్తుంటారు. ఇలా లెక్కింపు చేస్తున్న సమ యంలో 51 శాతం దాటినవారు గెలుపొంది నట్లు ప్రకటిస్తారు.ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గంలో కూడా మొదటి ప్రాధాన్య తతో గెలవడం ప్రస్తుతం ఉన్న పోటీని బట్టి చూస్తే అసాధ్యమనే చెప్పవచ్చు. ఈ రెండు నియోజకవర్గాల్లో సైలెంట్ ఓటింగ్ జరిగితే మాత్రం అభ్యర్థులు మొదటి ప్రాధాన్యత తోనే గెలుపొందే అవకాశాలు ఉన్నాయి. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీజేపీలు తమ అభ్యర్థుల గెలుపును సవాల్ తీసుకుని విస్తృత ప్రచారం చేస్తుండడంతో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం సాధారణ ఎన్నికల ప్రచారాన్ని మరిపిస్తున్నది. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కరీంనగ ర్ ఉమ్మడి జిల్లా ఓటర్ల పాత్ర కీలకం కానుం ది. దాదాపు సగం ఓట్లు ఉమ్మడి జిల్లా పరిధిలోనే ఉన్నాయి. ఇందులో జగిత్యాల జి ల్లాలో 35,281 ఓట్లు, పెద్దపల్లి జిల్లాలో 31,037 ఓట్లు, కరీంనగర్ జిల్లాలో 71,545 ఓట్లు, రాజన్న సిరిసిల్ల జిల్లాలో 22,397 ఓ ట్లు ఉన్నాయి. ఇక్కడి ఓట్లే కీలకం కానుండ డంతో అభ్యర్థులు కరీంనగర్ ఉమ్మడి జిల్లా ను కలియ తిరుగుతూ ఆత్మీయ సమ్మేళనా లు నిర్వహిస్తూ విస్తృత ప్రచారం చేస్తు న్నారు.

# ఖమ్మంలో చర్చి ఫాదర్ 100 కోట్ల స్కామ్

ఖమ్మం, ఫిబ్రవరి 19,

ఖమ్మంలోని ఓ చర్చి పాస్టర్ బాబు జంగాల ప్రకాష్ సాయంతో ప్రజలకు దగ్గర అయ్యారు. ఆయన సాయంతో పలు ప్రాంతాలకు చెందిన క్రిస్టియన్‌లను మెటా ప్లస్‌లో భాగస్వాములు చేశారు. కంపెనీ నిర్వాహకుడిగా చెప్పుకున్న నవీన్‌కు పాస్టర్ బాబు జంగాల ప్రకాష్ సమీప బంధువు కావడంతో వాళ్ల పని సులువు అయింది. ఇన్వెస్ట్ మెంట్ చేస్తే రోజూ 1 పర్సంట్ ప్రాఫిట్ వస్తుందని ప్రచారం చేశారు. నెలలో 20 రోజులు అమౌంట్ వస్తుందని నమ్మించారు. 1లక్ష రూపాయలు పెట్టుబడి పెడితే 10 నెలల్లో డబుల్ అమౌంట్ వస్తుందని చెప్పారు.కంటిన్యూగా పెట్టుబడి పెట్టిన వారికి దుబాయ్, గోవా ట్రిప్పులకు తీసుకెళ్తామని ఆఫర్లు చేశారు. దీంతో స్థానికులు భారీగా పెట్టుబడులు పెట్టారు. ఇన్వెస్ట్ చేయడమే తప్పా.. ఇన్‌కమ్ రావడంలో లేదని గ్రహించారు.

# దళపతి సింహగర్జనేనా

హైదరాబాద్, ఫిబ్రవరి 18

రెండు దశాబ్దాలకు పైగా ఉమ్మడి రాష్ట్రంలోనూ? ఇప్పుడు తెలంగాణలోనూ ఆయన సెంట్రిక్‌గానే పాలిటిక్స్ నడుస్తూ వచ్చాయి. కేసీఆర్ పేరు తలవని రోజంటూ లేకుండా రాజకీయాలు నడిచాయి. అయితే ఏడాది క్రితం జరిగిన ఎన్నికల్లో ఓటమి తర్వాత కేసీఆర్ మౌనంగా ఉండటం కొన్నాళ్లుగా హాట్ టాపిక్‌గా మారింది. మధ్య మధ్యలో అప్పుడప్పుడు..తనను కలిసిన నేతలు, కార్యకర్తలతో కేసీఆర్ మాట్లాడిన మాటలు ట్రెండింగ్ అవుతూనే ఉన్నాయి.అయితే సార్ మౌ నం ఇక వీడినట్లేనన్న టాక్ గులాబీదళంలో విన్పిస్తోంది.. పొలిటికల్‌గా ఫుల్ యాక్టీవ్ కాబోతున్నారన్న చర్చ గత కొంతకాలం కొనసాగుతూ ఉంది. సరిగ్గా ఇదే టైమ్‌లో కేసీఆర్ బర్త్ డే చాలా గ్రాండ్‌గా నిర్వహించారు గులాబీసైనికులు. గతంలో ఎప్పుడూ లేనట్లుగా తెలంగాణ భవన్‌లో సంబరాలు హోరెత్తాయి. ఎర్రవెల్లిలోని గులాబీ బాస్ వ్యవసాయ క్షేత్రానికి అభిమానులు, కార్యకర్తలు పోటెత్తారు. బర్త్ డే తర్వాత సరిగ్గా వన్ డే గ్యాప్‌లోనే బీఆర్ఎస్ కార్యవర్గ సమావేశానికి ప్లాన్ చేశారు కేసీఆర్.. తెలంగాణ భవన్‌లో నిర్వహించే మీటింగ్‌కు రాష్ట్ర కార్యవర్గం, జిల్లాల అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలతో పాటు మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా పరిషత్ చైర్మన్లు, డీసీసీబీ, డీసీఎంఎస్ అధ్యక్షులు, పార్టీ నియోజకవర్గ ఇంచార్జులు హాజరుకానున్నారు. లోక్‌సభ పోల్స్‌లో ఘోర ఓటమి తర్వాత.. గులాబీ బాస్ నిర్వహిస్తున్న పార్టీ కార్యవర్గం సమావేశం ఇదే.ఈ భేటీలో భవిష్యత్ కార్యాచరణపై కీలక నిర్ణయాలు వెల్లడిస్తారని టాక్. పార్టీకి జోష్‌నిచ్చేలా కేసీఆర్ భారీ ప్రణాళికతో రంగంలోకి దిగబోతున్నారని చర్చించుకుంటున్నారు గులాబీ నేతలు. ఈ నెలాఖరులో సభ పెట్టాలనుకుంటున్నామని ఇప్పటికే జహీరాబాద్ కార్యకర్తల సమావేశంలో చెప్పారు కేసీఆర్. అయితే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు ఈ నెల 27తో ముగియన్నాయి. ఫిబ్రవరి 28న లేకపోతే మార్చి ఫస్ట్ వీక్‌లో భారీ బహిరంగ సభకు ప్లాన్ చేస్తున్నారట గులాబీ బాస్. అంతే కాదు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుల నియామకంతో పాటు పార్టీ మారిన పది ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఇంచార్జుల నియామకం కూడా చేయనున్నారట. రాష్ట్ర కార్యవర్గాన్ని కూడా రీషఫ్లింగ్ చేయాలని భావిస్తున్నారట. పొలిట్ బ్యూరోలో కొత్తవారికి అవకాశం కల్పించే ఆలోచన కూడా చేస్తున్నారట. యంగ్ లీడర్లకు పార్టీ పదవులు ఇస్తే రాబోయే నాలుగేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం మీద గట్టిగా పోరాడుతారని ప్లాన్ చేస్తున్నారట కేసీఆర్.మార్చి ఫస్ట్ వీక్‌లో నిర్వహించే సభలో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని ప్లాన్ చేస్తున్నారట కేసీఆర్. జనగామ, గజ్వేల్, కామారెడ్డి అసెంబ్లీ సెగ్మెంట్లలో ఎక్కడో ఓ చోట సభ పెట్టాలని అనుకుంటున్నారట.



కామారెడ్డిలో బీసీ సింహగర్జన పెట్టాలనుకున్నప్పటికీ కాంగ్రెస్ సర్కార్ రీసర్వే అంటూ స్టేట్‌మెంట్ ఇవ్వడంతో బీఆర్ఎస్ కాస్త ఆలోచనలో పడ్డట్లు టాక్ వినిపిస్తోంది.అయితే రైతుల సమస్యలపై ప్రత్యేకంగా ఓ సభ నిర్వహించి రేవంత్ ప్రభుత్వ వైఫల్యాలను ఎక్స్‌పోజ్ చేయాలని డిసైడ్ అయ్యారట. మరోవైపు బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి వచ్చే ఏప్రిల్ 27కు 25ఏళ్లు పూర్తి చేసుకోనుంది. ఈ నేపథ్యంలో పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలను గ్రాండ్‌గా నిర్వహించాలని ప్లాన్ చేస్తున్నారట. దాంతో క్యాడర్‌లో ఫుల్ జోష్ నింపి..ఇకపై జిల్లాల పర్యటనలు, సమస్యలపై ఎప్పటికప్పుడూ స్పందిస్తూ జనంలోనే ఉండాలని భావిస్తున్నారట గులాబీ బాస్.అయితే అధికారం కోల్పోయిన జరుగుతున్న పార్టీ విస్తృత స్థాయి సమావేశంపై ఆసక్తి కొనసాగుతోంది. కేసీఆర్ మళ్లీ రాజకీయంగా యాక్టీవ్ కానున్నారని..కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై పోరాడేందుకు బీఆర్ఎస్ క్యాడర్‌ను సిద్ధం చేస్తారని అంటున్నారు. ఎన్నికల్లో ఓటమి చెందినా క్షేత్రస్థాయిలో బలంగా ఉండటం.. స్థానిక సంస్థల ఎన్నికలు రానుండడంతో పార్టీని బలోపేతం చేసే యోచనలో గులాబీ అధినేత ఉన్నారట. కార్యవర్గ భేటీ తర్వాత ప్రెస్‌మీట్ పెట్టి కేసీఆర్ భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తారని అంటున్నారు గులాబీ పార్టీ నేతలు.మార్చిలో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సెషన్ కంటే ముందే ఓ భారీ బహిరంగ సభ ద్వారా పబ్లిక్‌లోకి వెళ్లాలని భావిస్తున్నారట కేసీఆర్. ఇక బడ్జెట్ ప్రవేశపెట్టిన రోజు శాసనసభకు వెళ్లి ఆ తర్వాత నిత్యం ప్రజల్లోనే ఉండాలని..ముఖ్యంగా రైతుల సమస్యల మీద ఫోకస్ పెట్టాలని అనుకుంటున్నారట. గత బీఆర్ఎస్ పదేళ్ల పాలనకు..ఇప్పుడున్న పరిస్థితులను వివరిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను క్యాష్ చేసుకోవాలని చూస్తున్నారట. గులాబీ దళపతి వ్యూహమేంటి..భవిష్యత్ కార్యాచరణ ఎలా ఉండబోతుందనేది చూడాలి మరి.

# బతుకమ్మ కుంటకు ఊపిరి

హైదరాబాద్, ఫిబ్రవరి 19,

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపాలిటీ పరిధిలో చెరువులు, కుంటల సంరక్షణ, పునరుద్ధరణకు హైడ్రా పలు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా బఫర్ జోన్లలో, నాళాలపై అక్రమ నిర్మాణాలను కూల్చివేయడంతో పాటు.. చెరువులను పునరుద్ధరించే పనులు నిర్వహిస్తోంది. ఈ క్రమంలో అంబర్‌పేటలో బతుకమ్మకుంటలో తవ్వకాలు చేపట్టంది హైడ్రా. మోకాల్లోతు తవ్వగానే బతుకమ్మకుంటలో నీళ్లు వచ్చాయంటూ సోషల్ మీడియాలో కొంత మంది వీడియోలను షేర్ చేస్తున్నారు. బతుకమ్మకుంట బతికే ఉందంటూ స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారని రాస్తున్నారు. అది పైప్ లైన్ పగలడం వల్ల వచ్చిన నీరని మరి కొంత మంది పోస్టు చేస్తున్నారు. దీంతో ఇది చర్చనీయాంశంగా మారింది. ఇది నిజమేనా..? బతుకమ్మకుంటలో 5 అడుగుల లోతు తవ్వగానే గంగమ్మ ఉబికి వచ్చిందా? వివరాలు ఇక్కడ తెలుసుకుందాం..హైడ్రా పుణ్యమాని మళ్లీ జీవం పోసుకున్న ‘బతుకమ్మ కుంట’. కబ్జా కోరల్లో చిక్కుకున్న బతుకమ్మ కుంటను పునరుద్ధరిస్తున్న హైడ్రా. మోకాలు లోతు మట్టి తీయగానే బయటపడ్డ చెరువు ఆనవాళ్లు – ఎక్స్ (ట్విట్టర్)లో హైడ్రా పోస్టర్‌ను షేర్ చేస్తూ ఈ వ్యాఖ్యలు రాశారు. ‘పూడిక తీత పూర్తయితే, పూర్వపు జలకళ సంతరించుకోనున్న చెరువు. “హైడ్రా” హైదరాబాద్ జలవనరులకు రక్ష. ఆ జలవనరులను భవిష్యత్ తరాలకు అందించడమే రేవంతన్న ఆకాంక్ష’ అని రాసుకొచ్చారు. మార్పు మెదలైంది అనే పేరుతో ఉన్న ఎక్స్ హ్యాండిల్ నుంచి కూడా ఇదేవిధంగా పోస్టు చేశారు.బతుకమ్మ కుంటలో హైడ్రా తవ్వకాలకు సంబంధించిన వీడియోను షేర్ చేస్తూ.. ‘శభాష్ హైడ్రా.. బతుకమ్మ కుంటకు ప్రాణం పోసిన హైడ్రా. హైడ్రా తవ్వకాల్లో బయటపడిన బతుకమ్మకుంట. మోకాళ్ల లోతుకే ఉప్పొంగిన గంగ. స్థానికుల ఆనందం. బతుకమ్మ కుంట కాదు.. ఇది మా స్థలమంటూ ఇప్పటివరకూ నమ్మబలికిన వారు ఇప్పుడేమంటారు అని అక్కడి స్థానికులు ప్రశ్నిస్తున్నారు’ అని రాశారు.ఇదిలాఉండగా.. ‘హైడ్రా మరోసారి అత్యుత్సాహం. బతుకమ్మ కుంటలో మోకాలి లోతులోనే నీళ్లు వచ్చాయంటూ గొప్పలు. తవ్విన చోట పైప్ పలగడంతో బయటికి వచ్చిన నీళ్లు. ఉప్పొంగిన గంగా అంటూ ప్రచారం’ అంటూ మరి కొంత మంది యూజర్లు పోస్టు చేశారు.బతుకమ్మ కుంటలో మోకాల్ల లోతుకే నీళ్లు వచ్చాయా, లేదా కనుకొనేందుకు పలువురు బతుకమ్మ కుంట వద్దకు వెళ్లి స్థానికులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. హైడ్రా అధికారులు.. సాయంత్రం జలమండలి అధికారులను సంప్రదించారు. దీంతో జలమండలి అధికారులు అక్కడికి వచ్చి పరిశీలించారు. అది భూమి నుంచి వచ్చిన నీరేనని, అక్కడ ఎలాంటి పైప్ లైన్ లేదని చెప్పారు. బతుకమ్మ కుంటలో వచ్చింది ఊట నీరేనని, సోషల్ మీడియాలో కొంత మంది చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని స్పష్టం చేసింది.

‘బతుకమ్మ కుంటలో ఎలాంటి డ్రైనేజీ పైపు లైన్లు లేవని జలమండలి అధికారులు స్పష్టం చేశారు. బతుకమ్మ కుంటలో వేరే చోట తవ్వినా నీళ్లు రావడంతో.. ఊట నీరుగానే పరిగణించారు. బతుకమ్మ కుంట పునరుద్ధరణలో భాగంగా హైడ్రా తవ్వకాలు చేపట్టిన విషయం అందరికీ తెలిసిందే. ఈ తవ్వకాల్లో ఊట నీరు వస్తే.. అది డ్రైనేజ్ లైన్లు పగిలి వచ్చిన మురుగు నీరుగా కొంతమంది సోషల్ మీడియా ప్రతినిధులు పనికట్టుకొని దుష్ప్రచారం చేస్తున్నారు. వాటిని నమ్మవద్దని హైడ్రా కోరుతోంది’ అని హైడ్రా అధికారిక హ్యాండిల్ నుంచి పోస్టు చేశారు.40 ఏళ్ల కింద బతుకమ్మ కుంట విస్తీర్ణం 16 ఎకరాలుగా ఉండేది. ప్రస్తుతం దీని విస్తీర్ణం 5.15 ఎకరాలుగా ఉంది. బతుకమ్మకుంట పునరుద్ధరణకు హైడ్రా చర్యలు చేపట్టింది.అంబర్‌పేట పరిధిలోని బతుకమ్మ కుంటలో హైడ్రా చేపట్టిన తవ్వకాల్లో 5 అడుగుల లోతులోనే నీరు వచ్చిన విషయం వాస్తవమే. పైప్ లైన్ పగలడం వల్ల వచ్చిన నీళ్లని జరుగుతున్న ప్రచారంలో నిజంలేదు. అక్కడ ఎలాంటి పైప్ లైన్ లేదని జలమండలి అధికారులు స్పష్టం చేశారు.

# మద్దతుపై గులాబీలో అయోమయం

హైదరాబాద్, ఫిబ్రవరి 19, (న్యూస్ పల్స్)

రాష్ట్రంలో క్షేత్రస్థాయిలో తమ పార్టీ ఇంకా బలంగానే ఉందని ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్.. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు మాత్రం దూరంగా ఉండిపోయింది. ఎప్పుడంటే అప్పుడు ఎన్నికలకు సిద్ధం అంటూ ప్రకటనలు అయితే చేస్తున్నారు కానీ ఎన్నికల బరిలోని దిగేందుకు మాత్రం సై అనడం లేదు. ఇప్పుడు తెలంగాణాలో జరుగుతున్న కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు బీఆర్ఎస్ దూరంగా ఉండడంతో.. ఆ పార్టీలోని నేతలు, కార్యకర్తలు తీవ్ర అయోమయానికి గురవుతున్నారు. ఎవరి గ్రూప్ పాలిటిక్స్ వాళ్లు చేసుకుంటూ.. తమ ప్రచారాలతో సామాన్య కార్యకర్తలకు పిచ్చెక్కిస్తున్నారు. ఎవరికి మద్ధతుగా నిలవాలో అధిష్టానం స్పష్టంగా చెప్పకపోవడం, జిల్లా స్థాయి నేతలూ ఒక మాట మీదకు రాలేకపోవడంతో.. తలా ఓ దిక్కులో ఇష్టారీతిన ప్రచారం చేసుకుంటున్నారుఎన్నికలు జరగనున్న జిల్లాల్లోని పార్టీ నేతలు గ్రూపులుగా విడిపోయారు. బయటా, సోషల్ మీడియా ద్వారా తమకిష్టం వచ్చిన నేతలకి మద్దతుగా పోస్టులు పెడుతున్నారు. మరో వారం రోజులైతే ప్రచారం ముగియనుండగా, ఇప్పటికీ.. ఏ అభ్యర్థికి, ఏ ప్రాతిపదికన మద్దతు ఇవ్వాలనే విషయంలో స్పష్టత లేకుండా పోయింది. పైగా.. జిల్లా నేతల్లోనూ ఎవరి దారి వారిదే కావడంతో.. క్యాడర్ మిగతా పార్టీలు, నేతల వైపు ఎవరికిష్టం వచ్చినట్లు వాళ్లు వెళ్లిపోతున్నారు.కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాదు, మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో బీఆర్ఎస్ పోటీలో నిలుచోలేదు. పలువురు బలమైన అభ్యర్థులు టికెట్ల కోసం ప్రయత్నించినా.. బీ–ఫాం ఎవ్వరికీ ఇవ్వలేదు. అప్పటి వరకు పార్టీ తరఫున పోటీలో నిలుచోవచ్చని కలలు కన్న అభ్యర్థులు పార్టీ అధిష్టానం తీరుతో అవ్వాక్కయ్యారు. జమిలి వస్తే మనమే గెలుస్తామని ఓ వైపు కేసీఆర్ అదరగొడుతుంటే.. పోటీలో నిలుచునేందుకు సిద్ధమని వస్తున్నా, వద్దని అంటుంటే ఏం అర్థం కాని పరిస్థితి. ఈ అయోమయం తాజాగా జిల్లాల్లో మద్ధతు ప్రకటించాల్సిన అభ్యర్థులు ఎవరు అనే వరకు కొనసాగుతూనే ఉంది.పార్టీ నుంచి టికెట్లు ఆశించి భంగ పడిన చాలా మంది మనస్థాపానికి గురయ్యారని చెబుతున్నారు. దాంతో పాటే ఏళ్లుగా పార్టీలో కష్టపడినా గుర్తింపు దక్కని, ఎలాంటి పదవులు లభించని చాలా మంది బీఆర్ఎస్ పార్టీ నుంచి బయటకు వచ్చేశారు. అలాంటి వారిలో బీఆర్ఎస్ పార్టీ మాజీ కీలక నేత, మాజీ మేయర్ రవీందర్ సింగ్ ఫార్వర్డ్ బ్లాగ్ పార్టీలో చేరిపోయారు. ఆయన ఇప్పటికీ ప్రచారంలో కేసీఆర్ ఫోటోను విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. ఇన్నాళ్లూ పార్టీ కోసం కష్టపడిన వ్యక్తి, తమ అధినేత ఫోటోతో ప్రచారంలో ఉన్నా కానీ.. బీఆర్ఎస్ శ్రేణులు మాత్రం రవీందర్ సింగ్ కు మద్ధతుగా రావడం లేదని టాక్ నడుస్తోంది. ఆయన మాత్రం కేడర్ అంతా తన వెనుకే ఉన్నారని చెబుతున్నారు. కానీ.. వాస్తవంలో మాత్రం పరిస్థితులు వేరుగా ఉన్నాయని చెబుతున్నారు.జిల్లా పార్టీ నేతలు సైతం ఎలాంటి స్పష్టమైన నిర్ణయం తీసుకోకపోవడంతో.. పార్టీ జిల్లా నేతలు బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ కు మద్ధతు ఇస్తున్నారంట. బహిరంగంగానే మద్ధతు ప్రకటనలు చేస్తున్న సదరు నేతలు.. సోషల్ మీడియా వేదికగానూ మద్ధతు ఇస్తున్నట్లు పోస్టర్లు క్రియేట్ చేసి ప్రచారం చేస్తున్నారు. తొలుత ప్రసన్న హరికృష్ణ కాంగ్రెస్ నుంచి టికెట్ ఆశించారు. అక్కడ నిరాదరణ ఎదురు కావడంతో బీఆర్ఎస్ కారు ఎక్కేందుకు సిద్ధమయ్యారు. కానీ.. అక్కడా అలాంటి పరిస్థితులే ఉన్నాయని తెలియడంతో చివర్లో బీఎస్పీ పార్టీ చెంతకు చేరి పదవిపై ఆశ పెట్టుకున్నారు. వీరిద్దరు బీఆర్ఎస్ పార్టీ అధినేతలు, కీలక నాయకుల మద్ధతు తమకే ఉందని ప్రచారం చేసుకుంటున్నారు. కానీ.. వాస్తవంలో మాత్రం క్షేత్రస్థాయి కార్యకర్తలకు, పార్టీ శ్రేణులకు ఎలాంటి సమాచారం లేదు.ఇప్పటికే.. వీరిద్దరు బలమైన సపోర్టు ఉన్న నేతలే కావడం, బీఆర్ఎస్ స్థానిక నేతల నుంచి కాస్త మద్ధతు అందుకుంటున్నట్లు చెబుతున్న నేపథ్యంలోనే మరో ఇండిపెండెంట్ అభ్యర్థి శేఖర్ రావు సైతం తనకు బీఆర్ఎన్ పార్టీ అండదండలున్నాయని చెబుతున్నారు. ఆ పార్టీ శ్రేణుల మద్దతు కూడగట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. కొంత మంది అభ్యర్థులు బీఅర్ఎస్ తమకే మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించినా కానీ.. అధిష్టానం మాత్రం సైలెంట్ గానే ఉంది. దీనితో బీఅర్ఎస్ శ్రేణులు ఇటు ప్రచారం చేయలేక, అటు బహిరంగంగా మద్దతు ఇవ్వలేక అయోమయానికి గురి అవుతున్నారు.ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్న జిల్లాల్లో ఏదో ఒక అభ్యర్థికి మద్దతు ఇవ్వాలనే డిమాండ్ క్రమంగా ఆయా జిల్లాల్లో పెరుగుతుంది. అలా చేసి అభ్యర్థుల్ని గెలిపించుకోగలిగితే.. పార్టీ ఇంకా బలంగా ఉందనే సంకేతాలు రాష్ట్ర రాజకీయాల్లోకి వెళతాయని అంటున్నారు. కానీ.. అధిష్టానం పెద్దలు ఏం ఆలోచిస్తున్నారో తెలియన ఆయోమయ స్థితిలో జిల్లా క్యాడర్ కు పెద్ద సమస్యే వచ్చిపడినట్లుందంటున్నారు పార్టీ కార్యకర్తలు.

# గ్రేటర్ లో వస్తే... తిష్ట వేస్తున్నారంతే....

హైదరాబాద్, ఫిబ్రవరి 19, (న్యూస్ పల్స్)

గ్రేటర్ అధికారుల తీరు ఎప్పుడూ చర్చనీయాంశమే. ఏదో ఒక ఫ్రాండ్ బయటికి వస్తూనే ఉంటుంది. దీనికి ఏ స్థాయి అధికారి అయినా అతీతం కాదన్న టాక్ వినిపిస్తోంది. బల్దియా ఆఫీసర్లు నగరవాసులకు వసతులు కల్పించడం, సేవలు అందించడం ఏమో గానీ..ఫుల్ జల్సా చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. గ్రేటర్కి వచ్చారంటే చాలు ఏసీ క్యాబిన్..కాస్ట్ లీ ఫోన్లు..ఏసీ కార్లు కావాలంటూ డిమాండ్ చేస్తున్నారట. ప్రభుత్వ కార్లను సొంతకార్లలాగా వాడుకుంటున్నారన్నట. గ్రేటర్ లిమిట్స్‌లోనే కాదు సిటీ పరిధి దాటి వెళ్లినప్పుడు కూడా ప్రభుత్వ కార్లనే వాడుతున్నారు. ప్రతిరోజు 50 కిలోమీటర్లు తిరగకపోయినా 100 కిలోమీటర్లకుపైగా తిరిగినట్లు డీజిల్ కూపన్లు యూజ్ చేస్తున్నట్లు అలిగేషన్స్ వస్తున్నాయి.గడపదాటకపోయిన మేయర్, డిప్యూటీ మేయర్ల వాహనాలకు కూడా వందల లీటర్ల డీజిల్ వాడుతున్నట్లు లెక్కలు చూపుతున్నారట. ప్రతి రోజు 15 లక్షల రూపాయలకుపైగా డీజిల్ ఖర్చు చూపెడుతున్నారని బల్దియా కిందిస్థాయి సిబ్బందే చెప్తున్నారు. హాలీడే రోజు కూడా డీజిల్ ఖర్చు అవుతున్నట్లు లెక్కలు చూపుతున్నారట బల్దియా ఆఫీసర్లు.ప్రజల నుంచి ముక్కు పిండి వసూలు చేస్తున్న డబ్బులను బల్దియా అధికారులు నీరులా ఖర్చు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. అవసరం ఉన్నా లేకపోయినా డిపార్ట్మెంట్ కాకపోయినా గ్రేటర్ లో తిష్ట వేస్తున్న కొంతమంది ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారట.ఒకసారి బల్దియాకు వచ్చారంటే చాలు ఏసీ క్యాబిన్లు, వేల రూపాయల ఫోన్లు, లక్షల రూపాయల విలువ చేసే కార్లు కావాల్సిందే అంటూ తమ కోరికల చిట్టా విప్పుతున్నారట. బల్దియాలో కార్లతో పాటు ప్రైవేటు కార్లు దాదాపు 750 వరకు ఉన్నాయి. వీటి కోసం ప్రతి నెల కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నారు. ఉన్నతాధికారులకు ఇన్నోవాలు..స్కార్పియోలు..బొలెరోలు ఉన్నాయి. వీటికి ఆయా విభాగాల అధికారులకు 200 నుంచి 280 లీటర్ల డీజిల్ ప్రతి నెల సమకూరుస్తుందిగ్రేటర్ ఇందులో చాలామంది ఇంటికి ఆఫీసుకు మాత్రమే కార్లను వాడుతుంటారు. అందుకోసం వారు ప్రతి రోజు 30 నుంచి 50 కిలోమీటర్లలోపు మాత్రమే తిరుగుతారు.కానీ 100 కిలోమీటర్ల దూరం తిరిగినట్లుగా డీజిల్ కూపన్స్ వాడుతున్నారట. అయితే తిరిగిన కిలోమీటర్ల రీడింగ్ బట్టి కాకుండా..అధికారులు చెప్పే కిలోమీటర్ల లెక్కకే డీజిల్ ఇవ్వడంతో అక్రమాలు జరుగుతున్నాయట. ఎన్ని కిలోమీటర్లు తిరిగారు అని క్యాలిక్యులేటెడ్‌గా ఇష్టం వచ్చినట్లు డీజిల్ కూపన్లు జారీ చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. బల్దియా సమకూర్చిన ఈ కార్ల సౌకర్యాన్ని కొంతమంది అధికారులు తమ టూర్లకు వెళ్లేందుకు కూడా వాడుకుంటున్నారట.ఇక గ్రేటర్ మేయర్, డిప్యూటీ మేయర్, కమిషనర్‌కు కూడా ప్రతినెలా 1000 లీటర్ల డీజిల్ వరకు వాడుకునే అవకాశం ఉంది. అయితే ఇందులో ఐఏఎస్ అధికారులు సరైన పద్ధతుల్లో వాహనాలను వాడుతున్నప్పటికీ..మేయర్ డిప్యూటీ మేయర్లు ఎక్కడికి తిరగకపోయినా ఫుల్ డీజిల్ కూపన్లను యూజ్ చేస్తున్నట్లుగ్రేటర్ లో టాక్ వినిపిస్తోంది.ఎన్నికల సమయంలో మోడల్ కూడా కండక్ట్ అమల్లో ఉన్న రోజుల్లో కూడా ..ఈ ప్రజాప్రతినిధులు 800 నుంచి 900 లీటర్ల డీజిల్ యూజ్ చేసినట్లుగా లెక్కలు చెబుతున్నాయి. మేయర్, కమిషనర్ పేషీల్లో పనిచేస్తున్న కిందిస్థాయి అధికారులకు కూడా కారు సౌకర్యం కల్పించడం చర్చనీయాంశం అవుతోంది.ఇక నగర పౌరుల సేవల కోసం కేటాయించిన కార్లను కొంతమంది అధికారులు తమ కుటుంబ అవసరాల కోసం వాడుకుంటున్నారన్నట. ఆ కార్లతో ఔటర్ రింగ్ రోడ్డు దాటి జిల్లాల్లో కూడా తిరిగిన అధికారులు ఉన్నారట. సెలవు రోజుల్లోనే కాదు వర్కింగ్ డేస్‌లో కూడా సిటీ లిమిట్ దాటి తిరుగుతున్నారట. గ్రేటర్ కార్లకు వేరే జిల్లాల్లో ఓవర్ స్పీడ్, రాంగ్ పార్కింగ్, సిగ్నల్ జంపింగ్ చలాన్లు క్రియేట్ అవుతున్నాయంటే..అధికారులు ఏ రేంజ్‌లో కార్లను మిస్ యూస్ చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చు.ఇ

# జిల్లాలో 10వ తరగతి వార్షిక పరీక్షలను పకడ్బంధీగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల, ఫిబ్రవరి 19(భారత శక్తి):జిల్లాలో మార్చి 21 నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు జరుగనున్న 10వ తరగతి వార్షిక పరీక్షలను పకడ్బంధీగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల ఎ.సి.పి. ప్రకాష్, జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య లతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో 10వ తరగతి పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మార్చి 21 నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు 10వ తరగతి వార్షిక పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ఫస్ట్ లాంగ్వేజ్ కాంపోసిట్ పరీక్ష ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.50 గంటల వరకు, ఫిజికల్ సైన్స్, బయాలజికల్ సైన్స్ పరీక్షలు ఉదయం 9.30 గంటల నుండి 11 గంటల వరకు మినహా మిగతా పరీక్షలు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందు కొరకు జిల్లాలో 49 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 9 వేల 189 మంది రెగ్యులర్, 221 మంది ఒక్కసారి అనుత్తీర్ణులైన విద్యార్థులు పరీక్ష రాయనున్నారని, పరీక్షల నిర్వహణలో భాగంగా ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించడం జరిగిందని తెలిపారు. పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్ష సమయంలో 144 సెక్షన్ అమలు చేయడం జరుగుతుందని, పరీక్ష కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్ష సమయానికి అనుకూలంగా టి.జి.ఎస్.ఆర్.టి.సి. అధికారులు బస్సు సౌకర్యం కల్పించాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా అధికారులు పర్యవేక్షించాలని, ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని, ప్రశ్నా, జవాబు పత్రాల సురక్షిత రవాణా కొరకు తపాలా శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆయా మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీల పరిధిలోని పరీక్ష కేంద్రాలలో పారిశుద్ధ్యం నిర్వహణ పకడ్బంధీగా నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో వార్షిక పరీక్షలు విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి, మున్సిపల్ కమీషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జూట మాటలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది

## పట్టభద్రులు, టీచర్స్ కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలి

## బిజెపి పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి



కరీంనగర్, ఫిబ్రవరి 19(భారత శక్తి):అసెంబ్లీ ఎన్నికల్లో గెలవడానికి కోసం కాంగ్రెస్ జూట మాటలు చెప్పిందనీ, ఆచరణ సాధ్యం కానీ , అమలు చేయలేని హామీలు వాగ్దానాలతో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని , అందుకే కాంగ్రెస్ ప్రభుత్వానికి జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని, బిజెపి అభ్యర్థులు అంజిరెడ్డి, మల్కకొమురయ్య లకు మొదటి ప్రాధాన్యత వేసి గెలిపించాలని బిజెపి పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి కోరారు. బిజెపి తాజా మాజీ కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక బిజెపి ముఖ్య నేతలు, గ్రాడ్యుయేట్స్ తో ఎమ్మెల్సీ ఎన్నిక నిర్వహణ సమావేశం జరిగింది. అనంతరం కరీంనగర్ ఎమ్మెల్సీ ఎన్నికల కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడారు. పట్టభద్రులను, ఉద్యోగ ఉపాధ్యాయులను మోసం చేసిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం నేడు ఎన్నికల్లో పోటీ చేసే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్టభద్రుల, టీచర్స్ ల సమస్యలను గాలికి వదిలేసిందన్నారు. ముఖ్యంగా నిరుద్యోగులకు కాంగ్రెస్ హామీ నిరుద్యోగ భృతి రూపాయలు 4000 నేటికీ ఇవ్వలేని పరిస్థితిలో ఉందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 14 నెలలు అవుతుందని , ఒక్కో నిరుద్యోగికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రూ. 56000 బాకీ పడిందన్నారు. పట్టభద్రులకు ఎలాంటి ఉపాధి చూపెట్టకుండా,నిరుద్యోగ భృతి కూడా ఇవ్వని కాంగ్రెస్ సర్కార్ పట్ల పట్టభద్రులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారన్నారు. నిరుద్యోగ పట్టభద్రులను మోసం చేసిన కాంగ్రెస్ కు ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. విద్యార్థుల, ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కొట్లాడింది కేవలం బిజెపి యే అన్నారు.

అందుకే జరగబోయే ఎన్నికల్లో బిజెపి గ్రాడ్యుయేట్స్ , టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొమురయ్యలను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రధానంగా టీచర్ ఏమ్మెల్సీ ఎన్నికల్లో రెండు పార్టీ లు ముందే ఓటమి చెందాయనీ, ఆ రెండు పార్టీలకు అభ్యర్థి కరవయ్యారనీ ఎద్దేవా చేశారు. బిజెపి మోదీ ప్రభుత్వ పాలనలో పదేళ్ల లో భారత్ వేగంగా అభివృద్ధి చెందుతుందనీ, .అంతర్జాతీయ స్థాయి లో భారత్ ఖ్యాతి పెరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధుల తో నే రాష్ట్ర ప్రభుత్వం నడుస్తుందనీ, .కేంద్రం ఇచ్చే నిధులు రాష్ట్ర ప్రభుత్వం పక్కదారి పట్టిస్తుందన్నారు. అన్ని వర్గాల సంక్షేమం అభివృద్ధి కోసం , దేశాభివృద్ధి కోసం బిజెపి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందన్నారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు, మాజీ మేయర్ సునీల్ రావు, డి శంకర్ మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిల రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగారి రాజేంద్రప్రసాద్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకట్ రెడ్డి, కటకం లోకేష్, పాదం శివరాజ్, మాజీ కార్పొరేటర్ పెద్దపల్లి జితేందర్ పాల్గొన్నారు.

# పురపాలక సంఘం ఆధ్వర్యంలో పనులు భేష్.

## జిల్లా కలెక్టర్ దిశానిర్దేశ్యంతో పనులు మరింత వేగవంతం.

సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) ఫిబ్రవరి 19:ఫిబ్రవరి 20 వరకు సాగే పెద్దగట్టు జాతరకు వచ్చే భక్తులు, ప్రజలకు పురపాలిక ఆధ్వర్యంలో పారిశుధ్య నిర్వహణ పనులు ఎప్పటికప్పుడు భేష్ అనిపిస్తున్నాయి. భక్తులు మొక్కులు తీర్చుకోవడంతో జెట్టింగ్ మిషన్ ద్వారా రక్తపు మరకలు కనిపించకుండా శుభ్రం చేయడం జరిగింది. పలు ప్రాంతాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడంతో ప్రజలు అధికంగా త్రాగునీటిని వినియోగించుకొని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అదేవిదంగా జాతరకు వచ్చే భక్తులు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పారిశుధ్య కార్మికులను నిర్దేశించిన ప్రాంతాలలో ఉంచి ఎప్పడికప్పుడు పాటిశుధ్య పనులు చేపడుతున్నారు. సూర్యాపేట జిల్లా కలెక్టర్ దిశనిర్దేశ్యంతో దురాజ్ పల్లి జంక్షన్ నుండి గుడి చుట్టూ 8 జోన్లు ఏర్పాటు చేయడంతో పనులు మరింత వేగవంతంగా సాగుతున్నాయి. జాతరలో జోన్లల వారీగా కేటాయించి పారిశుద్ధ్య పనులు చేయుటకు మూడు షిఫ్టుల వారీగా సిబ్బందికి డ్యూటీ లు కేటాయించారు . షిఫ్ట్ ఒక్కంటికి



130 మంది పారిశుద్ధ్య కార్మికులను, 48 బాక్స్ మొబైల్ టాయిలెట్స్ క్లినింగ్ కు షిఫ్ట్ కు 16 మంది స్కా వెంజర్లు, 7 పర్మినెంట్ టాయిలెట్లు క్లినింగ్ కు 14 మంది స్కావెంజర్లు నియమించారు. వీరితో పనులు చేయించుటకు గాను 12 మంది జవాన్లు, 24 మంది సూపర్ వైజర్లు.24 మంది జోనల్ ఆఫీసర్లు ముగ్గురు శానిటరీ ఇన్స్పెక్టర్లు, మరుగుదొడ్ల క్లినింగ్ పనులు పర్యవేక్షణ చేయుటకు ముగ్గురు ని నియమించారు. జాతరలో చెత్త డంపింగ్ చేయుటకు గాను షిఫ్టుకు 4 ట్రాక్టర్లను ఏర్పాటు చేసి భక్తులు,ప్రజల మన్ననలు పొందుతున్నారు.



# డంపు యార్డ్ పోరాటం ప్రజల జీవనర్మరణ సమస్య

- చెత్త వల్ల జననివాసాలు విధ్వంసం
- పంటలు, పర్యావరణం పాడయ్యే ప్రమాదం
- ప్రజాభిప్రాయానికి భిన్నంగా జీహెచ్ఎంసీ నిర్ణయం
- గుమ్మడిదల పోరాటాన్ని రాష్ట్ర వ్యాప్తం చేస్తం
- డంపు యార్డ్ రద్దు కోసం 20న కలెక్టరేట్ ముట్టడి ఇతర రాజకీయ పార్టీలూ కలిసి రావాలని పిలుపు
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు



గుమ్మడిదల (సంగారెడ్డి) భారత శక్తి ప్రతినిధి, ఫిబ్రవరి 19: ప్యారానగర్‌లోని డంపింగ్ యార్డ్‌ను రద్దు చేయాలని గుమ్మడిదల ప్రాంతంలోని 40 వేల మంది ప్రజలు చేస్తున్న పోరాటం జీవనర్మరణ సమస్య అని, చెత్త వల్ల జన నివాసాలు విధ్వంసం అవుతాయని ఇప్పటికే జవహర్‌నగర్ ప్రాంతం కాలుష్యమయంగా మారిందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు అన్నారు. డంప్ యార్డ్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ 14 రోజులుగా జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న పోరాటానికి సీపీఐ(ఎం) మద్దతు పలుకుతూ ఆ పార్టీ ప్రతినిధుల బృంధం గుమ్మడిదల, నల్లవల్లిలో జరుగుతున్న దీక్షా శిబిరాల్ని సందర్శించారు. మద్దతు తెలిపి దీక్షల్లో కూర్చుకున్నారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి చుక్క రాములు మాట్లాడుతూ చెత్త డంపింగ్‌యార్డ్ వల్ల ఆ చుట్టుపక్కల ప్రాంతాలోని నివాస గ్రామాలన్నీ ఖాళీ చేసి పోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఇప్పటికే జవహర్‌నగర్‌లో 400 ఎకరాల్లో పోస్తున్న చెత్త వల్ల ఆ ప్రాంతమంతా పర్యావరణం దెబ్బతిన్నదని, వాయు, జల కాలుష్యం వల్ల ప్రజలెవ్వరూ అక్కడ ఉండే పరిస్థితిలేదన్నారు. ప్యారానగర్‌లో ప్రజాభిప్రాయానికి భిన్నంగా జీహెచ్ఎంసీ, రాష్ట్ర ప్రభుత్వం డంపింగ్ యార్డ్‌ను పెట్టాలని నిర్ణయించడం సరైందికాదన్నారు. ప్యారానగర్‌లో డంపింగ్ యార్డ్ పెట్టి చెత్త పోయడం వల్ల జనవాసాలు, పంటలు, పర్యావరణం దెబ్బతినడమే కాకుండా పక్కనే ఉన్న ఎయిల్‌లైన్స్ శిక్షణా కేంద్రానికీ ముప్పు వాటిళ్లుతుందన్నారు. ఎయిర్‌ఫోర్స్ అకాడమి అధికారులు సైతం డంపింగ్ యార్డ్ పెట్టొద్దని కలెక్టర్‌కు లేఖ రాసినా అధికారులు పట్టించుకోకపోవడం బాధ్యతారాహిత్యమన్నారు. ఊర్లను ఖాళీ చేసే పంట పొలాల్ని పడావు పెట్టే చెత్త కుంపటిని ప్యారానగర్‌లో కాకుండా జనజీవనం, పంట పొలాల్లేని గుట్టలు కొండల్లో పెట్టుకోవాలని సూచించారు. అధికారులు చెబుతున్న టెక్నాలజీ ఏమిటో దాని వల్ల చేకూరే మేలు ఏమిటో ప్రజలకు అవగహన కల్పించి ఇప్పటికే ఏర్పాటు చేసిన జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్‌ను సరి చేయాలన్నారు. డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాటం న్యాయబద్ధమైనదని, ప్రజలు ప్రజాస్వామ్యయుతంగా ప్రశాంతంగా ఆందోళనలు చేస్తున్నారన్నారు. సీపీఐ(ఎం) ప్రజల పోరాటానికి సంపూర్ణ మద్దతు తెల్పడమే కాకుండా ప్రత్యక్ష కార్యాచరణలో ఉంటుందన్నారు. ఈ నెల 20 సంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం డంపింగ్ యార్డ్‌ను రద్దు చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల్ని సమీకరించి గుమ్మడిదల పోరాటాన్ని రాష్ట్ర వ్యాప్తం చేస్తామని హెచ్చరించారు. ప్రజల చేత ఓట్లేసుకుని ఎంపీ, ఎమ్మెల్యే, జెడ్పీటీసీ ఇతర ప్రజా ప్రనతినిధులుగా గెల్చిన పార్టీలు, నాయకులు ఈ పోరాటంలో కలిసి రావాలని పిలుపు నిచ్చారు. ఊర్ల నిండా పోలీస్ బలగాల్ని మోహరించి ప్రజలు కదలకుండా నిర్బందం ప్రయోగిస్తున్నారన్నారు. అరెస్టులు, కేసులు, నిర్బంధాల వల్ల ప్రజా పోరాటాలు ఆగవన్నారు. మరింత చైతన్యంతో ప్రజలు తిరగబడే పరిస్థితి రాకుండా ప్రభుత్వమే బాధ్యత వహించాలని సూచించారు. ప్రజల న్యాయమైన పోరాటానికి ఈ ప్రాంతంలోని కార్మిక వర్గం కూడా మద్దతుగా నిలుస్తుందని పేర్కొన్నారు. సీపీఐ(ఎం), సీఐటీయూలు ప్రజాందోళనలో పాల్గొంటాయన్నారు. సీపీఐ(ఎం) సంగారెడ్డి జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.రాజయ్య, అతిమేల మాణిక్ మాట్లాడుతూ ప్రజాభిప్రాయం సేకరించకుండా ఏకపక్షంగా ప్యారానగర్‌లో డంపింగ్ యార్డ్‌ను పెట్టడం అప్రజాస్వామికమన్నారు. నివాస గ్రామాలకు రోడ్డు వేసుకునేందుకు అనుమతులివ్వడని అటవీ శాఖ అధికారులు డంపింగ్‌యార్డ్ కోసం మాత్రం రాత్రికిరాత్రే చెట్లు నరికి రోడ్డు వేసేందుకు అనుమతి ఎలా ఇస్తారని ప్రశ్నించారు. డంపింగ్ యార్డ్ వల్ల ఏలాంటి పర్యావరణం దెబ్బతినదంటూ పీసీబీ అధికారులు అనుమతులివ్వడం బాధ్యతారాహిత్యమన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు నాగేశ్వర్, రాయిని లలిత, ప్రజా సంఘాలు, సీఐటీయూ నాయకులు పాండురంగారెడ్డి, నాయిని నర్సింహ్మారెడ్డి, సునీత, వీరస్వామి, శ్రీధర్‌రెడ్డి, బాస్కర్‌రెడ్డి, శేఖర్, లక్ష్మణ్, తలారీ శ్రీను, వెంకటేశ్, సదాశివరెడ్డి పాల్గొన్నారు.

# నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపిన తపాలా ఉద్యోగులు



సంగారెడ్డి,భారత శక్తి ప్రతినిధి, ఫిబ్రవరి 19 :పోస్టల్ జెసిఏ పిలుపు మేరకు దశల వారి పోరాట కార్యక్రమంలో భాగంగా నల్ల బ్యాడ్జిలు ధరించి పోస్ట్ ఆఫీస్ 2023 చట్టాన్ని ఉపసంహారించుకోవాలని, న్యాయమైన డిమాండ్ల సాధన కొరకు సంగారెడ్డి ప్రధాన కార్యాలయం ముందు తపాలా ఉద్యోగులు నిరసన కార్యక్రమం చేపట్టారు.ఆల్ ఇండియా పోస్టల్ జె సి ఏ పిలుపుమేరకు సంగారెడ్డి డివిజన్ పరిధిలోని అన్ని పోస్ట్ ఆఫీస్ లలో నల్ల బ్యాడ్జీలు ధరించి పోస్టల్ ఉద్యోగులు విధులు నిర్వహించారు.ఈ సందర్భంగా పోస్టల్ జేసిఏ నాయకులు శ్రీనివాస్ గౌడ్, విజయ్ కుమార్, వనజ, పరమేశ్వేర్ , వినోద్ , శ్రీనివాస్ తదితరులు మాట్లాడుతూ పోస్టల్ యాక్ట్ 2023 చట్టం ప్రకారం పోస్టల్ వ్యవసను ప్రైవేటీకరణకు పూనుకున్న వైఖరిని కేంద్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని, అలాగే ఓల్డ్ పెన్షన్ పునరుద్ధరించాలని, ఆర్ఎంఎస్ వ్యవస్థను మరియు ఎంఎంఎస్ వ్యవస్థను కనుమరుగు చేయడానికి ప్రయత్నిస్తున్న వైఖరిని విరమించుకోవాలని ఈ సందర్భంగా వారు మూకుమ్మడిగా డిమాండ్ చేశారు.సంగారెడ్డి హెడ్ పోస్ట్ ఆఫీస్ లో నల్ల బ్యాడ్జీలతో విధులు నిర్వహిస్తూ తపాలా ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు.మూడు రోజులపాటు నల్ల బ్యాడ్జి లు ధరించి నిరసన కార్యక్రమం ఉంటుందని విధుల్లో పాల్గొంటూనే తమ నిరసనను వ్యక్తం చేస్తున్నట్టు జే సి ఏ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎఫ్ పి ఈ, ఎఫ్ ఎన్ పి ఓ , బి పి ఈ ఏ , జీ డి ఎస్ యూనియన్ లకు చెందిన జే సి ఏ నాయకులు పోస్టల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని మంచిర్యాల పట్టణంలో నెలకొల్పాలి

మంచిర్యాల ఫిబ్రవరి 19(భారత శక్తి):బీసీ సమాజ్ మంచిర్యాల కార్పొరేషన్ కమిటీ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలవేసి జయంతోత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నరెడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ బహుజన రాజు చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని మంచిర్యాల జిల్లా హెడ్ క్వార్టర్ అయినటువంటి మంచిర్యాల పట్టణంలో నెలకొల్పుటకు అనుమతించాలని సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు.ఛత్రపతి శివాజీ మహారాజ్ ఏ విధంగా నైతే హిందూ రాజస్థాపనకై పోరాటం చేసిండో అదేవిధంగా వారి స్ఫూర్తితోనే బీసీ రాజ్యాధికార స్థాపనకు బీసీ సమాజ్ యావత్ బిసి సమాజాన్ని ఏకం చేసి బిసి రాజ్యాధికారం దిశగా పోరాటాలను కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ సీనియర్ నాయకులు



బొలిశెట్టి లక్ష్మణ్ బియ్యాల సత్తయ్య పోరండ్ల శ్రీనివాస్ సల్ల విజయ్ కుమార్ జక్కం రవీందర్ గుమ్మల సుదర్శన్ బిరుదు రాజు శ్రీధర్ రాజు వెన్నంపల్లి మురళి గుండ్ల లక్ష్మణ్ బీసీ సమాజ్ మహిళా నాయకురాలు ఆకుతోట పద్మాదేవి వీణవంక నాగలక్ష్మి చెన్నూరు ఉమాదేవి తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి భూమి పూజ



మందమర్రి టౌన్, ఫిబ్రవరి 19( భారత శక్తి): ముదిరాజుల ఆరాధ్య దైవమైన శ్రీ పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణం కొరకు బుధవారం భూమి పూజ చేశారు. మందమరి పట్టణంలోని సి ఈ ఆర్ క్లబ్ పక్కన గల స్థలంలో పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణ కొరకు భూమి పూజ చేశారు.

ఈ పూజా కార్యక్రమంలో పెద్ద ఎత్తున ముదిరాజ్ కుల బాంధవులు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో నెల్లి రాజలింగు ( ఆలయ కమిటీ చైర్మన్ ) గరిగే సుమన్ ( ఆలయ కమిటీ అధ్యక్షులు ) మంచిర్యాల జిల్లా యూత్ (ప్రెసిడెంట్ ) గౌరవ అధ్యక్షులు సంకేపల్లి ప్రభాకర్, ముల్కలపల్లి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి కట్ల శ్రీనివాస్, ముఖ్య సలహాదారులు పిల్లి మల్లయ్య అంకం కొమురయ్య, ఉపాధ్యక్షులు అంకం రాములు,పోలు సంపత్ కందుల ఓదెలు,కట్ల తిరుపతి కనకట్ల స్వామి, కోశాధికారులు భీమరి సదానందం పిల్లి మల్లేష్, సహాయ కార్యదర్శిలు గోగుల లక్ష్మణ్, పోలు కుమారస్వామి కోళ్ల వెంకట్, ప్రచార కార్యదర్శులు బండారి రాజు గణవేని స్వామి నీలి తిరుపతి పోలు కార్తీక్,( జిల్లా అధ్యక్షులు) గరగంటి కొమురయ్య, లీగల్ అడ్వైజర్ దాసరపు రాజు, బిట్టూరుపల్లి అధ్యక్షుడు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# పెద్దగట్టు జాతరను సీసీటీవీ కెమెరాల కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ నుండి జాతర ను పరిశీలించిన మల్టీ జోన్ 2 ఐజి సత్యనారాయణ

### జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ని, విధులు నిర్వర్తిస్తున్న పోలీసులను అభినందించిన ఐజి





సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) ఫిబ్రవరి 19:సూర్యాపేట జిల్లా దురాజుపల్లి పెద్దగట్టు శ్రీ లింగమంతుల స్వామి జాతర సందర్భంగా బుధవారం మల్టీ జోన్ 2 ఐజి సత్యనారాయణ సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ తో కలిసి జాతరలో పోలీసు బందోబస్తును, జాతర సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ జాతరలో ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తు, పార్కింగ్, వాహనాల మళ్లింపు, కమాండ్ కంట్రోల్స్ సెంటర్, సిబ్బంది భోజనం వసతి, సీసీటీవీ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్, పోలీస్ కంట్రోల్ రూం, హెల్ప్ లైన్ సెంటర్, క్రైమ్ డైటెక్షన్ టీమ్స్, షీ టీమ్స్ ఏర్పాటు, జాతర సరళి వివిధ అంశాలను ఐజి కి వివరించారు.ఐ జి సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రెండవ అతిపెద్ద జాతరైన దురాజ్ పల్లి పెద్దగట్టు జాతరను జిల్లా పోలీస్ శాఖ సమర్థవంతంగా విజయవంతంగా నిర్వహిస్తుందని అన్నారు.వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా రక్షణ పరంగా జిల్లా పోలీస్ శాఖ కట్టుదిట్టంగా అన్ని ఏర్పాట్లు చేసిందని జిల్లా ఎస్పీని మరియు జిల్లా పోలీస్ సిబ్బందిని ఈ సందర్భంగా అభినందిస్తున్నానన్నారు ఐదు రోజులపాటు జరుగుతున్న ఈ జాతరలో ఎలాంటి దొంగతనాలు జరగకుండా ముందస్తుగా జాగ్రత్తలు తీసుకొని ప్రత్యేక టీమ్స్ ఏర్పాటు చేసి దొంగతనాలు చోటు చేసుకోకుండా నివారించారు. ముందస్తు చర్యలు తీసుకోవడం వల్ల జాతీయ రహదారిపై ఎలాంటి ట్రాఫిక్ జామ్ అవలేదని తెలిపారు. వాహనాల మళ్లింపు వల్ల ఎవరు అసౌకర్యానికి గురవలేదని మహిళా భద్రత లో భాగంగా 50 మంది పోలీసు సిబ్బందితో షీ టీం బృందాలు ఏర్పాటు, అనుమానితులను గుర్తించడానికి ప్రత్యేక టీమ్స్ ఏర్పాటు మంచి ఫలితానిచ్చినదని అన్నారు.

భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన వాహనాల మళ్లింపులను, ట్రాఫిక్ పాయింట్ లను, క్యూ లైన్ లను భక్తులు, ప్రజలు, వాహనదారులు సద్వినియోగం చేసుకుని పోలీస్ వారికి సహకరించారని ధన్యవాదాలు తెలిపారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి జాతర నలుదిశలా పరిశీలించారు. అనంతరం దైవదర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఐజి ని ఎస్పీ ని సన్మానించి పెద్దగట్టు జాతర జ్ఞాపికను అందించారు. కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ జనార్ధన్ రెడ్డి, సూర్యాపేట సబ్ డివిజన్ డిఎస్పి రవి, సూర్యాపేట రూరల్ సిఐ రాజశేఖర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణం, సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వీర రాఘవులు, స్థానిక ఎస్సైమహేశ్వర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు జిల్లాకు రానున్న ఏపీ మాల వెల్ఫేర్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పి.విజయ్ కుమార్

కడప, ఫిబ్రవరి 19(భారత శక్తి ) : రెండు రోజుల జిల్లా పర్యటనలో భాగంగా.. ఏపీ మాల వెల్ఫేర్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పి.విజయ్ కుమార్ బుధవారం రాత్రి కడపకు రానున్నట్లు జిల్లా ఎస్సి కార్పొరేషన్ ఈడీ రాజ్యలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు.బుధవారం అనంతపురం జిల్లాలో పర్యటనా కార్యక్రమాన్ని ముగించుకుని రాత్రికి కడప ఆర్%ఢ%బి గెస్ట్ హౌస్ చేరుకుంటారు. గురువారం ఉదయం 10 నుంచి 11 గంటల వరకు ఎస్సి నాయకులతో ముఖాముఖి నిర్వహిస్తారు. ఉదయం 11 గం. నుండి మధ్యాహ్నం 1 గంట వరకు కలెక్టరేట్ లోని ఎస్సి కార్పొరేషన్ కార్యాలయంలో ఉద్యోగులతో సమావేశం నిర్వహిస్తారు. అదే సమయంలో జిల్లా కలెక్టర్ తో సమావేశం అవుతారు. మధ్యాహ్నం 3.30 నుండి 4 గంటల వరకు ప్రెస్ మీట్ నిర్వహిస్తారని.. ఎస్సి కార్పొరేషన్ ఈడీ రాజ్యలక్ష్మి ఆ ప్రకటనలో తెలిపారు.

# రేవంత్‌కు రియల్‌ఎస్టేట్ తప్ప స్టేట్ గురించి పట్టదు...

రంగారెడ్డి జిల్లా, ఫిబ్రవరి 19: తొందరలోనే స్టేషన్ ఘన్‌పూర్‌లో ఉపఎన్నిక రాబోతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ (సంచలన ప్రకటన చేశారు. మంగళవారం ఆమన్‌గల్‌లో బీఆర్ఎస్ నేతృత్వంలో రైతు మహాధర్నాలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. రేవంత్ రెడ్డి  కొండగల్‌కు వలసపోయారంటూ వ్యాఖ్యలు చేశారు. "రేవంత్ రెడ్డి అత్తగారి ఊరికి వచ్చినా... వారికి ఏమైనా చేశారా అని చూద్దాం అని వచ్చిన" అని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతు రారాజుగా ఉండేవాడని తెలిపారు. ఎవ్వరూ అప్పు అడిగే పరిస్థితి లేకుండే అని.. ప్రతీ సీజన్‌లో టింగ్ టింగ్‌మని రైతు బంధు పడేదన్నారు. కానీ.. రేవంత్ టింగ్ టింగ్ అనకుండా బ్యాంక్ వాళ్ళు తీసుకుపోతారన్నారు. రైతుకు కులం మతం ఉ ఒడదన్నారు. 70 లక్షల రైతులకు బీఆర్ఎస్ రైతు బంధు వేశారని.. 73 వేల కోట్ల రూపాయలు అకౌంట్స్‌లో కేసీఆర్ వేశారని తెలిపారు. ప్రజలు మోసం చేస్తేనే నమ్ముతారని రేవంత్ రెడ్డి అన్నారన్నారు. ముఖ్యమంత్రి ఇన్ని తిట్లు తినంగా తానెప్పుడూ చూడలేదన్నారు.

బీసీ డిక్లరేషన్ పేరుతో బీసీలను మోసం చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో 430 మంది రైతులు రాష్ట్రంలో ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. పేద పిల్లలు ఉన్నత చదువులు చదవాలని గురుకులాలు పెడితే.. రేవంత్‌కు వాటిని నడపడం చాత కావడం లేదన్నారు. అన్ని వర్గాల వారు ఈ దరిద్రపు పాలనలో విసిగి ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. ఇపుడు లోకల్ బాడీ ఎన్నికలు వస్తున్నాయి కనుక రైతు భరోసా అని మోసం చేస్తున్నారన్నారు. రేవంత్ ఎకరాకు 17 వేల రూపాయల చొప్పున బాకీ ఉన్నారని.. కానీ ఈసారి మోసపోతే ఇక బాగు చేసే వారు ఉండరన్నారు.



కాంగ్రెస్ వాళ్లు ఇంటికి వస్తే నిలదీయాలని అన్నారు. గతంలో రేవంత్ కుటుంబానికి 500 ఎకరాలు ఉండేవని.. ఇపుడు మరో 1000 ఎకరాలు చేసుకున్నారని వమిర్శించారు. రేవంత్‌కు రియల్ ఎస్టేట్ తప్ప స్టేట్ గురించి పట్టదన్నారు. రుణమాఫీకి పైసలు లేవని.. పాల రైతులకు పైసలు లేవని కానీ మాటలు మాత్రం కోటలు దాటుతాయని దుయ్యబట్టారు. ఇక్కడ లంకె బిందెలు లేవని రేవంత్ అంటున్నారని.. లంకె బిందెల కోసం ఎవరు తిరుగుతారో అందరికీ తెలుసన్నారు. రేవంత్ పతనం ఆయన అత్తగారి ఊరైన కల్వకుర్తి నుంచి ప్రారంభంకావాలని కేటీఆర్ పేర్కొన్నారు.

టకి టకీ పడతాయి అని అన్నారు కానీ ఎవ్వరికీ పడలేదని విమర్శించారు.

%12 కాలాల పాటు 73 వేల కోట్లు రైతుల అకౌంట్‌లలో వేసిన ఘనుడు కేసీఆర్ అని చెప్పుకొచ్చారు. ఇప్పుడు రేవంత్ దొంగ మాటలు.. మోసం మాటలు చెప్పి మొండి చెయ్యి చూపారని మండిపడ్డారు. సోనియాగాంధీ జన్మదినం రోజు వరకు రుణమాఫీ అన్నారని.. రెండు జన్మదిన వేడుకలు అయిపోయాయన్నారు. 35 సార్లు ఢిల్లీ వెళ్లారని..35 పైసలు కూడా తెలంగాణకు తీసుకురాలేదని దుయ్యబట్టారు. రైతుల కుటుంబాలవి.. రేపో మాపో పుస్తెల తాడు

# ఏకశిలా చిల్డ్రన్ పార్క్‌లో అడ్వెంచర్ కయాకింగ్ లో పాల్గొన్న ఈవీ శ్రీనివాస్ రావు



భారతశక్తి ప్రతినిధి, హనుమకొండ, ఫిబ్రవరి 19:వరంగల్ ఖిలా వరంగల్ మధ్యకోటలో గల ఏకశిలా చిల్డ్రన్ పార్క్‌లో అడ్వెంచర్ యాక్టివిటీస్‌లో భాగంగా సామాజిక వేత్త,రెడ్ క్రాస్ రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈ.వి. శ్రీనివాస్ రావు,ప్రఖ్యాత పర్వతారోహకురాలు పడమటి అన్వితారెడ్డితో కలిసి కయాకింగ్‌లో పాల్గొన్నారు. నేడు గుండు చెరువు సుందర పరిసరాల్లో కయాకింగ్ శిక్షణ నిర్వహించగా,ఇందులో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సామాజిక వేత్త ఈ.వి. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, కాయాకింగ్ లాంటి అడ్వెంచర్ యాక్టివిటీస్ పిల్లల్లో ధైర్యం, సమయస్ఫూర్తి,ఒత్తిడిని ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంపొందిస్తాయన్నారు.శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యాన్ని కూడా పెంచేందుకు ఇవి ఎంతో ఉపయోగపడతాయన్నారు. అంతేకాక,ప్రకృతిని ప్రేమించే అలవాటు కూడా అలవడుతుందని అయన పేర్కొన్నారు.అన్వితారెడ్డి మాట్లాడుతూ ఈ తరహా అడ్వెంచర్ యాక్టివిటీస్ యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా, ప్రకృతి పరిరక్షణపై అవగాహన పెంచేందుకు దోహదపడతాయని అన్నారు.తొలిసారి కయాకింగ్ చేస్తున్న విద్యార్థుల్లో ఉత్సాహం చూడటం నాకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు.ఇటువంటి అనుభవాలు వారి జీవితానికి విలువైన పాఠాలను నేర్పిస్తాయన్నారు.తన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్న పడమటి అన్వితారెడ్డి,పర్వతారోహణ ద్వారా ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటూ ముందుకు సాగిన అనుభవాలను వివరించారు.

# భూముల రిసర్వే పకడ్బందీగా నిర్వహించాలి:జాయింట్ కలెక్టర్ అదితి సింగ్

కడప- ఫిబ్రవరి,19(భారత శక్తి ): జిల్లాలో భూముల రిసర్వే వేగవంతం గా, పకడ్బందీగా నిర్వహించి నివేదికలు సమర్పించాలని జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అన్నారు.బుధవారం విజయవాడ నుండి భూముల రిసర్వే పై అదనపు సీసీఎల్ఏ నక్కల ప్రభాకర్ రెడ్డితో కలసి సీసీఎల్ఏ జి. జయలక్ష్మి అన్ని జిల్లాల జాయింట్ కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా సీసీఎల్ఏ జి. జయలక్ష్మి మాట్లాడుతూ జిల్లాల్లో భూముల రిసర్వే పై ప్రత్యేక శ్రద్ధ వహించి పకడ్బందీగా నిర్వహించాలని, నివేదికలు పంపాలని, నివేదికల ఆధారంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ విషయంపై క్షేత్ర స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అన్నారు. భూముల రిసర్వే ప్రక్రియ రెవెన్యూ శాఖ లో అతి ముఖ్యమైన అంశమని అన్నారు. ఎలాంటి జాప్యం, నిర్లక్ష్యం వహించారాదని అన్నారు.సీసీఎల్ఏ వీడియో కాన్ఫరెన్స్ ముగిసిన అనంతరం కడప కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాల్ లో జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ... ప్రభుత్వం నుండి ప్రజలకు అందాల్సిన పౌర సేవలు సంతృప్తి స్థాయిలో అందాలనే ప్రభుత్వ లక్ష్యం మేరకు ప్రతి ఒక్కరు నిబద్ధతతో పనిచేయాలన్నారు. రెవెన్యూ శాఖ లో ఎక్కడా కూడా పెండింగ్ అంశాలు లేకుండా చూడాలన్నారు. జిల్లాలో భూముల రిసర్వే వేగవంతంగా, పకడ్బందీగా నిర్వహించి నివేదికలు సమర్పించాలని అన్నారు.




భూముల రిసర్వే లో రెవెన్యూ, సర్వే ల్యాండ్ శాఖల అధికారులు నేరుగా రైతుల వద్దకే వెళ్లి వివరాలు సేకరించి, రికార్డులను పరిశీలించి నివేదికలు తయారు చేయాలని అన్నారు. అధికారులు ఖచ్చితంగా క్షేత్ర స్థాయి కి వెళ్లి భూముల రిసర్వే పై అబ్సర్వేషన్ చేయాలని అన్నారు. భూ రికార్డు లను సంతృప్తి కరంగా ఏలాంటి లోటుపాట్లను లేకుండా అప్డేట్ చేయాలని అన్నారు.ఇందుకు ఆయా తహసీల్దార్, వి ఆర్ ఓ లు భాద్యత నివహించాలని అన్నారు. విలేజ్ బౌండరీ, గ్రౌండు బౌండరీ తప్పనిసరి గా చేయాలని అన్నారు.రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి ఖచ్చిత సమాధానము ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు, సర్వే ల్యాండ్ అధికారి, రెవెన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆగని మట్టి తవ్వకాలు, మితిమీరిపోతున్న ఇసుక మాఫియా



సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) ఫిబ్రవరి 19:హుజూర్ నగర్ నియోజకర్గంలో ఇసుక, మట్టి,అక్రమ రవాణా ఇష్టారాజ్యంగా సాగుతోంది. కొందరు అధికార పార్టీ నాయకులకు మరియు అవినీతి అధికారులకు అక్రమ సంపాదన కు మట్టి,ఇసుక మార్గమైంది. హుజూర్ నగర్ మండలం లోని వేములూరి వాగు పరివాహక ప్రాంతంలోని శ్రీనివాస పురం, లింగగిరి, సర్వారం గ్రామాలలో ఇసుక తవ్వకాలు జరిపి ట్రాక్టర్ల ద్వారా హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధి లోని సీసీ రోడ్ల నిర్మాణం కోసమని బూటకపు మాటలు చెప్పుకుంటూ ప్రైవేటు వెంచర్లకు, నిర్మాణాలకు ఇతరులకు తరలిస్తూ డంపింగ్ చేసి మరీ అమ్మకాలు చేస్తూ ఇసుక మాఫియా లక్షలాది రూపాయల ప్రభుత్వ సొమ్ము దోచుకుంటున్నారు. వేములూరి వాగు నుండి సుమారు సంవత్సర కాలంగా ఇష్టానుసారంగా ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నా అధికార యంత్రాంగం చూసి చూడనట్లు వ్యవహరిస్తుంది. ట్రాక్టర్లులోకి దిగని ప్రాంతంలోకి ఎడ్లబళ్ళు, ఆటోలను దించి వాటి ద్వారా ఇసుకను నిల్వ చేసి రాత్రి వేళల్లో ట్రాక్టర్ల ద్వారా అమ్మకాలు జరిపి ఇసుకాసురులు వేలాది రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారు. బైపాస్ రోడ్ లకు మట్టి పేరుతో రామస్వామి గట్టు వద్ద, ఎర్రగట్టు శివారు లలో భారీ కందకాలు పెడుతూ భారీ ట్రిప్పర్లతో నూతన వెంచర్లకు మరియు నూతన రైస్ మిల్ నిర్మాణాలకు అమ్మకాలు చేస్తూ ప్రజా ధనాన్ని దోచుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా ఇసుక అక్రమ రవాణాపై, మట్టి మాఫియా పై ముక్కుబడిగా తనిఖీలు చేసి చేతులు దులుపుకుంటున్నారు. అధికార పార్టీ నాయకుల సహకారం రెవిన్యూ పోలిస్ అధికారుల అండదండలతోనే అడ్డూ,అదుపూ లేని ఇసుక, మట్టి అక్రమ తరలింపు జరుగుతుందని విమర్శలున్నాయి. ఇప్పటికైనా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# కులగణన రీ సర్వేలో కేటీఆర్ పాల్గొనాలి..

సిరిసిల్ల టౌన్, ఫిబ్రవరి 19: విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ, కులగణనలో పాల్గొన లేదన్న అపవాద ఉందని, ఆ అపవా దును తొలగించుకునేందుకు కులగణన రీ సర్వేలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ పాల్గొన్నాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్షహన్మండ్లు అన్నారు. మంగళవారం సిరిసిల్ల పట్టణం బీసీ భవన్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ కులగణనలో తప్పులు తడకలు ఉన్నాయని, తూతూ మంత్రంగా సర్వే చేసి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపి కాంగ్రెస్ ప్రభుత్వం చేతులు దులుపుకోవాలని చూస్తోందని అసెంబ్లీ సమావేశంలో కేటీఆర్ ప్రస్తావించారని అన్నారు. బీసీలు దీని ద్వారా నష్టపోతున్నారని అసెంబ్లీలో బిల్లు పెట్టి చట్టం తీసుకురావాలని కేటీఆర్ డిమాండ్ చేశారని, బీసీల పక్షాన మాట్లాడినందుకు కేటీఆర్‌కు బీసీల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. కులగణన రీ సర్వేలో కేటీఆర్ పాల్గొని తన చిత్తశుద్ధి నిరూపించుకోవాలని కోరారు. గతంలో కులగణనలో పేర్లు నమోదు చేసుకోని వారు ప్రభుత్వం ఈనెల 28 వరకు చేపడు తున్న రీ సర్వేలో పాల్గొని కులగణనను



# ఆటగాళ్లలో ఆ దూకుడేది..: భారత్,పాక్ జట్లపై అఫ్రిదీ వ్యాఖ్యలు

3 2025 ఇంటర్నెట్‌డెస్క్: ఛాంపియన్స్ ట్రోఫీ మొదలైంది. మరికొన్ని రోజుల్లో భారత్-పాక్ తలపడనున్నాయి. ఈ మ్యాచ్ టోర్నీకే ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. తాజాగా దాయాదుల పోరుపై మాజీ ఆటగాళ్లు షాహిద్ అఫ్రిదీ, యువరాజ్ సింగ్, ఇంజిమామ్, సిద్ధూ పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఓ స్పోర్ట్స్ ఛానెల్‌లో నిర్వహించిన చర్చా కార్యక్రమంలో అఫ్రిదీ మాట్లాడుతూ గతంలో భారత్-పాక్ మ్యాచ్ అంటే కనిపించే దూకుడు ఇప్పుడు లేదని.. అభిప్రాయవడ్డారు. "నేటితరం ఆటగాళ్లందరూ మెక్‌డొనాల్డ్స్, కేఎఫ్‌సీ తరంవాళ్లు" అని వ్యాఖ్యానించాడు.



మాజీ ఆటగాడు ఇంజిమామ్ ఉల్ హక్ స్పందిస్తూ.. "అసలీ విరోధం భారత్-పాక్ మధ్యే ఎందుకు..?పొరుగునే శ్రీలంక, బంగ్లాదేశ్ ఉన్నాయి. ఇది ఎవరితో అయినా కావచ్చు. మొదట్లో రెండూ (భారత్-పాక్) ఒకే దేశం. ఇరు దేశాల మధ్య ప్రేమాభిమానాలున్నాయి. ఎంత ఎక్కువ ప్రేమిస్తామో.. అంత ఎక్కువ వైరాలు వస్తాయి" అని వ్యాఖ్యానించారు. దీనికి సంబంధించిన క్లిప్‌ను స్టార్‌స్పోర్ట్స్ ఛానెల్ ఎక్స్‌ఖాతాలో పోస్టు చేశాయి.

ఇటీవల పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తమ జట్టును ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీని గెలవాలని కోరారు.

1990ల్లో ఐసీసీ టోర్నీల నుంచి భారత్-పాక్ మధ్య క్రికెట్‌లో చిరకాల వైరం కొనసాగుతోంది. 2021లో దుబాయ్‌లో జరిగిన టీ20 ప్రపంచకప్‌లో పాక్ చివరిసారిగా భారత్‌పై విజయం సాధించింది. ఆ తర్వాత జరిగిన కీలక టోర్నీల్లో మాత్రం ఓటమి పాలైంది.

# ఐదుగురు స్పిన్నర్లా..? కాస్త ఎక్కువే: టీమ్‌ఇండియా జట్టుపై దినేశ్ కార్తిక్

ఛాంపియన్స్ ట్రోఫీ ( కోసం ప్రకటించిన టీమ్‌ఇండియా జట్టులో ఐదుగురు స్నిన్లర్లకు చోటు కల్పించిన విషయం తెలిసిందే. చివరి నిమిషంలో జట్టులో బీసీసీఐ మార్పులు చేసింది. వరుణ్ చక్రవర్తి కోసం యశస్వి జైస్వాల్‌ను పక్కనపెట్టారు. దీంతో జట్టులో స్పిన్నర్ల సంఖ్య ఐదుకు చేరింది. దీనిపై మాజీ క్రికెటర్ దినేశ్ కార్తిక్ అసంతృప్తి వ్యక్తంచేశాడు. ఇది కాస్త ఎక్కువ అంటూ వ్యాఖ్యలు చేశాడు.



ఛాంపియన్స్ ట్రోఫీ టీమ్‌ఇండియా జట్టులో ప్రస్తుతం స్పిన్నర్లు అక్షర్ పటేల్, కుల్‌దీప్ యాదవ్, రవీంద్ర జడేజా, వరుణ్ చక్రవర్తి, వాషింగ్టన్ సుందర్ ఉన్నారు. వీరిలో అక్షర్, జడేజా, సుందర్‌లు స్పిన్ ఆల్‌రౌండర్లు కాగా.. మిగతా ఇద్దరూ స్పెషలిస్టు స్పిన్నర్లు. "జట్టులో ఐదుగురు స్పిన్నర్లు ఉండటం కొంచెం ఎక్కువే అని నా అభిప్రాయం. నలుగురే ఉంటారని నేను అనుకున్నాను. అయితే.. ఓపెనర్ స్థానంలో మరో స్పిన్నర్‌ను జోడించారు. దీంతో ఏం చేస్తారో నాకైతే కచ్చితంగా తెలియదు" అని ఓ క్రీడా ఛానల్‌తో డీకే విశ్లేషించాడు. ఇంతమంది స్పిన్నర్లు ఉండటంతో.. ఏ కాంబినేషన్‌తో ముందుకెళ్లాలనే దానిపై జట్టు యాజమాన్యంలో అనిశ్చితి ఉంటుందని పేర్కొన్నాడు.


ఇక జట్టుకు దూరమైన బుమ్రా స్థానంలో హర్షిత్ రాణా కంటే.. మహమ్మద్ సిరాజ్‌ను తీసుకుని ఉంటే బాగుండేదని డీకే అన్నాడు. బుమ్రా స్థానంలో రాణాకు చోటు కల్పించిన సెలక్షన్ కమిటీ.. సిరాజ్‌ను నాన్‌ట్రావెలింగ్ సబ్‌స్టిట్యూట్‌గా ఎంచుకుంది. "అనుభవం పరంగా చూస్తే సిరాజే సరైన ప్రత్యామ్నాయం. అయితే.. ఇంగ్లండ్‌పై హర్షిత్ రాణా చక్కగా రాణించాడు. అతడి ఆట తీరు భారత శిబిరాన్ని ఆకట్టుకొని ఉండొచ్చు. అందుకే సిరాజ్ కంటే అతడి వైపే మొగ్గు చూపించి ఉంటుంది" అని కార్తిక్ అన్నాడు.

ఇక ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా టీమ్‌ఇండియా తన తొలి మ్యాచ్ బంగ్లా (%×చీణ జం దీూచీ%) తో ఆడేందుకు సిద్ధమవుతోంది. దుబాయ్ వేదికగా ఈనెల 20న ఈ మ్యాచ్ జరగనుంది. ఆ తర్వాత అందరూ ఆసక్తికగా ఎదురుచూసే భారత్ %జం% పాకిస్థాన్ ) మ్యాచ్ 23న ఉడనుంది.



# అతడికేనా వీవీఐపీ ట్రీట్‌మెంట్.. మేమేమైనా భారత్‌కు ఆడుతున్నామా?: పాక్ పేసర్ అసహనం

: ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ కి పాకిస్థాన్ ఆతిథ్యం ఇస్తోంది. న్యూజిలాండ్‌తో కరాచీ వేదికగా ఇవాళ మొదటి మ్యాచ్ జరగనుంది. అయితే, గాయం కారణంగా ఈ ట్రోఫీకి పాక్ యువ బ్యాటర్ సయీమ్ ఆయుబ్ దూరమైన సంగతి తెలిసిందే. అతడిని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు లండన్ పంపించి చికిత్స అందిస్తోంది. దీంతో పీసీబీ తీరుపై ఆ జట్టు పేసర్ హసన్ అలీ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించాడు. యువ బ్యాటర్‌కు వీవీఐపీ ట్రీట్‌మెంట్ ఇవ్వడంపై విరుచుకుపడ్డాడు. ప్రతిఒక్కరినీ సమానంగా చూడాల్సిన బాధ్యత పీసీబీపై ఉందన్నాడు.



"సయీబ్ ఆయుబ్ గాయపడ్డాడు. అతడు జట్టులోని ఆటగాడు. అతడిని లండన్ పంపించారు. మరి నేను 2020లో టీమ్ సభ్యుడిని కాదా? ఇతర క్రికెటర్లు ఎవరైనా గాయపడినప్పుడు జట్టు సభ్యులుగా చూడరా? వారేమైనా భారత్‌కు ఆడే ప్లేయర్లా? మీరు సయీమ్‌కు వీవీఐపీ ట్రీట్‌మెంట్ ఇప్పిస్తున్నారు. భవిష్యత్తులో మరే ఆటగాడైనా గాయపడితే ఇలానే స్పందిస్తారా? అలా జరగదు. మీ ఉద్దేశం ఏంటో మాకు అర్థంకావడం లేదు. సయీమ్ కోలుకొని త్వరగా రావాలని ప్రార్థిస్తున్నా. ఇక్కడ నాకేమీ అతడిపై ద్వేషం లేదు. పాక్‌ను గెలిపిస్తాడని ఆశిస్తున్నా. ఇక్కడో విషయం చెబుతున్నా. పైకి ఎగిసినది ఏదైనా సరే కిందికి పడిపోవాల్సిందే. అలాగే సయీమ్ మళ్లీ మళ్లీ గాయాలపాలైతే మాత్రం ప్రతిసారీ ఇలాంటి వీవీఐపీ ట్రీట్‌మెంట్ ఇప్పిస్తారా? పీసీబీ అలా ఎప్పటికీ చేయదు" అని హసన్ వ్యాఖ్యానించాడు.

ఫిట్‌గానే రచిన్ రవీంద్ర?

ముక్కోణపు సిరీస్‌లో న్యూజిలాండ్ ఆల్‌రౌండర్ రచిన్ రవీంద్ర తీవ్రంగా గాయపడ్డాడు. అతడి నుదిటిని బంతి బలంగా తాకింది. రక్తం రావడంతో మైదానం వీడాడు. ఇప్పుడు తొలి మ్యాచ్‌లో పాక్‌తో తలపడేందుకు కివీస్ సిద్ధమైంది. రచిన్ కూడా ఫిట్‌నెస్ సాధించాడని తెలుస్తోంది. నుదిటికి బ్యాండేజ్ వేసుకొని ఉన్న ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. ఒకవేళ అతడు తుది జట్టులో లేకపోతే దేవన్ కాన్వేతో కలిసి విల్‌యంగ్ ఇన్నింగ్స్‌ను ప్రారంభిస్తాడు. ఇక పాకిస్థాన్ ఎక్కువగా కెప్టెన్ మహమ్మద్ రిజ్వాన్‌తోపాటు బాబర్ అజామ్, సల్మాన్ అఘాపై ఆధారపడుతోంది. బౌలింగ్‌లో పేస్ త్రయం షహీన్, నసీమ్, హారిస్ రవూఫ్ మంచి ఫామ్‌లోనే ఉన్నారు. అయితే, స్పిన్ విషయంలోనే కాస్త లోటు కనిపిస్తోంది.

# ఐదుగురు స్పిన్నర్లా..? కాస్త ఎక్కువే: టీమ్‌ఇండియా జట్టుపై దినేశ్ కార్తిక్


ఛాంపియన్స్ ట్రోఫీ కోసం ప్రకటించిన టీమ్‌ఇండియా జట్టులో ఐదుగురు స్నిన్లర్లకు చోటు కల్పించిన విషయం తెలిసిందే. చివరి నిమిషంలో జట్టులో బీసీసీఐ మార్పులు చేసింది. వరుణ్ చక్రవర్తి కోసం యశస్వి జైస్వాల్‌ను పక్కనపెట్టారు. దీంతో జట్టులో స్పిన్నర్ల సంఖ్య ఐదుకు చేరింది. దీనిపై మాజీ క్రికెటర్ దినేశ్ కార్తిక్ అసంతృప్తి వ్యక్తంచేశాడు. ఇది కాస్త ఎక్కువ అంటూ వ్యాఖ్యలు చేశాడు.

ఛాంపియన్స్ ట్రోఫీ టీమ్‌ఇండియా జట్టులో ప్రస్తుతం స్పిన్నర్లు అక్షర్ పటేల్, కుల్‌దీప్ యాదవ్, రవీంద్ర జడేజా, వరుణ్ చక్రవర్తి, వాషింగ్టన్ సుందర్ ఉన్నారు. వీరిలో అక్షర్, జడేజా, సుందర్‌లు స్పిన్ ఆల్‌రౌండర్లు కాగా.. మిగతా ఇద్దరూ స్పెషలిస్టు స్పిన్నర్లు. "జట్టులో ఐదుగురు స్పిన్నర్లు ఉండటం కొంచెం ఎక్కువే అని నా అభిప్రాయం. నలుగురే ఉంటారని నేను అనుకున్నాను. అయితే.. ఓపెనర్ స్థానంలో మరో స్పిన్నర్‌ను జోడించారు. దీంతో ఏం చేస్తారో నాకైతే కచ్చితంగా తెలియదు" అని ఓ క్రీడా ఛానల్‌తో డీకే విశ్లేషించాడు. ఇంతమంది స్పిన్నర్లు ఉండటంతో.. ఏ కాంబినేషన్‌తో ముందుకెళ్లాలనే దానిపై జట్టు యాజమాన్యంలో అనిశ్చితి ఉంటుందని పేర్కొన్నాడు.

ఇక జట్టుకు దూరమైన బుమ్రా స్థానంలో హర్షిత్ రాణా కంటే.. మహమ్మద్ సిరాజ్‌ను తీసుకుని ఉంటే బాగుండేదని డీకే అన్నాడు. బుమ్రా స్థానంలో రాణాకు చోటు కల్పించిన సెలక్షన్ కమిటీ.. సిరాజ్‌ను నాన్‌ట్రావెలింగ్ సబ్‌స్టిట్యూట్‌గా ఎంచుకుంది. "అనుభవం పరంగా చూస్తే సిరాజే సరైన ప్రత్యామ్నాయం. అయితే.. ఇంగ్లండ్‌పై హర్షిత్ రాణా చక్కగా రాణించాడు. అతడి ఆట తీరు భారత శిబిరాన్ని ఆకట్టుకొని ఉండొచ్చు. అందుకే సిరాజ్ కంటే అతడి వైపే మొగ్గు చూపించి ఉంటుంది" అని కార్తిక్ అన్నాడు.

ఇక ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా టీమ్‌ఇండియా తన తొలి మ్యాచ్ బంగ్లా (%×చీణ జం దీూచీ%) తో ఆడేందుకు సిద్ధమవుతోంది. దుబాయ్ వేదికగా ఈనెల 20న ఈ మ్యాచ్ జరగనుంది. ఆ తర్వాత అందరూ ఆసక్తికగా ఎదురుచూసే భారత్ %జం% పాకిస్థాన్ (%×చీణ జంగ్రూాఖ%) మ్యాచ్ 23న ఉండనుంది.

# త్వరలోనే 90 మీటర్ల త్రో



దిల్లీ: 90 మీటర్ల త్రో కల త్వరలోనే సాకారమవుతుందని భారత స్టార్ జావెలిన్ క్రీడాకారుడు, రెండు సార్లు ఒలింపిక్ పతక విజేత నీరజ్ చోప్రా అన్నాడు. "90 ప్లస్ మీటర్ల త్రో సాధ్యమవుతుందని నమ్ముతున్నా. కోచ్ జెలెజ్నీ నా ఆటలో కొన్ని సాంకేతిక సర్దుబాట్లు చేశాడు. అతని మార్పులు నాకు సహాయపడతాయని భావిస్తున్నా. జెలెజ్నీ నా నుంచి ఏం ఆశిస్తున్నాడో అర్థం చేసుకోగలిగా. పారిస్‌లో చాలా తక్కువ ఎత్తులో త్రో విసిరినట్లుగా చెప్పాడు. కొన్ని మార్పులు చేసుకోగలిగితే చాలా మెరుగవుతానని అనుకుంటున్నా" అని నీరజ్ అన్నాడు. తన భార్య హిమాని గురించి నీరజ్ మాట్లాడుతూ.. "ఆమె నాకు ముందే తెలుసు. ఆమెది క్రీడా కుటుంబ నేపథ్యం. హిమాని అమ్మా, నాన్న కబడ్డీ క్రీడాకారులు. ఆమె సోదరులు బాక్సర్లు, రెజ్లర్లు. మొదట్లో ఇద్దరం క్రీడాకారులుగా పరిచయమయ్యాం. తర్వాత ప్రేమలో పడ్డాం" అని వివరించాడు.

# ముంబయి మురిసె..

ముంబయి మురిసింది. ఈ సీజన్ మహిళల ప్రీమియర్ లీగ్‌లో తొలి విజయాన్నందుకుంది. నాట్‌సీవర్, హేలీ సత్తా చాటడంతో గుజరాత్‌ను ముంబయి ఓడించింది. అమేలియా కూడా ముంబయి గెలుపులో కీలక పాత్ర పోషించింది. టోర్నీలో వరుసగా అయిదో మ్యాచ్‌లోనూ ఛేదించిన జట్టే నెగ్గడం విశేషం.



వదోదర : ముంబయి ఇండియన్స్ అదరగొట్టింది. డబ్ల్యూపీఎల్‌లో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో 5 వికెట్ల తేడాతో గుజరాత్ జెయింట్స్‌ను ఓడించింది. హేలీ మాథ్యూస్ (3/16), అమేలియా కెర్ (2/22), నాట్‌సీవర్ (2/26) ధాటికి మొదట గుజరాత్ 20 ఓవర్లలో 120 పరుగులకే ఆలౌటైంది. హర్లీన్ డియోల్ (32బీ 31 బంతుల్లో 4ఐ4) టాప్ స్కోరర్. నాట్‌సీవర్ (57బీ 39 బంతుల్లో 11ఐ4) చెలరేగడంతో లక్ష్యాన్ని ముంబయి 16.1 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. హేలీకి 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు లభించింది.ముంబయి అలవోకగా...: నాట్‌సీవర్ కీలక ఇన్నింగ్స్ ఆడడంతో లక్ష్యాన్ని ముంబయి ఎలాంటి తడబాటు లేకుండా పూర్తి చేసింది. ఆరంభంలో ముంబయికి పరుగులు వేగంగా ఏమీ రాలేదు. 6 ఓవర్లకు స్కోరు 37/1. కానీ క్రమంగా జోరు పెంచిన నాట్‌సీవర్.. చకచకా బౌండరీలు బాదింది. అయితే యాస్తిక (8), హర్మన్‌ప్రీత్ (4) త్వరగానే ఔట్ కావడంతో ముంబయి 8 ఓవర్లకు 55/3తో నిలిచింది. కానీ ధాటిగా ఆడిన నాట్‌సీవర్.. గుజరాత్‌కు అవకాశం ఇవ్వలేదు. అమేలియా కెర్ (19)తో నాలుగో వికెట్‌కు 45 పరుగులు జోడించి ముంబయిని విజయానికి చేరువ చేసిన ఆమె... జట్టు స్కోరు 114 వద్ద అయిదో వికెట్‌గా వెనుదిరిగింది.

# ఎల్ఐసీ స్మార్ట్ పెన్షన్ ప్లాన్.. సింగిల్ పేమెంట్‌తో జీవితాంతం ఆదాయం

ఆర్థిక స్వేచ్ఛపై ప్రజల్లో అవగాహన పెరుగుతోంది. భవిష్యత్ కోసం ఇప్పటి నుంచే ప్రణాళికలు వేసుకోవడం పెరిగింది. ముఖ్యంగా పదవీ విరమణ చేసిన తర్వాత క్రమం తప్పకుండా ఆదాయం వచ్చేలా ముందస్తుగా ఏర్పాటు చేసుకుంటున్నారు. ఇలాంటి వారి కోసమే ప్రభుత్వరంగ జీవిత బీమా సంస్థ ఎల్ఐసీ 'స్మార్ట్ పెన్షన్ ప్లాన్' పేరిట కొత్త యాన్యుటీ ప్లాన్‌ను తీసుకొచ్చింది. సింగిల్ ప్రీమియంతో జీవితాంతం పెన్షన్ పొందొచ్చన్నమాట. సింగిల్ లైఫ్‌తో పాటు జాయింట్ లైఫ్ యాన్యుటీ సదుపాయాలను ఈ ప్లాన్ అందిస్తోంది.

ఎల్ఐసీ కొత్త పెన్షన్ ప్లాన్... నాన్ పార్టిసిపేటింగ్, నాన్ లింక్డ్, ఇండివిద్యువల్/ గ్రూప్, సేవింగ్స్, తక్షణ యాన్యుటీ ప్లాన్ (ప్లాన్ 879). వార్షికంగా, ఆరు నెలలు, మూడు నెలలు, నెలవారీ యాన్యుటీ చెల్లింపులు పొందొచ్చు. కొన్ని షరతులకు లోబడి పాక్షికంగా లేదా పూర్తిగా విత్‌డ్రా చేసుకునే సదుపాయం ఉంది. రుణ సదుపాయం కూడా ఉంది. నేషనల్ పెన్షన్ సిస్టమ్ సబ్‌స్క్రైబర్లు తక్షణ యాన్యుటీ పొందే వెసులుబాటును ఈ ప్లాన్ కల్పిస్తోంది.

పెన్షన్ ప్లాన్ పూర్తి వివరాలు

18 నుంచి 100 ఏళ్లలోపు (యాన్యుటీ ఎంపికను బట్టి) ఎవరైనా ఈ స్మార్ట్ పెన్షన్ ప్లాన్‌ను కొనుగోలు చేయొచ్చు.

ఈ ప్లాన్‌కు మార్కెట్‌తో సంబంధం లేదు. మార్కెట్ ఒడుదొడుకులతో సంబంధం లేకుండా మన సొమ్ముకు గ్యారెంటీ ఉంటుంది.

ఇందులో సింగిల్ లైఫ్‌తో పాటు జాయింట్ లైఫ్ కవర్ కూడా ఉంది. అంటే జీవిత భాగస్వామికి కూడా ఆర్థిక భద్రత అందించొచ్చు.

నెలవారీ వెయ్యి రూపాయలు, మూడు నెలలకు రూ.3వేలు, ఏడాదికి రూ.12వేలు చొప్పున కనీసం యాన్యుటీ పొందొచ్చు.

నెలవారీ, మూడు నెలలు, ఆరు నెలలు, ఏడాదికోసారి చొప్పున పాలసీదారుడు యాన్యుటీ చెల్లింపుల ఆప్షన్ ఎంచుకోవచ్చు.

కనీసం రూ.1 లక్ష వెచ్చించాల్సి ఉంటుంది. గరిష్ఠ కొనుగోలుపై పరిమితి లేదు (ఆమోదానికి లోబడి)

ఈ పాలసీకి ఫ్రీ-లుక్ పీరియడ్ లేదా మూడు నెలలు దాటిన తర్వాత రుణ సదుపాయం కూడా పొందొచ్చు. ఆదాయపు పన్ను మినహాయింపు కూడా ఉంది.

యాన్యుటీ ఆప్షన్లు..

మీ జీవితం మొత్తం పెన్షన్ పొందే అవకాశం

5/10/15/20 సంవత్సరాల పాటు ఎంపిక చేసిన కాలానికి గ్యారంటీ పెన్షన్

ఏటా 3% లేదా 6% పెరుగుతూ ఉండే పెన్షన్

జీవితాంతం పెన్షన్.. పైగా కట్టిన మొత్తం తిరిగి అందించే సదుపాయం

జాయింట్ లైఫ్ పెన్షన్‌తో భార్యాభర్తలు జీవితాంతం పెన్షన్ పొందే అవకాశం

నూరు శాతం పెన్షన్.. కొనుగోలు చేసిన మొత్తం పూర్తి రిఫండ్

# స్విగ్గీ ఐపీఓ ఏ రూ.9,000 కోట్లు

ముంబయి: ఆన్‌లైన్‌లో ఆర్డర్లు తీసుకుని, ఆహారాన్ని వినియోగదార్లకు సరఫరా చేసే డెలివరీ ప్లాట్‌ఫాం స్విగ్గీ భారీ పబ్లిక్ ఇష్యూకు సన్నాహాలు చేస్తోంది. తొలి పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ) ద్వారా బిలియన్ డాలర్లకు పైగా (సుమారు రూ.9,000 కోట్ల) నిధులు సమీకరించేందుకు అనుమతులు కోరుతూ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి ఈ వారంలోనే దరఖాస్తు చేయనుందని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. సాఫ్ట్‌బ్యాంక్ గ్రూప్ కార్పొరేషన్ పెట్టుబడులున్న



ఈ సంస్థను 2014లో స్థాపించారు. దేశంలోని 15,000 రెస్టారెంట్లతో స్విగ్గీకి ఒప్పందం ఉంది.

రూ.65,000 కోట్లు: ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పబ్లిక్ ఇష్యూల ద్వారా కంపెనీలు సమీకరించిన మొత్తం

హ్యుందాయ్, ఎల్‌జీ కూడా: రాబోయే నెలల్లో మరికొన్ని దిగ్గజ సంస్థలు కూడా పబ్లిక్ ఇష్యూలకు వచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నాయి. హ్యుందాయ్ మోటార్ ఇండియా, ఎల్‌జీ ఇండియా కూడా అత్యంత భారీ మొత్తాల్లోనే నిధులను సమీకరించనున్నాయని బ్లూమ్‌బర్గ్ తెలిపింది.

కిమ్స్ కొత్త షేర్ల ట్రేడింగ్ నేటి నుంచే

హైదరాబాద్: రూ.10 ముఖ విలువ కలిగిన తన షేర్లను రూ.2 ముఖ విలువ కలిగిన 5 షేర్లుగా విభజించే ప్రక్రియను కిమ్స్ హాస్పిటల్స్ (కృష్ణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్) పూర్తిచేసింది. ఈనెల 3న జరిగిన బోర్డు సమావేశంలో స్టాక్ విభజన నిర్ణయాన్ని తీసుకున్నా, 13వ తేదీని రికార్డు తేదీగా గుర్తించారు. అంటే గత శుక్రవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి, ఖాతాలో ఉన్న కిమ్స్ షేర్లు ఇప్పుడు అయిదింతలవుతాయి. ఇదే సమయంలో షేరు ధర రూ.552 నుంచి సుమారు రూ.110కి చేరుతుంది. కొత్త షేర్ల ట్రేడింగ్ సోమవారం ప్రారంభమవుతుంది.

ఈ వారంలో 7 ఐపీఓలు

ఈ వారంలో 7 కంపెనీలు పబ్లిక్ ఇష్యూల ద్వారా నిధులు సమీకరించనుండగా, మరో 13 కంపెనీల షేర్లు స్టాక్ ఎక్స్ఛేంజీల్లో నమోదు కానున్నాయి.

16-19 తేదీల్లో

నార్తర్న్ ఆర్క్ క్యాపిటల్: ఈ సంస్థ ధరల శ్రేణి రూ.249-263. ఇష్యూ ద్వారా రూ.777 కోట్లు సమీకరించాలనుకుంటోంది.

ఆర్కేడ్ డెవలపర్స్: రూ.121-128 ధరల శ్రేణిగా ఉన్న ఈ కంపెనీ రూ.410 కోట్లు లక్ష్యంగా పెట్టుకుంది.

ఓసెల్ డివైజెస్: రూ.155-160 ధరల శ్రేణితో రూ.70.66 కోట్ల లక్ష్యంతో వస్తోంది.

పెలాట్రో: రూ.190-200 ధరల శ్రేణితో, రూ.55.98 కోట్లు సమీకరించాలనుకుంటోంది.

పారామౌంట్ స్పెషాలిటీ ఫోర్జింగ్స్: ఈనెల 17-19 తేదీల్లో, రూ.57-59 ధరలతో, రూ.32.34 కోట్లు లక్ష్యంతో వస్తోంది.

బైక్‌ఓ గ్రీన్ టెక్: ఈనెల 18-20 తేదీల్లో, రూ.59-62 ధరల శ్రేణితో, రూ.24.09 కోట్ల ఇష్యూకు రానుంది.

ఎస్‌డీ రిటైల్ లోగో: ఈనెల 20-24 తేదీల్లో, రూ.124-131 ధరల శ్రేణితో, రూ.64.98 కోట్ల ఇష్యూకు వస్తోంది.

# బజాజ్ బ్లాక్‌బస్టర్.. 114శాతం ప్రీమియంతో హౌసింగ్ ఫైనాన్స్ లిస్టింగ్




బజాజ్ గ్రూపునకు చెందిన బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ స్టాక్ మార్కెట్‌లోకి ఘనంగా అడుగుపెట్టింది. సోమవారం లిస్టింగ్ కు వచ్చిన కంపెనీ షేర్లు 114.29 శాతం ప్రీమియంతో అదరగొట్టాయి. షేరు ఇష్యూ ధర రూ.70 కాగా.. బీఎస్ఈ, ఎన్ఎస్ఈల్లో రూ.150తో లిస్ట్ అయ్యింది. దీంతో కంపెనీ మార్కెట్ విలువ రూ.1.07లక్షలకు చేరింది. మార్కెట్ ముగిసే సమయానికి 135.71 శాతం ప్రీమియంతో రూ.165 వద్ద ముగిసింది.

గతవారం ముగిసిన ఈ ఐపీఓకు విశేష స్పందన లభించింది. ఇష్యూలో భాగంగా రూ.6,560 కోట్ల విలువైన 72,75,75,756 షేర్లను ఆఫర్ చేయగా, 46,27,48,43,832 షేర్లకు బిడ్లు నమోదయ్యాయి. వీటి విలువ రూ.3.8 లక్షల కోట్లు. ఏకంగా 63.6 రెట్లు ఓవర్ సబ్‌స్క్రైబ్ అయ్యింది. ఐపీఓలో భాగంగా రూ.3,560 కోట్ల విలువైన తాజా షేర్లను కంపెనీ జారీ చేయగా.. మరో రూ.3 వేల కోట్లు విలువైన షేర్లను ఆఫర్ ఫర్ సేల్ ద్వారా కంపెనీ మాతృ సంస్థ బజాజ్ ఫైనాన్స్ విక్రయించింది.

కొత్తగా ఇల్లు కొనుగోలు చేసే వారితో పాటు గృహాలు, కమర్షియల్ ప్రాపర్టీల పునరుద్ధరణకు ఈ కంపెనీ రుణ సదుపాయం కల్పిస్తూ ఉంటుంది. 2023-24 పూర్తి సంవత్సరానికి బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ రూ.1731 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. అంతకుముందు ఆర్థిక సంవత్సరంలో రూ.1,258 కోట్లతో పోలిస్తే 38 శాతం వృద్ధిని నమోదు చేసింది.

# ఉద్యోగుల నిరసనతో వెనక్కి తగ్గిన సెబీ.. ఆ ప్రకటన ఉపసంహరణ

దిల్లీ: మార్కెట్ నియంత్రణ సెబీ (సెప్టెంబర్ 4న విడుదల చేసిన ప్రకటనను వెనక్కి తీసుకుంది. పని విధానంపై కొందరు ఉద్యోగులు గళమెత్తగా.. వారిపై బయటి వ్యక్తుల ప్రోద్బలం ఉందంటూ సెబీ ఓ పత్రికా ప్రకటనను వెలువరించింది. దీనిపై ఉద్యోగులు నిరసన వ్యక్తంచేయడంతో వెనక్కి తగ్గింది. ఇకపై ఉద్యోగులకు సంబంధించిన సమస్యలను అంతర్గంతంగానే



పరిష్కరించుకుంటామని, సదరు ప్రకటనను ఉపసంహరించుకుంటున్నట్లు తాజాగా మరో ప్రకటనను విడుదల చేసింది.

ఇటీవల ఉద్యోగ ప్రతినిధులతో సుహృద్భావ వాతావరణలో సమావేశంలో జరిగిందని తాజా ప్రకటనలో సెబీ పేర్కొంది. ఇకపై సంస్థకు సంబంధించిన అంతర్గత వ్యవహారాలు నిర్ణీత సమయంలో అంతర్గతంగానే పరిష్కరించుకోవాలని ఈ సందర్భంగా నిర్ణయానికొచ్చినట్లు తెలిపింది. భారత సెక్యూరిటీ మార్కెట్‌ను అత్యున్నత ప్రమాణాలతో తీర్చిదిద్దిన ఘనత ఉద్యోగులకు దక్కుతుందని ఈ సందర్భంగా కొనియాడింది. ఉద్యోగుల సమస్యలపై అంతర్గతంగా పరిష్కరించుకునేందుకు ఓ విధానం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపింది.

సెబీ చీఫ్ మాధబి పురీ బచ్‌పై వివాదాలు చుట్టుముట్టిన వేళ ఉద్యోగుల లేఖ ఒకటి బయటికొచ్చిన సంగతి తెలిసిందే. సెబీ చీఫ్‌గా మాధబి బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి సంస్థ పనివిధానం పూర్తిగా నాశనమైందని ఆరోపిస్తూ కేంద్ర ఆర్థిక శాఖకు కొందరు ఉద్యోగులు ఆగస్టులో లేఖ రాశారు. దీనికి సంబంధించిన వార్తలు మీడియాలో రావడంతో సెబీ సెప్టెంబర్ 4న ఓ పత్రికా ప్రకటనను జారీ చేసింది. బయటి వ్యక్తుల ప్రోద్బలం ఉందంటూ ఆరోపణలను ఖండించింది. దీనిపై భగ్గుమన్న ఉద్యోగులు మరుసటి రోజు ఉదయం సెబీ కార్యాలయం ముందు శాంతియుతంగా నిరసనకు దిగారు. ఆ ప్రకటనను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో సెబీ నుంచి తాజా ప్రకటన వెలువడింది.

# ఇప్పటి కంటే రూపాయి తక్కువకే యూనిట్ విద్యుత్తు

దిల్లీ: పునరుత్పాదక ఇంధన వనరులు, బొగ్గు ద్వారా ఉత్పత్తి చేసే 6,600 మెగావాట్ల విద్యుత్తును మహారాష్ట్రకు సరఫరా చేసే కాంట్రాక్టును అదానీ గ్రూప్ దక్కించుకుంది. యూనిట్ రూ.4.08 చొప్పున సరఫరా చేస్తామంటూ టెండర్ వేయడం ద్వారా, జేఎస్‌డబ్ల్యూ ఎనర్జీ (యూనిట్ రూ.4.36), టోరెంట్ పవర్ (యూనిట్ రూ.4.70) ను వెనక్కి నెట్టి ఈ కాంట్రాక్టును అదానీ పొందింది. ప్రస్తుతం మహారాష్ట్ర కొంటున్న ధర (యూనిట్ రూ.4.97) కంటే, యూనిట్ దాదాపు రూపాయి తక్కువకే అదానీ సరఫరా చేయనుంది. 25 ఏళ్ల పాటు అదానీకి ఈ కాంట్రాక్టు లభించింది. లెటర్ ఆఫ్ ఇంటెట్ లభించాక, 48 నెలల్లోగా అదానీ విద్యుత్తు సరఫరాను ప్రారంభిస్తుంది. ఇందులో 5000 మెగావాట్ల సౌర విద్యుత్తును పాతికేళ్ల పాటు యూనిట్ రూ.2.70 చొప్పున




అందిస్తుంది. బొగ్గు ధరల ఆధారితంగా, థర్మల్ విద్యుత్తు ధరల్లో స్వల్ప మార్పులుంటాయి.

# యూబీఐ ప్రత్యేక డిపాజిట్ స్కీం

ప్రభుత్వ రంగ సంస్థ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిపాజిట్లను ఆకట్టుకోవడానికి ప్రత్యేక డిపాజిట్ స్కీంను మార్కెట్లోకి ప్రవేశపెట్టింది. 333 రోజుల కాలపరిమితితో యూనియన్ సమృద్ధి స్కీంపై అధిక వడ్డీరేటును ఆఫర్ చేస్తున్నది బ్యాంక్. ఈ స్కీంలో కనీసంగా రూ.1,000 నుంచి రూ.3 కోట్ల లోపు డిపాజిట్ చేయవచ్చును. ఈ స్కీంపై సాధారణ ప్రజలకు 7.40 శాతం వార్షిక వడ్డీని చెల్లిస్తున్న బ్యాంక్..సీనియర్ సిటిజన్లకు 7.90 శాతం, సూపర్ సీనియర్ సిటిజన్లకు 8.15 శాతం వడ్డీని ఆఫర్ చేస్తున్నది బ్యాంక్. మెచ్యూర్ కాకముందే ఈ డిపాజిట్లను విత్‌డ్రా చేసుకునే అవకాశాన్ని బ్యాంక్ కల్పించింది. కానీ, ఇలా చేసుకుంటే ఒక్క శాతం వడ్డీని తగ్గి చెల్లించనున్నది. ఈ డిపాజిట్ స్కీంను ఎంచుకోవడానికి బ్యాంక్ శాఖ లేదా వెబ్‌సైట్ ద్వారా డిపాజిట్ చేయవచ్చును.




# కొత్త పీపీఎఫ్ రూల్స్




పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పీపీఎఫ్) ఖాతాలను మైనర్ల కోసం కూడా తెరుచుకోవచ్చు. మారిన నిబంధనల ప్రకారం సదరు మైనర్లకు 18 ఏండ్లు నిండేదాకా ఈ ఖాతాలు పోస్టాఫీస్ సేవింగ్స్ అకౌంట్ వడ్డీరేటుతో కొనసాగుతాయి. మైనార్టీ తీరిన తర్వాత పీపీఎఫ్ ఖాతాగా మార్చుకోవచ్చు. ఈ మేరకు కేంద్ర ఆర్థిక వ్యవహారాల మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఇక ఒకటికి మించి పీపీఎఫ్ ఖాతాలనూ తెరుచుకోవచ్చు. అలాగే ప్రవాస భారతీయులు (ఎన్నారైలు) పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ స్కీం (పీపీఎఫ్) 1968 కింద క్రియాశీల పీపీఎఫ్ ఖాతాలను తెరిస్తే ఫామ్ హెచ్ ద్వారా ఖాతాదారుని నివాస హోదా గురించి అడగకపోతే పోస్టాఫీస్ సేవింగ్స్ అకౌంట్ మార్గదర్శకాల ప్రకారం ఈ నెలాఖరుదాకా ఉండే వడ్డీరేట్లు వర్తిస్తాయి. పీపీఎఫ్ అనేది కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సాధనం. అంతేగాక మదుపరులను దీర్ఘకాలిక ఆకర్షణీయ ప్రయోజనాలతో కూడిన సేవింగ్స్, పెట్టుబడులకు ప్రోత్సహించే పథకం ఇది. దీనికి ఆదాయ పన్ను (ఐటీ) మినహాయింపులూ వర్తిస్తాయి.

# కుదిరితే అదిరినట్టే

టాలీవుడ్‌లో కలయికల కబుర్లు చాలానే వినిపిస్తుంటాయి. ఫలానా స్టార్, ఫలానా దర్శకుడితో జట్టు కడుతున్నాడనో... గతేడాది హిట్ కొట్టిన కాంబినేషన్‌లో మరో సినిమా సెట్ అయ్యిందనో చెప్పుకుంటూనే ఉంటారు. సినిమా ఆఫీసుల్లో అలా చర్చలు ముగుస్తాయో లేదో, ఆ వెంటనే ఆ కబుర్లు బయటికొస్తాయి. అంతే వేగంగా ఆ హీరోల సరసన ఆడిపాడే నాయికలు వీళ్లే అంటూ మరికొన్ని సంగతులు ప్రచారంలోకి వస్తుంటాయి. అలా కొన్ని క్రేజీ కాంబినేషన్లు... వాటిలో నటించే అవకాశం అందుకున్నారంటూ కథానాయికల కబుర్లు చిత్రసీమలో బలంగా వినిపిస్తున్నాయి. కుదిరిందంటే మాత్రం కలయిక అదిరిపోయినట్టే అనేది సినీ ప్రేమికుల మాట.



కథల కంటే... కలయికల్నే బలంగా నమ్మే చిత్ర పరిశ్రమ ఇది. మార్కెట్ కోణంలోనూ... నక్సెన్ పరంగానూ ఆకర్షణీయంగా ఉందనుకున్న కలయిక ఓ తాటిపైకొచ్చాక సిద్ధమయ్యే కథలు చాలానే! అందుకే ముందు తెలుగు చిత్ర పరిశ్రమలో కాంబినేషన్ల సంగతులే ప్రచారంలోకి వస్తుంటాయి. అందులో హీరో - దర్శకులు మాత్రమే కాదు... హీరోయిన్లు కూడా భాగమే!

రష్మిక మరోసారి?




అగ్ర దర్శకుడు సుకుమార్ వరుసగా తెరకెక్కించిన 'పుష్ప' సినిమాలతో రష్మికని శ్రీవల్లిగా మార్చేశారు. ఆ పాత్రలో ఆమె ఒదిగిపోయిన తీరు, నటన ప్రేక్షకుల్ని ఎంతగానో మెప్పించింది. రష్మిక మరోసారి సుకుమార్ సినిమాలో నటిస్తున్నారనేది తాజా సంగతి. సుకుమార్ తన తదుపరి చిత్రాన్ని రామ్‌చరణ కథానాయకుడిగా తెరకెక్కించనున్న సంగతి తెలిసిందే. అందులోనే కథానాయికగా రష్మిక పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ప్రభాస్ కథానాయకుడిగా నటిస్తున్న 'ఫౌజీ' సినిమాలో అలియాభట్ ఓ పాత్రని పోషిస్తున్నారనే మాట కూడా వినిపిస్తోంది. ఇప్పటికే ఈ సినిమాలో ఇమాన్వి కథానాయికగా నటిస్తోంది. మరో నాయికగా అలియా భట్ నటిస్తారా? లేక ఓ కీలక పాత్రలోనా అనేది తేలాల్సి ఉంది.

బోర్సే.. జోర్‌సే

'మిస్టర్ బచ్చన్' సినిమాతో పరిశ్రమని ప్రముఖంగా ఆకర్షించిన కథానాయిక భాగ్యశ్రీ బోర్సే . ఆమె ప్రస్తుతం విజయ్ దేవరకొండ సరసన 'కింగ్‌డమ్'లో నటిస్తోంది. రామ్, దుల్కర్ సల్మాన్ సరసన సినిమాలు చేస్తోంది. మరోవైపు తమిళం నుంచీ వెల్లువెత్తుతున్న అవకాశాలతో బిజీగా గడుపుతోంది. ఆమె సూర్య సినిమాలో కథానాయికగా ఖరారైందని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. తెలుగు దర్శకుడు వెంకీ అట్లూరి చెప్పిన కథకి సూర్య పచ్చజెండా ఊపారని, అందులోనే భాగ్యశ్రీ కథానాయికగా నటిస్తుందని తెలుస్తోంది.

ముందు వినిపించేది జాన్వీ పేరే!

కొన్ని రోజులుగా అల్లు అర్జున్ )కథానాయకుడిగా, అట్లీ దర్శకత్వంలో సినిమాపై చర్చ సాగుతోంది. హీరో, దర్శకుడి మధ్య కథా చర్చలు జరుగుతున్నాయని సమాచారం. ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి ఇంకా అధికారిక వివరాలేవీ బయటికి రాలేదు. ఇంతలోనే ఇందులో కథానాయిక పాత్ర కోసం జాన్వీ కపూర్ పేరుని పరిశీలిస్తున్నట్టు మరో కబురు వినిపిస్తోంది. జాన్వీ ప్రస్తుతం రామ్‌చరణ్‌తో కలిసి నటిస్తోంది. బుచ్చిబాబు సానా ఆ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. 'దేవర'తో ఘన విజయాన్ని సొంతం చేసుకున్న ఆమె, తెలుగు పరిశ్రమని ప్రముఖంగా ఆకర్షిస్తోంది. అందుకే కొత్తగా మొదలయ్యే ప్రతి సినిమా విషయంలోనూ ఆమె పేరుని ప్రథమంగా పరిశీలనలోకి తీసుకుంటున్నారు. 'దసరా' తర్వాత నాని - శ్రీకాంత్ ఓదెల కలిసి చేస్తున్న 'ది ప్యారడైజ్' చిత్రానికీ ఆమె పేరుని పరిశీలిస్తున్నట్టు తెలుస్తోంది.



# 'ఛావా'.. ఆ విషయంలో ముఖ్యమంత్రికి లేఖ రాసిన ఎఫ్‌డబ్ల్యూఐసీఈ



్: మరాఠా రాజు ఛత్రపతి శంభాజీ మహారాజ్ జీవిత కథకు ప్రజలు జేజేలు కొడుతున్నారు. సినిమా పూర్తైన వెంటనే ప్రేక్షకులు శంభాజీ మహారాజ్‌ను గుర్తుచేసుకుంటూ నినాదాలు చేస్తున్నారు. విక్కీ కౌశల్ (%ఎఱఎఎఎ ఖుబంష్త్రుశ్రీ%), రష్మిక ప్రధాన పాత్రల్లో నటించిన 'ఛావా' సూపర్ హిట్ టాక్‌తో వసూళ్ల వర్షం కురిపిస్తోంది. ఈనేపథ్యంలో ఈ సినిమాకు మహారాష్ట్రలో పన్ను మినహాయింపు కలిగించాలని ఫెడరేషన్ ఆఫ్ వెస్ట్రన్ ఇండియా సినీ ఎంప్లాయిస్ (ఎఫ్‌డబ్ల్యూఐసీఈ) కోరింది. ఈమేరకు మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్‌కి లేఖ రాసింది.

"ఈ ధీరుడి కథ ఆయన వారసత్వం, ధైర్యం రానున్న తరాలకు తెలియాలి. ఈ చిత్రం ఎక్కువమంది ప్రేక్షకులకు చేరుకోవాలి. ఈ ప్రభుత్వం 'ధర్మో రక్షతి రక్షితః'ను బలంగా విశ్వసిస్తుందని మేం అనుకుంటున్నాం. ఈ చిత్రం ఇదే భావాన్ని చూపుతోంది. దీనికి ఆదరణ పెరగాలి ఈ చిత్రానికి పన్ను మినహాయింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాం. మహారాష్ట్రకే పరిమితం కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలు ఈ సినిమాను చూడాలని కోరుకుంటున్నాం" అని ఎఫ్‌డబ్ల్యూఐసీఈ ప్రకటనలో తెలిపింది. ఈ లేఖపై ముఖ్యమంత్రి స్పందన కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకువచ్చిన 'ఛావా' ( ఊహించని విజయాన్ని సొంతం చేసుకుంది. విక్కీ కౌశల్ కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది. ఇప్పటివరకూ రూ.171 కోట్లకు పైగా వసూలు చేసింది. మంగళవారం కూడా రూ.20కోట్లు రాబట్టినట్లు టీమ్ ప్రకటించింది. నేడు రూ.200 కోట్ల క్లబ్‌లో చేరడం ఖాయమని ట్రేడ్ వర్గాలు తెలిపాయి.

మరోవైపు సోషల్ మీడియాలో ఎక్కడ చూసిన 'ఛావా' వీడియోలే కనిపిస్తున్నాయి. క్లైమాక్స్‌లో ప్రేక్షకులు భావోద్వేగానికి గురవుతున్న వీడియోలు వైరల్‌గా మారుతున్నాయి. తాజాగా వీటిపై విక్కీ స్పందించారు. "ఇది మేము సొంతం చేసుకున్న నిజమైన గౌరవం. మీ అందరి ప్రేమాభిమానాలకు ధన్యవాదాలు. ఈ శంభాజీ రాజు కథ ప్రపంచంలోని ప్రతి ఇంటికీ చేరాలని కోరుకుంటున్నా. అలా జరగడం మా గొప్ప విజయం" అని అన్నారు.

# రాజమౌళి - రష్మీ ఓ సరదా లవ్ ట్రాక్.. రేర్ వీడియో వైరల్

భారీ బడ్జెట్ చిత్రాలతో దేశ విదేశాల్లో పేరు ప్రఖ్యాతులు సొంతం చేసుకున్నారు దర్శక ధీరుడు రాజమౌళి దర్శకుడిగానే కాకుండా నటుడిగానూ ఆయన ప్రేక్షకులకు సుపరిచితమే. 'సై', 'మజ్ను', 'బాహుబలి', 'కల్కి 2898 ఏడీ' వంటి చిత్రాల్లో అతిథి పాత్రల్లో కనిపించి సినీ ప్రియులను ఆశ్చర్యపరిచారు. గతంలో ఆయన ఓ ధారావాహికలోనూ యాక్ట్ చేశారు. దీనికి సంబంధించిన రేర్ వీడియో వైరల్‌గా మారింది.

యాంకర్‌గా గుర్తింపుపొందిన నటి రష్మీ (. కెరీర్ ఆరంభంలో పలు టీవీ సీరియల్స్ కోసం వర్క్ చేసిన విషయం తెలిసిందే. ఆమె ప్రధాన పాత్రలో యాక్ట్ చేసిన సీరియల్ 'యువ'. యూత్‌ఫుల్ కంటెంట్‌తో నాటి యువతను విశేషంగా ఆకట్టుకున్న ఈ సీరియల్‌లో జక్కన్న గెస్ట్ రోల్‌లో కనిపించారు. ఇందులో రాజమౌళి - రష్మీపై ఒక సరదా లవ్ ట్రాక్ ఉంటుంది. 'ఐ లవ్ యూ' అంటూ ఆమె తన మనసులోని మాట చెబుతుంది. దీనికి సంబంధించిన ఓ వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారింది. దీనిని చూసిన నెటిజన్లు ఆశ్చర్యం వ్యక్తంచేస్తున్నారు. వీరిద్దరూ ఎప్పుడు నటించారు? ఇదెప్పుడు జరిగిందంటూ కామెంట్స్ పెడుతున్నారు. మరికొందరేమో ఇది నిజం కాదని.. ఏఐ జనరేటెడ్ వీడియో అని అనుకుంటున్నారు.

# ఆ సంఘటనతో మారాను


'జీవితం అన్న తర్వాత ఒడిదుడుకులు సహజం. కుదుపులు లేకుండా ప్రయాణం సాగదు. నా జీవితంలో పెద్ద కుదుపు ఏడాది క్రితం జరిగిన యాక్సిడెంట్. దాని వల్ల చాలా విషయాలు నేర్చుకున్నా.' అంటున్నది అందాలభామ నభా నటేష్. నన్ను దోచుకుందువటే, ఇస్మార్ట్ శంకర్ సినిమాలతో గుర్తింపు తెచ్చుకున్న ఈ అందాలభామకు సోలో బ్రతుకే సో బెటర్, అల్లుడు అదుర్స్, మ్యాస్ట్రో, డార్లింగ్ సినిమాల రూపంలో పరాజయాలు పలకరించాయి.



ఈ బాధ నుంచి తేరుకునే లోపే పుండుకు పుల్ల మొగుడు అన్న చందాన.. నభా నటేష్‌కు యాక్సిడెంట్ అయ్యింది. సర్జరీలు కూడా జరిగాయి. దాంతో ఓ ఏడాదిపాటు సినిమాలకు దూరం కావాల్సి వచ్చింది. ప్రస్తుతం నభా తేరుకున్నది. ప్రస్తుతం నిఖిల్‌తో 'స్వయంభూ' సినిమా చేస్తూ బిజీగా ఉన్నది. ఇటీవల జిమ్‌లో తాను వర్కవుట్ చేస్తున్న ఓ ఫొటోను సోషల్‌మీడియాలో పోస్ట్ చేసి, కామెంట్‌ని కూడా జత చేసింది నభా. 'యాక్సిడెంట్ తర్వాత, తిరిగి మామూలు స్థితికి రావడానికి చాలా శ్రమించా.

ఆ క్షణంలోమానసికంగా ఎంతో బాధ అనుభవించా. ఫిట్‌నెస్ కోసం శ్రమించా. ఇప్పుడు నా శరీరంపై నాకు అవగాహన పెరిగింది. మొబిలిటీ ఎక్సర్సైజ్‌లు, స్విమ్మింగ్, డ్యాన్సింగ్ చేయడానికి ఇష్టపడుతున్నా. నటిగా ఉన్నప్పుడు తప్పదు కాబట్టి వ్యాయామం చేశా. ఇప్పుడు తప్పనిసరిగా వ్యాయామంచేస్తున్నా. ఈ యాక్సిడెంట్ వల్ల వర్కవుట్స్ విషయంలో నా ఆలోచనాధోరణి మారింది.' అని చెప్పుకొచ్చింది నభానటేష్.

# తెరపైకి కె.విశ్వనాథ్ జీవితం.. విశ్వదర్శనం ప్రోమో చూశారా



తెలుగు సినిమా చరిత్రలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సొంతం చేసుకున్నారు కళా తపస్వి దిగ్గజ దర్శకుడు కె.విశ్వనాథ్ (). కళలకు, విలువలకు పెద్దపీట వేసి గొప్ప చిత్రాలను రూపొందించారు. ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా, తన సినిమాల రూపంలో ఎప్పటికీ జీవించే ఉంటారు. ఇప్పుడు ఆయన జీవితాన్ని తెరపై చూపనున్నారు. జనార్ధన మహర్షి దర్శకత్వంలో 'విశ్వదర్శనం' పేరుతో దీన్ని ప్రేక్షకులకు అందించనున్నారు.

ఈ 'విశ్వదర్శనం'లో ఇండస్ట్రీలోని ప్రముఖులంతా కె.విశ్వనాథ్‌తో తమకున్న అనుబంధాన్ని వివరించనున్నారు. ఆయన కుటుంబసభ్యులతో పాటు, నటీనటులు ఆయన గొప్పతనాన్ని ప్రేక్షకులకు మరోసారి గుర్తుచేయనున్నారు. నేడు విశ్వనాథ్ జయంతి సందర్భంగా దీని ప్రోమోను విడుదల చేశారు

# ఐపీ పెట్టి రూ.2. కోట్లతో పరారైన బ్రదర్స్.!

**-అప్పిచ్చినోళ్ళకు కుచ్చుటోపీ.!**
**-ఐనవాళ్లకే లక్షల్లో టోకరా.!**
**-వ్యాపార అవసరాల పేరుతో రుణాలు**
**-కోట్లు జమచేసి పారి పోతున్న మోసగాళ్ళు**
**-లబోదిబోమంటున్న బాధితులు**







భద్రాద్రి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 19 (భారతశక్తి): భద్రాద్రి జిల్లా, మణుగూరు పట్టణంలో మోసాలు పెరిగిపోతున్నాయి. వ్యాపారాల పేరుతో అప్పులు తీసుకోవడం తర్వాత అప్పిచ్చిన వారికి కుచ్చు టోపి పెట్టి పరారవడం వంటి సంఘటనలు పట్టణంలో సాధారణమయ్యాయి. దీంతో నమ్మి అప్పులు ఇచ్చినవారు నిండామునగాల్సి వస్తోంది. తాజాగా మణుగూరు పట్టణ కేంద్రంలో శ్రీ లక్ష్మి శ్రీనివాస కిరాణా జనరల్ స్టోర్స్ వ్యాపారం చేస్తున్న రాము, లక్ష్మణ్ రూ.2 కోట్లతో ఉడాయించడంతో అతడికి అప్పులు ఇచ్చినవారు లబోదిబోమంటున్నారు. ఫైనాన్స్, చిట్టీల దందాకు పెట్టింది పేరైన మణుగూరు పట్టణంలో కొందరి మూలంగా చాలా వ్యాపారాలు దివాలా తీశాయి. మోసం చేయాలనుకున్న వారు అందరినీ నమ్మించి ఆస్తులు కొనుగోలు చేస్తున్నట్టు చెప్పి రూ. కోట్లు వసూలు చేసిపారిపోతున్నారు. గతంలో పలువురు ఐపీ పేరుతో అప్పులిచ్చినవారికి టోపీ పెట్టి.. ఇప్పుడు దర్జాగా తిరుగుతున్నారు. సురక్ష బస్టాండ్ సమీపంలో పాన్ మసాలా డబ్బా, నిర్వహించిన వ్యాపారి స్థానికంగా పలువురు వ్యాపారులను నమ్మించి వారి వద్ద అప్పులు తీసుకుని నష్టపోయానని వర్తక సంఘాన్ని కలిశారు. అది మరువక ముందే పూలమార్కెట్ సమీపంలోని లక్ష్మి వైన్స్ ఏరియాలో మహిళ కోట్లల్లో చిట్టీల నడుపుతూ ప్లేట్ ఫిరాయించింది. ఇంకేముంది రాత్రికి రాత్రే బిచాణాఎత్తేశారు. ఈ సంఘటన మరవక ముందే పట్టణంలోని మార్కెట్లో కిరాణా జనరల్ స్టోర్స్ వ్యాపారం నిర్వహించిన అన్నదమ్ములు ఇద్దరూ పలువురి వద్ద దాదాపు రూ. 2 కోట్లమేర అప్పులు చేసి ఉడాయించారు. దీంతో అప్పులిచ్చిన వాళ్లు ఆందోళన చెందుతున్నారు.

::సొంతవారినే నమ్మించి.!

మణుగూరు పట్టణంలో దివాలా, బిచాణా ఎత్తేస్తున్న సంఘటనలు ఏడాదికేడాది పెరుగుతూనే ఉన్నాయి. నమ్మినోళ్లను ముంచేసి పరారవుతున్నారు. కొందరు నష్టపోయామంటూ ఐపీపెడుతున్నారు. మరికొందరు ఇవ్వాల్సిన వారు ఇవ్వడం లేదని, రికవరీ అయినపుడు అప్పు కడతామంటూ మెలిక పెడుతున్నారు. ఫైనాన్స్, చిట్స్ దందాల్లో మోసాలతో చాలామంది ఆర్థికంగా చితికిపోయారు. నాలుగు డబ్బులు సంపాదించొచ్చన్న ఆశతో ఫైనాన్స్లో పెట్టుబడిపెడితే అసలు కూడా రాకుండా నష్టపోయిన వారుఎందరో ఉన్నారు. మణుగూరు మండలం లోని అన్నారం గ్రామంలో సొంత వారికే కిరాణా వ్యాపారం చేసే గీద బ్రదర్స్ కుచ్చుటోపీ పెట్టారు. ఆర్థిక అవసరాలు తీర్చుకుందామని గీద నాగేంద్ర రూ.3 లక్షల చిట్టీలు రెండు కడితే మాకు తెలియకుండా చిట్టిలు పాడుకున్నారని తెలిపింది. అంతే కాకుండా వ్యాపారం అభివృద్ధి చేసుకునేందుకు ఇంకా డబ్బులు కావాలని అడిగితే పంట పొలం తాకట్టు పెట్టి రూ.13 లక్షలు ఇచ్చానని బోరున విలపిస్తున్నారు. అదే గ్రామానికి చెందిన జెట్టి సరోజిని ఆడపిల్ల పెళ్లి కోసమని రూ.4 లక్షలు దాసుకుంటే పెళ్లి టైమ్ కి అందిస్తానని తీసుకుని ఇప్పటివరకు తిరిగి ఇవ్వలేదని ఆవేదన చెందుతున్నారు.

::అప్పు ఇచ్చినోళ్లకే నోటీసులు::

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం అన్నారం గ్రామానికి చెందిన గీద రాము, లక్ష్మణ్ అనే అన్న దమ్ములు సొంత గ్రామంలో అయిన వారి దగ్గర, పట్టణంలో పలువురి వద్ద రూ. 2 కోట్లకు పైగా అప్పులు చేశాడు. ఒక్కొక్కరి వద్ద నూటికి రూ. 2నుంచి రూ. 10 వరకూ మిత్తి చెల్లిస్తానని అప్పులు చేశాడు. ఈ సొమ్మంతా బినామీ పేరుతో బ్యాంక్ లో జమచేసినట్లు ప్రచారం జరుగుతోంది. చివరకు అతడు నడిపిస్తున్న షాపు మూసివేయడంతో అందరూ ఆందోళన చెందారు. అయితే మేము ఎక్కడికి వెళ్లలేదని,10 సంవత్సరాలకు మీ అప్పు తిరిగి చెల్లిస్తానని అడ్వకేట్ ద్వారా అప్పులు ఇచ్చిన వాళ్లందరికీ నోటీసులు పంపించారు. ఈ నోటీసులతో భాదితులు, ఐపి పెట్టిన గీద బ్రదర్స్ షాపుల వద్ద ఆందోళనలు చేస్తూ రోడ్లపైకి వచ్చి లబోదిబోమంటున్నారు. మణుగూరు వర్తక సంఘం వారి దగ్గరకు వెళ్లి బాధితులు గోడును వెళ్లబోసుకున్నారు. వర్తక సంఘం వారు వారిని ఎక్కడ ఉన్నా పిలిపించి మీ డబ్బులు సెటిల్మెంట్ చేస్తామని తెలపడంతో ఆందోళనలు విరమించారు.

# గైర్హాజర్ కార్మికులకు కౌన్సెలింగ్



మందమర్రి టౌన్, ఫిబ్రవరి 19(భారత శక్తి): కేకే -5 గని లో విధులకు గైర్హాజరు అవుతున్న కార్మికులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.బుధవారం కేకే -5 గని లో గని మేనేజర్ ప్రవీణ్ ఆధ్వర్యంలో కార్మికులకు కౌన్సిలింగ్ నిర్వహించడమైనది. ఈ సందర్భంగా గైర్హాజర్ కార్మికులను ఉద్దేశించి మేనేజర్ మాట్లాడుతూ ఏ సంస్థలో లేని విధంగా సింగరేణిలో మంచి వేతనాలు ఉన్నాయని తెలిపారు. కార్మికులకు విధుల వద్ద ఏమైనా ఇబ్బందులు ఉంటే వాటిని తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. అంతే కాకుండా ఇంకా ఎలాంటి సమస్యలు ఉన్నా ఇతరులకు చెప్పడం ద్వారా పరిష్కారానికి మార్గం దొరుకుతుందని అన్నారు. కొత్తగూడెం కార్పొరేట్ కార్యాలయంలో నుండి కార్పొరేట్ కార్యాలయం నుండి గైహాజకు సంబంధించి సర్కులర్ వచ్చిందని తెలిపారు దీనిలో భూగర్భ కార్మికులు ప్రతినెల 16 మాస్టర్లు ఊపరి తల కార్మికులు 20 మస్టర్లు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. గైహాజర్ కార్మికులకు ప్రతినెల కౌన్సిలింగ్ ఉంటుందని చెప్పారు. తరచూ విధులకు గై హాజరైతే మస్టర్లు లేక డిస్మిస్ అయ్యే అవకాశాలు అధికంగా ఉంటాయని తెలిపారు.

దీనితో డిస్మిస్ కార్మికుల కుటుంబాలు రోడ్డున పడతాయని దీనిని అర్థం చేసుకోవాలని అన్నారు. అనారోగ్యం తో పాటు ప్రమాదాల బారిన పడి గాయాలు మానిన ఒళ్ళు నొప్పులు ఉన్నటువంటి కార్మికులు వారి పరిస్థితిని తనతో పాటు పై అధికారుల దృష్టికి తీసుకు వెళితే కొద్ది రోజులు సర్ఫేస్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. పని లేకుండా విధులకు గైహాజరవుతూ అటు వారి కుటుంబాల కు ఇటు సింగరేణి సంస్థకు భారం కావద్దని విజ్ఞప్తి చేశారు. గైర్హాజర్ కార్మికు లు విధులకు హాజరయ్యేందుకే ఈ అవగాహన కౌన్సిలింగ్ కార్యక్రమం అని అన్నారు, వారిలో మార్పు వచ్చి విధులకు హాజరయ్యే వరకు కౌన్సిలింగ్ కొనసాగుతూనే ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రక్షణాధికారి రమేష్, సంక్షేమ అధికారిని శ్రీమతి ఆకుల రవళి,ఆఫీస్ సూపర్డెంట్ బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొత్త ఫర్నిచర్ సరఫరా, ఇన్స్టాలేషన్ కొరకు సీల్డ్ కొటేషన్లు ఆహ్వానం: జి. శ్రీదేవి, ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ జడ్జి

కడప-ఫిబ్రవరి,19(భారత శక్తి ): కడప స్పెషల్ పోక్సో (POCSO%) కోర్టు నందు ఉపయోగించడానికి కొత్త ఫర్నిచర్ వస్తువుల సరఫరా, ఇన్స్టాలేషన్ కొరకు సీల్డ్ కొటేషన్లు ఆహ్వానించడమైనదని ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ జడ్జి జి. శ్రీదేవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అన్ని టాక్స్ లతో కలుపుకొని 1) 7 ఐరన్ అల్మారాలు, 2)1ఐరన్ ర్యాక్, 3)8 ఆఫీసు టేబుల్స్, 4) 3 కుషన్ ఛైర్స్, 5) 30 "%వా%" టైప్ మార్క్ ఛైర్స్, 6) 1 క్రోన్ ఛైర్, 7) 5 ఐరన్ స్థూల్స్, 8) 2 కోట్ హాంగర్స్, 9) 3 ఉడెన్ బెంచులు, 10) 1 సోఫా సెట్, 11) 5 టీ పాయి, 12)1 డైనింగ్ టేబుల్, 13) 1 ప్లాస్టిక్ ఛైర్ మొత్తం 13 రకాల ఫర్నిచర్ వస్తువుల సరఫరా, ఇన్స్టాలేషన్ కొరకు సీల్డ్ కొటేషన్లు ఆహ్వానించడమైనదన్నారు. టెండరుదారు సమర్పించే కొటేషన్ కవరు పైన.. Quotation for Supply and Installation of Furniture Items అని పొందుపరుస్తూ... సంబంధిత షీల్డు కొటేషన్లను 21-02-2025 తేదీ సాయంత్రం 5.00 గంటల లోపు.. ప్రిన్సిపల్ డీస్ట్రిక్ట్ కోర్టు, కడప నందు సమర్పించాలన్నారు. నిర్ణీత గడువు ముగిసిన తర్వాత అందిన షీల్డు కొటేషన్లను అనుమతించబోమని తెలిపారు. జిల్లా కోర్టు వారి షరతులు, నిబంధనల మేరకే ఈ టెండరు ప్రక్రియను నిర్వహించడం జరుగుతుందన్నారు. టెండరు ప్రకటన, ప్రక్రియ, నిబంధనలు, షరతులకు సంబంధించిన పూర్తి వివరాల కోసం.. వెబ్ సైట్ : %kadapa.dcourts.gov.in% నందు చూడవచ్చని.. లేదా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ కోర్ట్, కడప నందు నేరుగా గానీ, ఫోన్ నంబర్: 08562-254963 ద్వారా గానీ, ఇమెయిల్ ఐడి: %dicud@nic.in% ద్వారా గానీ సంప్రదించవచ్చని ఆమె ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పీఎంశ్రీ పాఠశాలల్లో స్వీయ రక్షణ శిక్షణ కార్యక్రమాలు:హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య



హనుమకొండ ప్రతినిధి(భారత శక్తి)ఫిబ్రవరి19:పీఎంశ్రీ పథకం కింద ఎంపికైన పాఠశాలల్లో విద్యార్థినులకు స్వీయ రక్షణకు సంబంధించి కరాటే, తదితర మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ కార్యక్రమాల నిర్వహిస్తున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య అన్నారు.హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగరలోని డాక్టర్ పీవీ రంగారావు తెలంగాణ రాష్ట్ర గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలలో హాస్టల్ నిద్ర కార్యక్రమంలో భాగంగా మంగళవారం రాత్రి బస చేయగా బుధవారం ఉదయం ఐదు గంటల నుండి మొదలైన విద్యార్థినుల దైనందిన కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థినులు ఉదయం వేళ వ్యాయామం, యోగా చేయగా కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థినులతో కలిసి కలెక్టర్ డైనింగ్ హాలులో అల్పాహారాన్ని తీసుకున్నారు. విద్యార్థినులతో కలిసి అసెంబ్లీ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వారిని ఉద్దేశించి మాట్లాడుతూ పాఠశాల వాతావరణం చాలా బాగుందని పేర్కొన్నారు. పాఠశాలలో కళాశాలలో చదువుతున్న విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి పాఠశాలకు, కళాశాలకు అదేవిధంగా జిల్లాకు మంచి పేరుని తీసుకురావాలని ఆకాంక్షించారు. చదువుల్లోనూ, క్రీడల్లోనూ రాణించి మంచి పేరును తీసుకువస్తారని నమ్మకం ఉందన్నారు. పాఠశాలకు కావలసిన అన్ని మౌలిక వసతులను సమకూర్చుతున్నట్లు తెలిపారు. స్కూల్, క్లాస్ లీడర్ విద్యార్థినులు బ్యాడ్జీలను ధరించి హుందాగా వ్యవహరిస్తూ తమ బాధ్యతలను నిర్వర్తించాలన్నారు. విద్యార్థినులందరూ మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులందరికీ ఆల్ ది బెస్ట్ తెలియజేశారు. పదో తరగతి విద్యార్థినులకు పరీక్ష ప్యాడ్లు, నోట్ బుక్స్ కలెక్టర్ అందజేశారు. అనంతరం మీడియాతో కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ గురుకుల పాఠశాల కళాశాలలో 95 శాతం వరకు వివిధ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన పనులు పూర్తయినట్లు పేర్కొన్నారు. పది రోజుల్లో మిగతా పనులను పూర్తి చేయనున్నట్లు తెలిపారు. బుధవారం ఉదయం కూడా పాఠశాలలో వసతులను గురించి విద్యార్థినులతో కూడా మాట్లాడినట్లు పేర్కొన్నారు. విద్యార్థినులు అడిగిన విధంగా త్వరలోనే పాఠశాలకు మిషన్ భగీరథ నీటిని అందించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థినులకు పీఎం శ్రీ పథకంలో భాగంగా స్వీయ రక్షణ కార్యక్రమాలలో తర్ఫీదునిస్తున్నట్లు తెలిపారు. పీఎం శ్రీ పథకం కింద నిర్వహిస్తున్న స్వీయ రక్షణ కార్యక్రమంలో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొంటున్నారని పేర్కొన్నారు. స్వీయ రక్షణ కార్యక్రమంలో పాల్గొంటుండడం ద్వారా విద్యార్థినులలో మనోధైర్యం పెంపొందడంతోపాటు వ్యక్తిత్వ వికాసం కలుగుతుందన్నారు. మెనూ ప్రకారం డైట్ ను అందిస్తున్నారా లేదా అని పరిశీలించినట్లు తెలిపారు. విద్యార్థినులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించి వారితో మాట్లాడి అడిగి తెలుసుకున్నట్లు పేర్కొన్నారు. హాస్టల్లో అల్పాహారం, భోజనం, సౌకర్యాలు బాగున్నాయని చెప్పారు. హాస్టల్ లో ఎలాంటి ఇబ్బందులు లేవన్నారు. కాస్మోటిక్ చార్జీలను అందిస్తున్నారా లేదా అని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ గురుకుల పాఠశాల పీఎం శ్రీ పథకం కింద ఉండడంతో గ్రంథాలయాన్ని ఏర్పాటు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గురుకుల పాఠశాలలో ఉదయం, సాయంత్రం పూటల్లో ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జూనియర్ కళాశాల విద్యార్థినిలకు జేఈఈ, నీట్ తదితర పోటీ పరీక్షల నిర్వహించి మంచి మార్కులు సాధించేలా కృషి చేయాలని ప్రిన్సిపల్, అధ్యాపకులకు సూచించారు. క్రీడలలో రాణించే విధంగా అనేక క్రీడా పరికరాలు ఉన్నాయని, అదేవిధంగా కిచెన్ గార్డెన్ బాగుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ సునీత రాణి, ప్రిన్సిపల్ అఫ్రీన్ సుల్తానా, అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గుమ్మడిదలలో 15వ రోజుకు చేరిన ఆందోళనలు

## -డంపు యార్డ్ కు వ్యతిరేకంగా జేపసీ అర్ధ నగ్న ప్రదర్శన



గుమ్మడిదల(సంగారెడ్డి)భారత శక్తి ప్రతినిధి, ఫిబ్రవరి 19: : సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండల కేంద్రంలో రోజురోజుకు నిరసనలు, ఆందోళనలో రాస్తారోకోలు ప్రదర్శనలు,రిలే నిరాహార దీక్షలు తారస్థాయికి చేరాయి. 15 రోజు గౌడ సంఘం ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు చేశారు. తదనంతరం జేఏసీ నాయకులంతా అర్ధ నగ్న ప్రదర్శనలు బస్టాండ్ వద్ద నిర్వహించారు. చౌరస్తా వద్ద జరిగిన ధర్నా కార్యక్రమంలో మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. నల్లవల్లి లో ప్యారా నగర్ లో డంపు యార్డు కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, ఎట్టి పరిస్థితిలో డంప్ యార్డ్ ఏర్పాటును అడ్డుకుంటామని అడ్డుకుంటామని జేఏసీ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల జేఏసీ నాయకులు మహిళా సంఘాలు, రైతులు యువజన సంఘాలు ప్రజలు పాల్గొన్నారు.

# విద్యారంగ అభివృద్ధిలో భాగంగా ప్రతిష్టాత్మకమైన మార్పులు

## రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య



మంచిర్యాల, ఫిబ్రవరి 19(భారత శక్తి):రాష్ట్ర విద్యారంగ అభివృద్ధిలో భాగంగా ప్రతిష్టాత్మకమైన మార్పులు తీసుకువచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య అన్నారు. బుధవారం సమీకృత గురుకుల పాఠశాల ఏర్పాటు కొరకు స్థల సేకరణపై ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో పర్యటించి, సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్ జిల్లాల కలెక్టర్లు రాజర్షి షా, కుమార్ దీపక్, అభిలాష అభినవ్, అదిలాబాద్, కుమ్రంభీమ్ ఆసిఫాబాద్, ఉట్నూర్ అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, దీపక్ తివారి, యువరాజ్, అదిలాబాద్ ట్రైనీ కలెక్టర్ అభిగ్యన్ మొహియ లతో కలిసి విద్యాశాఖ, ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ తెలంగాణ విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేసే విధంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ (సమీకృత గురుకుల పాఠశాల)లను రాష్ట్ర వ్యాప్తంగా 2 సంవత్సరాలలో నిర్మించి నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ క్రమంలో సమీకృత గురుకుల పాఠశాలకు అవసరమైన స్థలాల సేకరణ ప్రక్రియ వేగవంతం చేయడం జరుగుతుందని తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, సి.సి. కెమెరాలు, ప్రాక్టికల్, థియరీ పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. కళాశాలలకు విద్యార్థుల హాజరు శాతం, స్లిప్ టెస్టులు, అడ్మిషన్ల ప్రక్రియ ఇతర అంశాలపై అధికారులతో సమీక్షించారు. స్థల కేటాయింపు ప్రక్రియ పూర్తి అయిన ప్రాంతంలో అవసరమైన అనుమతులు, సంబంధిత పనులను వేగవంతం చేయాలని, రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటుకు ప్రతిపాదించిన స్థలాలు అనువుగా ఉన్నాయా, లేదా పరిశీలించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధికారులు, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాస్టర్ బొక్కల ఏలీయా రాజుకు పితృ వియోగం

## దుర్గయ్య(పేతురు)పార్థివ దేహానికి పూల మాలలు వేసి కుటుంబ సభ్యులను ఓదార్చిన పాస్టర్స్



సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) ఫిబ్రవరి 19:సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండల కేంద్రం మాచారం గ్రామంలో పాస్టర్ బొక్క ఏలీయా రాజు తండ్రి బొక్కల దుర్గయ్య (పేతురు ) గత కొంత కాలంగా అనారోగ్యం తో రెండు కిడ్నీలు పాడై, క్యాన్సర్ ఎటకై బాధపడుతూ బుధవారం ప్రభు నందు నిద్రించ్చారని వారి ప్రార్ధివ దేహానికి సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బిషప్ దుర్గం ప్రభాకర్ పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి ఆత్మ శాంతికోరకు నియోజకవర్గ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు రెవ.జలగం జేమ్స్, రెవ. పంది మార్కు ప్రార్ధన చేయగా పాస్టర్ సి. హెచ్. శ్యాం ప్రసాద్ ఆంధ్ర తెలంగాణా రాష్ట్రాల కో - ఆర్డినేటర్ ఆశీర్వాదం ఇచ్చారు.ఈ కార్యక్రమం లో జిల్లా పెన్ పహాడ్ అధ్యక్షులు రెవ. డి. జాన్ ప్రకాష్, సూర్యాపేట రూరల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రెవ ఏర్పుల క్రిస్టోఫర్,, బొక్కల రమేష్ కుటుంబ సభ్యులు బంధువులు తదితరులు పాల్గొన్నారు.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, D.No. 10-1-70/A, Lingojiguda, Opp. H.P Gas Agency, Karmanghat, Saroornagar ,RangaReddy( Dist.), Hyderabad - 500035, Telangana .Published at Plot No.43,Flat No.210,Raja Rjeswari APTS,HUDA Complex,Saroornagar,Ranga Reddy(Dist),Hyderabad.500035, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy